


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**అవమానించిన చోటనుంచే జైత్రయాత్ర!**

- మీలాంటి కార్యకర్తలే మాకు స్ఫూర్తి
- ఉత్తరాంధ్ర సైకిల్ యాత్రికులకు యువనేత లోకేష్ అభినందన

8

# కార్యకర్తే అధినేత!



- తెలుగుదేశానికి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే
- కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం
- వారి త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం..
- 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు సాధించిన రికార్డు మనది
- 1982 నుంచి.. నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరు
- కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలవడమే మన లక్ష్యం
- ఈ మహానాడుకు చరిత్రలో చిరస్థానం ఖాయం
- తొలిరోజు ప్రసంగంలో జాతీయాధ్యక్షుడు చంద్రబాబు భావోద్వేగం

2

## టీడీపీ.. ట్రెండ్‌సెట్టర్!

- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన
- ప్రజా జీవితాలను ప్రభావితం చేసిన పార్టీ టీడీపీ
- 'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ
- మీరూ నేనూ కలిస్తే.. ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు
- జాతీయ రాజకీయాలలో మనది కీలక పాత్ర
- అవినీతిపై రాజీలేని పోరాటాలు చేసింది టీడీపీ
- అభివృద్ధికి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ కాబోతోంది..
- కదంతొక్కుతున్న ఉత్సాహం ఇలాగే కొనసాగాలి
- మహానాడు ప్రారంభోపన్యాసంలో చంద్రబాబు ఉద్ఘాటన

3



### తెలుగుప్రజల భవిష్యత్ కోసం

## ఆరు శాసనాలు!

- కాలానుగుణంగా పార్టీలో విధానపరమైన మార్పులు
- 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం
- అధికారంతో సంబంధం లేకుండా సేవ చేస్తూనే ఉన్నాం
- తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం
- ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ - 6 అమలులో ముందుకే!
- మహానాడు వేదికపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

5

### ప్రతి పరీక్షలో మనమే నెగ్గాం

- తెలుగుదేశం ఘన చరిత్రపై చంద్రబాబు ట్వీట్
- పార్టీ శ్రేణులకు మహానాడు శుభాకాంక్షలు

7

పార్టీ విరాళాలు..

### ప్రజలకూ వెచ్చిస్తాం

టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టీకరణ

7

### ఉక్కు పరిరక్షణకు చర్యలు

- స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు
- కడపలో సీఎంని కలిసిన విశాఖ స్టీల్ ప్లాంట్ సీఎండీ
- ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడిపించే అంశంపై చర్చ

7

## విధ్వంస పాలకులను తరిమికొట్టాం

- రాష్ట్ర పునర్నిర్మాణానికి ఒక్కో ఇటుకా పేరుస్తున్నా
- ఈ విషయంలో కేంద్ర సహకారం మరువలేనిది
- ప్రతి ఒక్కరికీ సంక్షేమం.. మౌలిక సదుపాయాలు
- ఆగస్టు 15నుంచి 'ఉచిత బస్సు ప్రయాణం'
- అవినీతి నియంత్రణకు పెద్దనోట్లు రద్దు చేయాలి
- సీమ ముఖచిత్రం మార్చింది తెలుగుదేశమే..

4



- మహానాడు ప్రారంభోపన్యాసంలో చంద్రబాబు ఉద్ఘాటన
- పహల్గాం మృతులు, వీర సైనికులకు మహానాడు నివాళి



### విజనరీ లీడర్ చంద్రబాబు అడుగుజాడల్లో

## స్వర్ణాంధ్ర సాధనకు కృషి

- యువనేత లోకేష్ రూపంలో పార్టీకి నూతనోత్తేజం
- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే ఉన్నత స్థానాలకు
- అందుకు నేనే నిదర్శనం
- మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

8

# కార్యకర్తే అధినేత!



- తెలుగుదేశానికి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే
- కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం
- వారి త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం..
- 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు సాధించిన రికార్డు మనది
- 1982 నుంచి.. నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరు
- కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలవడమే మన లక్ష్యం
- ఈ మహానాడుకు చరిత్రలో చిరస్థానం ఖాయం
- తొలిరోజు ప్రసంగంలో జాతీయాధ్యక్షుడు చంద్రబాబు భావోద్వేగం

కడప (చైతన్య రథం): కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలు సిసలైన అధినేతలని, పార్టీకి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలేనని టీడీపీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంస పాలకులను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వమని, వారికి అండగా ఉండి సంక్షేమం అందిస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అన్నారు. రాష్ట్రం ఫస్ట్ మన సంకల్పమని, పాజిటివ్ పాలిటిక్స్ మన విధానమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక ప్రాంతీయ పార్టీగా 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించిన ఏకైక పార్టీ తెలుగుదేశమని భావోద్వేగంతో ప్రకటించారు. 1982లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మొదలు... నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేశామన్నారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు తొలిరోజు సమావేశంలో ప్రారంభోపన్యాసాన్ని జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరంభించారు. అంతకుముందు, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం క్యాడర్‌ను ఉద్దేశించి చంద్రబాబు ఉద్వేగంగా ప్రసంగించారు.

## ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది

ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలోవున్నా మహానాడు అంటే అదే జోరు. అదే హోరు! కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నా మనసు ఉప్పొంగుతోంది. నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరికీ స్వాగతం. దేశంలో అనేక రాజకీయ పార్టీలున్నాయి. మహానాడులా వేలాదిమంది ప్రతినిధులతో మంచిచెడులు, విధానాలు, ఆలోచనలు చర్చించుకునే ఏకైక పార్టీ మాత్రం తెలుగుదేశమే. రాయలసీమలో మహానాడు అంటే తిరుపతి కేంద్రంగా ఉండేది. తొలిసారి దేవుని కడపలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి మహానాడు ఏర్పాటు చేశాం. కడప గడ్డపై ఈ మహానాడు చూస్తుంటే ఎన్నికలు పూర్తై ఏడాదైనా కార్యకర్తల్లో ఆ కసి, ఉత్సాహం, ఉద్వేగం ఏమాత్రం తగ్గలేదనిపిస్తోంది. ఉమ్మడి కడపలో 10కి ఏడుస్థానాలు గెలిచి సత్తాచాటాం. ఈసారి మరింత కష్టపడితే 10కి 10 మనవే. ఇప్పటి వరకూ మనం 34 మహానాడులు జరుపుకున్నాం. ఈ మహానాడు సువర్ణాక్షరాలతో చరిత్ర సృష్టించబోతోంది. ఏపీ ఆర్థిక పరిస్థితికి దశ దిశ నిర్దేశిస్తుంది. గతంలో మహానాడు అంటే ఎండలు మండేవి. ఈసారి చల్లటి వాతావరణంలో మహానాడు జరుగుతోంది అని చంద్రబాబు ఉత్సాహం ప్రదర్శించారు.

## కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్ రేట్, 57శాతం ఓట్ షేర్‌తో చరిత్ర సృష్టించామంటే అందుకు పసుపు సైనికుల పోరాటం, త్యాగాలే కారణం. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం ఈ మహా విజయానికి దోహదం చేసింది. ఏమీ ఆశించకుండా దశాబ్దాలుగా గ్రామాల్లో జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నాం. దీన్ని ప్రతి నేతా గుర్తుంచుకోవాలి. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలు ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందని మాట్లాడినవారి పనే అయిపోయింది కానీ టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది. నాటి ఎన్టీఆర్ చైతన్యరథం, నేను చేసిన 'వస్తున్నా మీకోసం' పాదయాత్ర, లోకేష్ 'యువగళం' వరకూ కార్యకర్తల్లో అదే స్ఫూర్తి అని చంద్రబాబు అన్నారు.

## గొంతు కోసినా జై తెలుగు దేశం అన్నారు

పాలన అంటే హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, వేధింపులు, తప్పుడు కేసులుగా గత పాలకులు మార్చారు. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దీన్ని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వెంటాడి వేటాడి ప్రాణాలు తీశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. కానీ ఒక్క కార్యకర్త కూడా ఎత్తిన జెండా దించలేదు. ప్రశ్నించినవారి గొంతు నొక్కేందుకు గొంతులు కోశారు. మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలాడు. ఎందరో కార్యకర్తలు ప్రాణ త్యాగాలు చేశారు. వారి స్ఫూర్తి టీడీపీలో శాశ్వతంగా ఉంటుంది. ఎత్తిన జెండా దించని కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు మహానాడు వేదికగా శిరస్సువంచి నమస్కరిస్తున్నాను. మీ త్యాగాలు వృథా కానివ్వం. కార్యకర్తల కష్టాలను గుర్తిస్తాం. సంక్షేమం అందిస్తాం. వర్షాలు వస్తున్నా మహానాడు జయప్రదం చేయాలని వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే ఆనందంగా ఉంది అని చంద్రబాబు నాయుడు ఉద్వేగంగా మాట్లాడారు.






# టీడీపీ.. ట్రెండ్‌సెట్టర్!

- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన
- ప్రజా జీవితాలను ప్రభావితం చేసిన పార్టీ టీడీపీ
- 'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ
- మీరూ నేనూ కలిస్తే.. ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు
- జాతీయ రాజకీయాలలో మనది కీలక పాత్ర
- అవినీతిపై రాజీలేని పోరాటాలు చేసింది టీడీపీ
- అభివృద్ధికి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ కాబోతోంది..
- కదంతొక్కుతున్న ఉత్సాహం ఇలాగే కొనసాగాలి
- మహానాడు ప్రారంభోపన్యాసంలో చంద్రబాబు ఉద్ఘాటన





కడప (చైతన్య రథం): భారత దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలున్నాయి. కానీ ప్రజా జీవితాలను ఇంతలా ప్రభావితం చేసిన పార్టీ మాత్రం తెలుగుదేశమే అన్నారు పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అటు తెలంగాణ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకూ అభివృద్ధి అంటే టీడీపీ ఆవిర్భావం ముందు, తర్వాతగా చూడాలన్నారు. ఇది చరిత్ర చెప్పిన వాస్తవమని అంటూ.. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని ప్రకటించారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు తొలిరోజు సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ.. టీడీపీ పాలనే బ్రాండ్ అంబాసిడర్ అని అభివర్ణించారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దునుంచి.. ఆడబిడ్డల ఆస్తి హక్కు వరకూ; బాలికా విద్యకు ప్రోత్సాహం నుంచి ప్రత్యేక మహిళా వర్సిటీ వరకూ; లోటు కరెంటు నుంచి మిగులు విద్యుత్ వరకూ; రూ.2కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకూ; రూ.30 పింఛను నుంచి రూ.4 వేల పింఛను వరకూ; వంట కష్టాలను దీపం పథకం తప్పించడం నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకూ; నిరుద్యోగ పరిస్థితులను నుంచి ఐటీ ఉద్యోగాలతో విదేశాల్లో సత్తా చాటే వరకూ; సీమలో రైతుల సాగునీటి కోసం తల్లడిల్లే పరిస్థితి నుంచి డ్రిప్ సబ్సిడీలతో సిరులు పండించే వరకూ; బడుగు బలహీన వర్గాలకు అధికారం అందించిన తొలి పార్టీ టీడీపీ అని ఉద్వేగంతో ప్రకటించారు. అడిగే పరిస్థితి నుంచి బీసీలు శాసించే పరిస్థితికి తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి. మనందరం టీడీపీ రాజకీయ పాఠశాలలో విద్యార్థులమేనని చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు.

## నేను నిత్య విద్యార్థిని..

నేను నిత్య విద్యార్థిని. ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతాను. కార్యకర్తలే నాకు ఆయుధాలు. మీరు నేనూ కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు. పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం, రాష్ట్రం ఫస్ట్ అనేది మన సంకల్పం. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాడాము. అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన అందిస్తున్నాము. ప్రజల ఆస్తులు, ప్రజల హక్కులకు రక్షణ కల్పించాం. ఇకపైనా చేస్తాం. భావితరాల భవిష్యత్‌కు అవసరమైన పాలసీలు తెచ్చాం. పాజిటివ్ పాలటిక్స్‌తో రాజకీయాల్లో విలువలు పెంచిన పార్టీ టీడీపీనే. నేడు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ మన సత్తా. మనది మోస్ట్ సక్సెస్‌ఫుల్ మోడల్. ప్రజలిచ్చిన తీర్పును ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలకే ఉపయోగించాం. సొంత అవసరాలకు వాడలేదు. వాడము. అదే టీడీపీ చిత్తశుద్ధి. మన పార్టీ విధానాలు, మన ఆలోచనలు దేశంలో ఇతర పార్టీలకు బ్లూ ప్రింట్‌గా నిలిచాయని పార్టీ చీఫ్ చంద్రబాబు సగర్వంగా ప్రకటించారు.

## సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

రాజకీయాల్లో సామాజిక న్యాయం టీడీపీ తెచ్చిన అతిపెద్ద విప్లవం. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలిచ్చాం. 40 ఏళ్లకు ముందే బీసీలను రాజకీయాల్లో భాగస్వాములు చేశాం. ఇదే టీడీపీని తిరుగులేని శక్తిగా మార్చింది. మన తర్వాత దేశంలో అన్ని పార్టీలు బీసీలను గుర్తించే పరిస్థితి వచ్చింది. సంస్థాగతంగా దేశంలో బలమైన పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టి కోటి సభ్యత్వాతలను 45 రోజుల్లోనే పూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర

జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో టీడీపీ కీలకపాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. వాట్ ఏపీ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టుమారో అనేది అనేకసార్లు నిరూపణైందని, విద్యుత్ సంస్కరణలు, పీపీపీ విధానంలో మౌలిక సదుపాయాలు, ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థ వంటివి దేశానికి పరిచయం చేశామని చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీ విధానంలో నూతనత్వం తీసుకొద్దాం. కడప గడ్డపై జరుగుతున్న మహానాడులో అనేక నిర్ణయాలు చర్చించి భావితరాల భవిష్యత్‌కు కార్యక్రమ రూపకల్పన చేస్తాం. ఈ మహానాడు భవిష్యత్‌కు ఒక దశ, దిశ నిర్దేశించేదిలా ఉండబోతోందని ప్రకటించారు.

## అభివృద్ధికి కేరాఫ్ ఏపీ కాబోతోంది

స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో.. రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది. 2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది. మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలుంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్‌లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశ దిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్‌గా చేసే బాధ్యత మనందరిదీ అని చంద్రబాబు పేర్కొన్నారు.

## అవినీతిపై రాజీలేని పోరాటం

రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది అపోహ మాత్రమే. అవినీతిపై టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో అవినీతిపై రాజీలేని పోరాటం చేసిన పార్టీ టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేసింది టీడీపీనే. ఉమ్మడి రాష్ట్రంలో రాజా ఆఫ్ కరెప్షన్ అనే పేరుతో లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐవంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్ పిక్, హిందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం నాడు దేశంలోనే ఒక సంచలనం. ఓబుళాపురం అక్రమాలు నిజమని పదేళ్ల తర్వాత కోర్టులు గుర్తించి శిక్షలు వేశాయి. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్లముందు కనపడుతోందని చంద్రబాబు స్పష్టం చేశారు.





# విధ్వంస పాలకులను తరిమికొట్టాం

- రాష్ట్ర పునర్నిర్మాణానికి ఒక్కో ఇటుకా పేరుస్తున్నా
- ఈ విషయంలో కేంద్ర సహకారం మరువలేనిది
- ప్రతి ఒక్కరికీ సంక్షేమం.. మౌలిక సదుపాయాలు
- ఆగస్టు 15నుంచి 'ఉచిత బస్సు ప్రయాణం'
- అవినీతి నియంత్రణకు పెద్దనోట్లు రద్దు చేయాలి
- సీమ ముఖచిత్రం మార్చింది తెలుగుదేశమే..
- మహానాడు ప్రారంభోపన్యాసంలో చంద్రబాబు ఉద్ఘాటన
- పహల్గాం మృతులు, వీర సైనికులకు మహానాడు నివాళి





కడప (చైతన్య రథం): సస్యశ్యామల రాష్ట్రంలో ఐదేళ్ల విధ్వంసం సృష్టించిన పాలకులను తరిమికొట్టామని తెలుగు దేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా ప్రకటించారు. గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే.. వైసీపీ చేసిన అవినీతి మరో ఎత్తు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నామని, చాలాస్కాములపై ఇప్పటికే విచారణకు ఆదేశించామన్నారు. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. ఎన్నికలలో ప్రజలు మనల్ని గెలిపించడమే కాదు, అవినీతి పాలకులను తన్ని తరిమేశారన్నారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజా ప్రభుత్వానికి ఇచ్చారని అంటూ.. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతిపోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్‌పై ఆశలు చిగురించాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగు చేస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరికీ సంక్షేమం

రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షలమందికి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ.33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకంతో కోటిమందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. ఉచిత ఇసుక, మత్సకారుల సేవలో ఆర్థిక సాయం, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. స్కూళ్లు తెరిచేలోగా తల్లికి వందనం అందిస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయడం, ఏపీలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సాహించడం చేస్తున్నాం. మిరప రైతులకు ఇబ్బంది వస్తే కేంద్రంతో మాట్లాడాం. కోకో రైతులకు ఇబ్బంది వస్తే సబ్సిడీ ఇచ్చాం. సీమలో మామిడి రైతులకు ఇబ్బంది వస్తే ఆదుకుంటున్నాం. పొగాకు రైతులను ఆదుకున్నాం. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. పారిశ్రామికవేత్తలలో నమ్మకం కలిగించి పెట్టుబడులు తెస్తున్నాం. 11 నెలల్లో 6 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులు పెట్టి 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. దీనివల్ల రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 4 లక్షల 57 వేలమందికి ఉద్యోగాలు వస్తున్నాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయి. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లుల పెండింగ్ ఉన్నాయి. టీడీపీ మీద కక్ష గట్టి నీరు చెట్టు, నరేగావంటి పనులకు బిల్లులు ఇవ్వలేదు. ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్, మన మిత్ర తెచ్చాం. ఇదో గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు ప్రకటించారు.

## పెద్ద నోట్లు రద్దు చేయాలి

నేను డిజిటల్ కరెన్సీ పెట్టమని ప్రధానికి రిపోర్ట్ ఇచ్చాను. దీనివల్ల అక్రమార్కులను తేలిగ్గా పట్టుకోవచ్చని చెప్పాను. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలి. పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుంది. పార్టీకి డొనేషన్ ఇవ్వాలంటే నేరుగా ఫోన్ ద్వారా అకౌంట్‌లోకి డబ్బు చెల్లించవచ్చు అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## సీమ ముఖచిత్రం మార్చింది టీడీపీనే

అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. అమరావతి పూర్తి చేస్తాం. సాగునీరు ఇవ్వడం ద్వారా సీమ స్థితిగతులు మార్చాలని ఎన్టీఆరే మొదట సంకల్పం చేశారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో ఫ్యాక్షనిజం అంతం చేశాము. తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా, నగరి గాలేరు, ముచ్చుమర్రి పూర్తి చేసింది టీడీపీనే. సీమ ముఖచిత్రం మార్చిన పార్టీ టీడీపీనే అని పార్టీ జాతీయాధ్యక్షుడు స్పష్టం చేశారు. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ తెచ్చి 90 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కపైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదని దుయ్యబట్టారు. 2014-19లో రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రీనీవా వెడల్పు చేస్తున్నాం. ఈ ఏడాదే పూర్తి చేసి చివరి భూములకు నీరిస్తాం. పోలవరం-బనకచర్లకు శ్రీకారం చుట్టబోతున్నాం. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లుల పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభిస్తున్నాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రాలుగా ప్రతి కుటుంబంలో ఎంట్రప్రెన్యూర్‌ను తయారుచేస్తాం. మండల పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ నేతలు, క్లస్టర్ ఇన్ చార్జులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సమర్థ నాయకత్వాన్ని తయారు చేసుకోవాలి. శక్తి పెంచుకోవాలి. మనది పొలిటికల్ గవర్నెన్స్. ప్రతి కార్యకర్త ఈ ప్రభుత్వంలో భాగస్వామి అయ్యి వారి ద్వారా పాలన జరిగినప్పుడు నిజమైన పొలిటికల్ గవర్నెన్స్ సాధ్యం. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలి. దానికి మహానాడు ఒక వేదిక కావాలి. మహానాడు ద్వారా ఒకటే చెబుతున్నాను. ఏపీని, తెలుగుజాతిని నెంబర్ వన్ చేసే వరకూ నిరంతరం పనిచేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు




## పహల్గాం మృతులు, వీర సైనికులకు నివాళి

మరోవైపు మహానాడుకు వచ్చిన టీడీపీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఫోటోగ్యాలరీ తిలకించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే సభ ప్రారంభమైన తర్వాత పహల్గాంమృతులకు,ఆపరేషన్ సిందూర్‌లో పోరాడి వీరమరణం పొందిన సైనికులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటు తెలుగుదేశం పార్టీలో మరణించిన వారికీ సంతాపం ప్రకటిస్తూ.. నివాళి అర్పించారు.

చైతన్యరథం

## తెలుగుప్రజల భవిష్యత్ కోసం

# ఆరు శాసనాలు!



- కాలానుగుణంగా పార్టీలో విధానపరమైన మార్పులు
- 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం
- అధికారంతో సంబంధం లేకుండా సేవ చేస్తూనే ఉన్నాం
- తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం
- ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ - 6 అమలులో ముందుకే!
- కడప మహానాడు వేదికపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

కడప (చైతన్యరథం): కాలం మారుతోంది... ప్రజల అవసరాలు మారుతున్నాయి... వారి ఆలోచనా విధానం కూడా మారుతోంది... పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో ప్రస్తుత ప్రజావసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి, ఇందుకోసం ఆరు శాసనాలను తాను ప్రతిపాదిస్తున్నానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధులనుద్దేశించి యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పదన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి ఆత్మగౌరవం. అన్నదాతలకు అండగా నిలిచేందుకు పుట్టింది మన పార్టీ. కార్మికుల కష్టాలు తీర్చేందుకు పెట్టింది మన పార్టీ. పేదవాళ్లకు కనీస అవసరాలైన కడుపు నిండా భోజనం, కట్టుకోవడానికి బట్టలు, ఉండేందుకు పక్కా ఇల్లు ఇవ్వాలన్న ధ్యేయంతో అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టారు. కుల, మత, ప్రాంతీయ అజెండాలతో ఎన్నో పార్టీలు పుట్టినా  తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం అని యువనేత లోకేష్ స్పష్టం చేశారు.

### ఏ కష్టమొచ్చినా మొదటి స్పందించేది మనమే

43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం. మనకు అధికారం కొత్తకాదు... ప్రతిపక్షమూ కొత్తకాదు. అధికారం ఉన్నా లేకపోయినా తెలుగు వారికి కష్టం వస్తే మొదట స్పందించే పార్టీ తెలుగుదేశం. సమాజమే దేవాలయం .. ప్రజలే దేవుళ్ళు అని ఆరోజు అన్న ఎన్టీఆర్ అన్నారు. మన అధినేత చంద్రబాబు దగ్గర నుండి కార్యకర్తల వరకూ అందరం ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామని లోకేష్ అన్నారు.

### మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు

మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా అడుగులు వెయ్యాలి, సమకాలీన సమాజంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు చర్చ జరిగాలి. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు  ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.  పార్టీని మరో 40 ఏళ్లపాటు నడిపించడానికి అవసరమైన కీలక నిర్ణయాలపై ఈ మహానాడు వేదికగా చర్చించాలి. మార్పు అనేది శాశ్వతంగా ఉంటుందని నమ్మే పార్టీ తెలుగుదేశం అని లోకేష్ వివరించారు.

### ఆరు శాసనాలతో భవిష్యత్ ప్రణాళికలు

అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంతృత్వాన్ని తరిమేసింది. చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం అనే నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది పడింది.  ఇప్పుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ... ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తును అందించే లక్ష్యంతో సరికొత్త  ప్రణాళికలు రూపొందించాల్సిన సమయం వచ్చింది. ఇందుకోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నానని యువనేత లోకేష్ ప్రకటించారు.

1) *తెలుగుజాతి విశ్వఖ్యాతి:* దేశంలో తెలుగుదేశం పార్టీ వల్లే తెలుగువారికి ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంది. ఒకనాడు అన్న ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేస్తే ఢిల్లీ మెడలు వంచి మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అదీ తెలుగుజాతి పౌరుషం. తెలుగువారిని ప్రపంచ పటంలో నిలబెట్టింది మన చంద్రన్న. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగువారు ప్రపంచంలో నెం. 1 స్థానంలో ఉండాలి. అన్నిరంగాల్లో మన తెలుగువారే ముందుండాలి. దీనినే అజెండాగా పెట్టుకొని మనం పనిచేయాలి.

2) *యువగళం:* తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్దపీట వేయబోతున్నాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం, పనిచేసేవారిని ప్రోత్సహిస్తాం. గతప్రభుత్వం హెచ్ఎస్‌బిసి, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను తరిమేసింది. మన ప్రభుత్వంలో టిసిఎస్, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, రిలయన్స్ సిబిజి, ఆర్సెలార్ మిట్టల్ వంటి బడా కంపెనీలను తీసుకువచ్చాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను జూన్ మాసంలో భర్తీచేస్తున్నాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం.

3) *స్త్రీశక్తి:* అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన చంద్రన్న. గత ప్రభుత్వంలో శాసనసభ సాక్షిగా మహిళలను అవమానించారు. తల్లిని, చెల్లిని మెడపట్టి రోడ్డుపైకి గెంటేసిన చరిత్ర వైసీపీ నేతలది. ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్, మహిళలకు విశ్వవిద్యాలయాలు, దీపం పథకం ప్రవేశపెట్టింది తెలుగుదేశం. రానున్న రోజుల్లో మహిళలను మరింత బలోపేతం చేసేందుకు స్త్రీ శక్తిద్వారా మనం కృషిచేయాలి. పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పించాలి. ఈ రోజు నేను కొన్ని విషయాలు మీకు చెప్పాలని అనుకుంటున్నాను. చట్టాలు, శిక్షల వల్ల సమాజంలో మార్పురాదు. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. ఇప్పుడు కూడా కొన్ని పదాలు వాడుతున్నారు. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడవొద్దు లాంటి పదాలు మనం మానేయాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మహిళా మంత్రి నాకు చీర, గాజులు పంపిస్తా అన్నారు. అవి పంపిస్తే నా అక్కచెల్లెమ్మలకు కానుకగా ఇచ్చి కాళ్లు మొక్కుతానని చెప్పాను.

4) *పేదల సేవలో – సోషల్ రీఇంజనీరింగ్:* పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. చాలీచాలని పెన్షన్‌ను 5 రెట్లు పెంచి రూ.200 నుంచి రూ.1000 రూపాయలు చేసింది, వెయ్యి నుంచి 2 వేలు చేసింది మన చంద్రబాబు. ఇప్పుడు దేశంలోనే ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 4వేల రూపాయల పెన్షన్ మన చంద్రన్న అందిస్తున్నారు. డ్వాక్రా, దీపం, అన్న క్యాంటీన్ ఇచ్చింది మన చంద్రన్న. భారతదేశంలో ఏ నాయకుడూ ఇంత సాహసం చేయలేదు. మన నాయకుడు సాహసంతో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బాబు సూపర్ -6 హామీలను అమలుచేసే దిశగా ముందుకు సాగుతున్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచాం. మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. మెగా డిఎస్సీ ప్రకటించాం. వచ్చేనెలలో తల్లికి వందనం ఇస్తున్నాం. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం. ఇప్పుడు పి-4 కాన్సెప్ట్‌తో పేదరికం నుంచి కుటుంబాలను బయటకు తీసుకురావడానికి చేయూతనందిస్తున్నారు మన చంద్రన్న. టిడిపి ఆవిర్భావం తర్వాత బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. పార్టీకి పునాదిగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. అందరి ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ చేసింది తెలుగుదేశం పార్టీ. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం జరగాలి. అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీ ఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

5) *అన్నదాతకు అండగా:* రైతు లేకపోతే సమాజమే లేదు. ఈ సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన పార్టీ తెలుగుదేశం. అన్న ఎన్టీఆర్ దగ్గర్నుంచి మన చంద్రబాబు వరకు రైతుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషిచేశారు. డ్రిప్ ఇరిగేషన్ దగ్గరనుంచి నీటిపారుదల ప్రాజెక్టులు, సబ్సిడీలు ఇవ్వడమేగాక ఉద్యాన పంటలను ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ. ఈరోజు మనం ఆక్వా, పామాయిల్, కోకోలో నెం.1.. మామిడి, జీడిపంటల్లో నెం.2 స్థానాల్లో ఉన్నాం. దీనికి కారణం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలే. అన్నదాతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. పొగాకు, కోకో, మిర్చి ధరలు పడిపోతే మద్దతు ధర ఇచ్చి ఆదుకుంది మన నాయకుడు చంద్రబాబు. బంగారం లాంటి భూములు మన రాష్ట్రంలో ఉన్నాయి. చేయూతనందిస్తే మన రైతులు బంగారం పండిస్తారు. అందుకే అన్నదాతకు అండగా అనే విధానాన్ని అమలుచేయాలి.

6) *కార్యకర్తే అధినేత:* ఒక అంజిరెడ్డి తాత, ఒక మంజుల, ఒక తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో అంజిరెడ్డి తాత తొడగొట్టి మీసాలు మెలేసి నామినేషన్ వేసి చూపించారు. ప్రత్యర్థుల దాడిలో రక్తం కారుతున్నా భయపడకుండా పోలింగ్ బూత్‌లో నిలబడింది మన అక్క మంజుల. తోట చంద్రయ్య గురించి ఎంత చెప్పినా తక్కువే. నడివీధిలో కత్తి గొంతుపై పెట్టి ఒక్కసారి వారి నాయకుడికి జై చెప్పమంటే... జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు కోల్పోయాడు చంద్రయ్య. ఏపీలో ఎప్పుడూ లేని విధంగా చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాం. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే మన బలం, బలగం. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కోటిమంది కుటుంబసభ్యులు మనకి ఉన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. కార్యకర్త చెమట వల్లే ఈనాడు మేం ఇక్కడ కూర్చున్నాం. ఆనాడు మీరు బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీని ప్రజల్లోకి తీసుకెళ్లారు. శంఖారావం చేయాలని అంటే మీరంతా ముందుకు వచ్చారు. కార్యకర్తలు.. నాయకుల చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగండి, పార్టీనే మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తుంది. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలను ఆదుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. కార్యకర్తలకు 5లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ. కార్యకర్తకు కష్టమొస్తే మొదట స్పందించేది తెలుగుదేశం పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు అండగా నిలబడింది టీడీపీ. అనంతపురంలో ఫ్యాక్షన్‌లో చనిపోయిన కార్యకర్తల కుటుంబసభ్యులు అటువైపు వెళ్లకూడదనే ధ్యేయంతో చంద్రబాబు ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. అలాంటి వారికి తండ్రిగా నిలబడటం నా బాధ్యత అని చెప్పారు. యువగళం పాదయాత్రలో వారి కష్టాలు నేరుగా చూశాను. చంద్రబాబు సాయాన్ని ఆ పిల్లలు ఇప్పటికీ మర్చిపోవడం లేదు. అలాంటి కార్యకర్తలను ఆదుకోవడానికి, వారు సొంత కాళ్లపై నిలబడేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఆరు శాసనాలు కీలకమైనవి. నా తెలుగు కుటుంబం సాక్షిగా ఈ మహానాడు వేదికపై ఆరుశాసనాలను ప్రతిపాదిస్తున్నాను, ఈ ఆరు శాసనాలను బలపర్చాల్సిందిగా యువనేత లోకేష్ కోరారు.



# చంద్రబాబు సారథ్యంలో నవ్యాంధ్ర సాకారం





- కార్యకర్తల త్యాగ ఫలితమే పార్టీ విజయం
- గత ప్రభుత్వం వ్యవసాయాన్ని అటకెక్కించింది
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మహానాడులో ప్రసంగం.. ఎన్టీఆర్‌కు నివాళి

కడప(చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవం, విశ్వాసానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కడపలో మూడు రోజుల పాటు జరగనున్న మహానాడు తొలిరోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహచర మంత్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మహానాడు ప్రాంగణంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో మాట్లాడుతూ ఐదేళ్లలో గత ప్రభుత్వం రైతుల కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదు..సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయించలేదు. వ్యవసాయ శాఖను అటకెక్కించారని ధ్వజమెత్తారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదన్నారు. జగన్ పాలనలో వ్యవసాయ శాఖ ను పట్టించుకున్న పాపానపోలేదు. సాగునీటి రంగాన్ని పట్టించుకోలేదు.. ప్రకృతి విపత్తు ల సమయంలో ప్రజలను ఆదుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. ఏమీ ఆశించ కుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైంది. అక్రమ కేసు లు పెట్టి అరెస్టు చేసి వేధించినా ఎత్తిన జెండా దించకుండా పోరాటం చేశారే తప్ప వెను కడుగు వేయలేదని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పడ్డ ధాన్యం డబ్బు లు కూటమి ప్రభుత్వం రూ.1600 కోట్లు చెల్లించి వారిపై భారం తగ్గించి ఆదుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ సాకారం కానుందని స్పష్టం చేశారు.

## ఆకట్టుకున్న ఫొటో ప్రదర్శన

కడపలో ప్రారంభమైన మహానాడు ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు పార్టీ ప్రస్థానం, సాధించిన విజయాలు ప్రతిబింబించేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. వీటిని తిలకించి నాయకులు, కార్యకర్తలు సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు. మహానాడులో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడం తో ఫొటో ఎగ్జిబిషన్ ప్రాంతం కిక్కిరిసిపోయింది.

















# ప్రతి పరీక్షలో మనమే నెగ్గాం

- **తెలుగుదేశం ఘన చరిత్రపై చంద్రబాబు ట్వీట్**
- **పార్టీ శ్రేణులకు మహానాడు శుభాకాంక్షలు**

కడప (చైతన్య రథం): తెలుగుదేశం మహా పండగ మహానాడు సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం తెదేపా కార్యకర్తల సొంతం. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగు దేశం పవిత్ర కర్తవ్యం. ప్రపంచ దేశాల్లో తెలుగువారు ఎక్కడున్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం"

"తెలుగుదేశం పరీక్షల్ని ఎదుర్కొన్న ప్రతిసారీ విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూప సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న తొలి మహానాడును కడపలో నిర్వహిస్తున్నాం. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకిత మవుతూ 'యువగళం'కు ప్రాధాన్యతనివ్వాలని, 'అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. 'స్త్రీ శక్తి'కి పెద్దపీట వేయాలని, 'పేదల సేవలో నిరంతరం శ్రమించాలని, 'తెలుగు జాతి విశ్వఖ్యాతి' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నా. 'కార్యకర్తే అధినేత'గా మారాలనే నూతన మార్గదర్శకాలతో, ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి. అదే నా ఆశ.. ఆకాంక్ష అని చంద్రబాబు పేర్కొన్నారు.


# పార్టీ విరాళాలు.. ప్రజలకూ వెచ్చిస్తాం

**టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టీకరణ**

కడప (చైతన్య రథం): పార్టీకి విరాళాలు ఇచ్చిన దాతలందరికీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా పార్టీకి విరాళాలు అందించవచ్చని గుర్తు చేశారు. మహానాడు ఎప్పుడు నిర్వహించినా హుండీ ఏర్పాటు చేసి... సేకరించిన విరాళాలు పేదల కోసం ఖర్చు పెట్టడం ఆనవాయితీగా వస్తోందని చంద్రబాబు అన్నారు. మహానాడు తొలిరోజు ప్రకటన చేయగానే స్పందించి రూ.17 కోట్లకు పైగా విరాళాలు అందించిన టీడీపీ నేతలు, అభిమానులను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# ఉక్కు పరిరక్షణకు చర్యలు

- **స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్న సీఎం**
- **కడపలో ముఖ్యమంత్రి కలిసిన విశాఖ స్టీల్ ప్లాంట్ సీఎండీ**
- **ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడిపించే అంశంపై చర్చ**



కడప (చైతన్య రథం): కడపలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో విశాఖ స్టీల్ ప్లాంట్ సీఎండీ (అడిషనల్ చార్జ్) ఎకె సక్సేనా భేటీ అయ్యారు. ఈ భేటీలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉక్కు పరిశ్రమను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంస్థ యాజమాన్యానికి సీఎం సూచించారు. గత కొంతకాలంగా మంచి పనితీరుతో స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి పెరిగిందని, దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సీఎం కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాలబాట పట్టేందుకు పటిష్టమైన, సమగ్రమైన చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. స్టీల్ ప్లాంట్ సామర్థ్యంమేర ఉత్పత్తి జరపడంతో పాటు.... రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించేందుకు సంస్థ యాజమాన్యం తీసుకునే అన్ని చర్యలకు రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ఉంటుందని సీఎం తెలిపారు. విశాఖ ఉక్కును పరిరక్షించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు ఇప్పటికే చేపట్టిందని..... అటు ప్లాంట్ ఉద్యోగులు, యాజమాన్యం సమన్వయంతో పనిచేసి ఫలితాలు రాబట్టాలని అన్నారు. ప్లాంట్ బాగుంటేనే తమకూ మంచిదని ఉద్యోగులు కూడా గుర్తించాలన్నారు.

ఇదే సమయంలో ప్లాంట్ యాజమాన్యం కూడా సంస్థ లాభాలబాట పట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం ఇప్పటికే రూ.11,440 కోట్లు మంజూరు చేసిందని.... మరోవైపు రాష్ట్రం వివిధ రూపాల్లో రూ.2,660 కోట్లు మేర ప్లాంట్‌కు అవసరమైన సహాయం అందించిందన్నారు. ఇన్ని వేల కోట్ల ప్రజల సొమ్ము పెట్టిన తరవాత దీన్ని పూర్తిగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం అన్నారు. మేనేజ్మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని, కొందరు ప్లాంట్‌ను బలహీన పరిచేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నష్టాల బాట పట్టించేందుకు ఎవరు వ్యవహరించినా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన అందరి అంతిమ లక్ష్యం ప్లాంట్‌ను కాపాడుకోవడమేనని సీఎం స్పష్టం చేశారు. అన్ని విధానాలు పరిశీలించి... గుడ్ బిజినెస్ మోడల్ ను అమలు చేయాలని సీఎండికి సీఎం సూచించారు.





















# అవమానించిన చోటనుంచే జైత్రయాత్ర!





- **మీలాంటి కార్యకర్తలే మాకు స్ఫూర్తి**
- **ఉత్తరాంధ్ర సైకిల్ యాత్రికులకు యువనేత లోకేష్ అభినందన**

కడప (చైతన్యరథం): అవమానించిన చోటే సైకిల్ పై జైత్రయాత్ర చేసిన మీలాంటి పసుపు సైనికులే మాకు స్ఫూర్తి, ప్రతిపక్షంలో ఉండగా అధినేతకు అండగా మీలాంటి వారు అందించిన సంఘీభావం వల్లే గత ఎన్నికల్లో విజయఢంకా మోగించామని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అభినందించారు.

గత ప్రభుత్వంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు సంఘీభావంగా 2023 అక్టోబర్ 2న ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన నిద్రవెంగి రామకృష్ణ, చిల్లా రామసూరి, నిద్రవెంగి ఆదినారాయణ, బోయ పెంటారెడ్డి, ఎన్. సుందర్ రావు, సరగడ రమేష్ అనే కార్యకర్తలు ఎచ్చెర్ల నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర ప్రారంభించారు.

సైకిల్ యాత్ర పుంగనూరు నియోజకవర్గం సుదాలమెట్టకు చేరుకున్న సమయంలో 2023 అక్టోబర్ 20న వైసీపీకి చెందిన చెంగలాపు సూరి, అతడి అనుచరులు మరికొందరు కలిసి టీడీపీ కార్యకర్తలను చొక్కాలు విప్పించి, తీవ్రంగా అవమానించి అడ్డుకున్నారు.

ఆనాటి వైసీపీ నాయకుల ఆ అరాచక పర్వం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమై సోషల్ మీడియాలో వైరల్ అయింది అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎక్కడైతే యాత్ర నిలిపివేశారో అక్కడి నుంచి ఆ ఆరుగురు టీడీపీ కార్యకర్తలు సోమవారం సైకిల్ పై జైత్రయాత్ర ప్రారంభించి కడప మహానాడుకు చేరుకున్నారు.

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు నేతృత్వంలో ఆ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం కడప మహానాడు ప్రాంగణంలో యువనేత నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ వారిని అభినందిస్తూ... అరాచకపాలనపై మీవంటి వారు ధైర్యంగా గళమెత్తడం వల్లే గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధిచెప్పారని అన్నారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు.

లోకేషన్న ఇచ్చిన భరోసా తమకు కొండంత ధైర్యాన్నిచ్చిందని, భవిష్యత్తులో పార్టీకోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తామని సైకిల్ యాత్రికులు సంతోషం వ్యక్తంచేశారు.

### విజనరీ లీడర్ చంద్రబాబు అడుగుజాడల్లో

# స్వర్ణాంధ్ర సాధనకు కృషి



- **యువనేత లోకేష్ రూపంలో పార్టీకి నూతనోత్తేజం**
- **పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే ఉన్నత స్థానాలకు**
- **అందుకు నేనే నిదర్శనం**
- **మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**

కడప (చైతన్యరథం): దార్శనిక నేత, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో అందరం కలిసికట్టుగా స్వర్ణాంధ్ర సాధన కోసం కృషి చేద్దామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో పల్లా స్వాగతోపన్యాసం చేస్తూ మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలుకుతునన్నారు. కడప జిల్లా ప్రజానికానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు, నమస్కారాలు. నేను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చాను.. ఆతరువాత గాజువాక ప్రజానీకం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా.. నేడు రాష్ట్ర అధ్యక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు, అనుక్షణం భుజం తట్టి సహకారం అందిస్తున్న యువనేత లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. అలాగే నేను వేసే ప్రతి అడుగులో నాకు సహకరిస్తున్న సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. రాష్ట్ర అధ్యక్షుడిగా మొదటి ప్రసంగం చేస్తున్నందుకు నా జీవితంలో మరచిపోలేను. ఇది నాకు దొరికిన గౌరవం ఒక్కటే కాదు.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక. పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం. కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అనుమానాలు వ్యక్తం చేశారు. కాని ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం, తెలుగుదేశం శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతం. ఈ మహానాడు వేదికగా.. కడప ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాం. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అనే నినాదంతో మన పార్టీ ముందుకు వెళ్తుంది. నందమూరి ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సుకోసం పనిచేయాలి. నాడు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు విజన్ 2020 అంటే అందరూ నవ్వారు కాని 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థం అయ్యింది. వాట్ సీబీఎన్ థింక్ టుడే.. ది నేషన్ థింక్ టుమారో అనే నినాదం మొదలైంది. అందరం విజనరీ నాయకుడు చంద్రబాబు అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్రకోసం కృషి చేయాలి. చంద్రబాబు రూపంలో అనుభవం ఉన్న నాయకత్వం, లోకేష్ ద్వారా యువ నాయకత్వం తోడై కీర్తి శేషులు నందమూరి తారక రామారావు ఆశీస్సులతో మన పార్టీ రానున్న దశాబ్దాల్లో కూడా ఉజ్వలంగా వెలుగొందుతుందని పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

### తెలుగుజాతి కోసం పోరాడుతున్న

# యోధుడు చంద్రబాబు

- **కాలంతో పరిగెడుతున్న నిత్య శ్రామికుడు చంద్రన్న**
- **మహానాడు వేదికపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



కడప (చైతన్యరథం): ఎన్నో సవాళ్లు, సంక్షోభాలకు ఎదురొడ్డి నిలబడి తెలుగు దేశం పార్టీని నిలబెట్టి తెలుగుజాతికోసం పోరాడుతున్న యోధుడు, కాలంతోపరిగెడుతున్న శ్రామికుడు చంద్రబాబు అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కొనియాడారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసిన ప్రాణసమానమైన తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ఈ మహానాడు వేదిక సగౌర్వంగా ఆహ్వానం పలుకుతోందన్నారు. అపారమైనపాలన అనుభవం, అనుక్షణం కష్టపడేతత్వం, సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకునే నేర్పరితత్వం కలిగిన ఏకైక నాయకుడు మన చంద్రబాబునాయుడు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఆయన అభిమాన గణం ఆయన సొంతం. అలాంటి నాయకుడు మనకు ఉండటం మన అదృష్టం. అలాంటి నాయకుడికి ఈ మహానాడు వేదిక సగౌర్వంగా ఆహ్వానం పలుకుతూ ఈనాటి కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. తెలుగుదేశం పార్టీ జెండాను గుండెల్లో మోస్తూ అశువులు బాసిన కార్యకర్తలకు అలాగే పహల్గాం మృతులకు వీర సైనికులకు సంతాపం తెలియజేస్తున్నామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.

### ఆదాయం రూ.228.30 కోట్లు

# ఖర్చు రూ.61.33 కోట్లు

**- మహానాడు వార్షిక నివేదిక ప్రకటించిన టీడీపీ కోశాధికారి మెంటే పార్థసారథి**



కడప (చైతన్యరథం): కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడులో తొలిరోజు మంగళవారం పార్టీ జమా,ఖర్చులకు సంబంధించి వార్షిక నివేదికను పార్టీ కోశాధికారి మెంటే పార్థసారథి వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ముందుగా మహానాడుకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. 2024 – 2025 తెలుగుదేశంపార్టీ వార్షిక ఆర్థిక నివేదక వివరాలను సంక్షిప్తంగా తెలియజేశారు. సభ్యత్వం రూపేణా వచ్చిన ఆదాయం రూ. 123.19 కోట్లు, విరాళాల ద్వారా వచ్చిన ఆదాయం రూ.82.5 కోట్లు, వడ్డీపై ఆదాయం 23.5కోట్లు. అద్దె రూపంలో 2 లక్షలు మొత్తంగా రాబడి 228.30 కోట్లు. ప్రచారం నిమిత్తం అయిన ఖర్చులు రూ.31.73కోట్లు, ఆఫీసు అద్దె చెల్లింపు 14 లక్షలు, ఆఫీసు ఖర్చులు 7.99 కోట్లు, తరుగుదల 4.39 కోట్లు,ఉద్యోగుల జీతాలు రూ.71లక్షలు, కార్యకర్తల సంక్షేమ బీమా రూ. 15.84 కోట్లు, ఇతర ఖర్చులు రూ.53 లక్షలు. కార్యకర్తల సంక్షేమానికి బీమా చెల్లింపు రూ.48.9 కోట్లు. మొత్తం ఖర్చు రూ.61.33 కోట్లు.. మిగులు రూ. 166.98 కోట్లు. ఈఏడాది మార్చి 31వ తేదీ నాటికి పార్టీ జనరల్ ఫండ్ విలువ రూ. 469.42 కోట్లుగా పేర్కొన్నారు. ఈ వార్షిక నివేదికను సభ్యులు ఆమోదించాలని పార్థసారథి కోరారు.



























# టీడీపీకి బలం, బలగం కార్యకర్తలే

- మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటన
- కార్యకర్తే అధినేత తీర్మానంపై మంత్రి ప్రసంగం



కడప (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల అతిపెద్ద పండుగ మహానాడు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని మహానాడు పండుగగా నిర్వహించుకుంటున్నామన్నారు. కడప గడ్డపై 'కార్యకర్తే అధినేత' అనే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈ రోజు మహానాడు ఇంత ఆనందంగా చేసుకుంటున్నామంటే గత ఐదేళ్ళ, 2024 ఎన్నికల్లో కార్యకర్తల కష్టమే కారణం. తెలుగుదేశం పార్టీకి బలం.. బలగం కార్యకర్తలే. అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన రోజు నుండి పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఎన్ని కష్టాలొచ్చినా, అవమానాలు ఎదురైనా, ఇబ్బందులు కలిగినా జెండా వదల్లేదు. గత ఐదేళ్లు కార్యకర్తలు ఎదుర్కొన్న అవమానాలు, అక్రమ కేసులు చరిత్రలో ఎవరూ ఎప్పుడూ చూసి ఉండరు. యువ నాయకుడు లోకేష్ నిర్వహించిన పాదయాత్ర తెలుగుదేశ పార్టీ చరిత్రలో మరో మలుపురాయి. పాదయాత్రను అడ్డుకోవడానికి ఎన్నో కుట్రలు చేసినా.. కార్యకర్తలు ముందుండి నడిపించారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని అణిచివేయాలని.. పార్టీలోని నాయకులందరిపైనా గత పాలకులు తప్పుడు కేసులు పెట్టి వేధించారు. జైల్లో పెట్టి నాయకత్వం లేకుండా చేయాలని కుట్రలు చేశారు. గ్రామస్థాయిలో తోట చంద్రయ్య లాంటి పార్టీ నాయకుల్ని హత్య చేశారు. గొంతుపై కత్తి పెట్టి జగన్ రెడ్డికి జేజేలు కొట్టమంటే.. చంద్రబాబు వెంటే ఉంటానంటూ చంద్రయ్య ప్రాణ త్యాగం చేశారు. మన నాయకుడిని అక్రమ కేసులో 53 రోజులు జైల్లో పెట్టినా గానీ.. నాయకత్వం ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ప్రపంచ వ్యాప్తంగా వేలాది మంది కార్యకర్తలు రోడ్డెక్కి జగన్ రెడ్డి నియంతృత్వాన్ని నిలదీశారు. గడపగడపకూ వెళ్లి.. ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. కార్యకర్తల త్యాగాలను స్మరించుకునేలా తీర్మానాన్ని ప్రవేశపెట్టే బాధ్యత ఇచ్చినందుకు మంత్రి కొల్లు రవీంద్ర ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబు పాలనలో
# పారిశ్రామిక రంగం పరుగులు



- గత పాలకులు పరిశ్రమలను తరిమేశారు
- మహానాడు వేదికపై మంత్రి టీజీ భరత్

కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు సమర్థ పాలనలో రాష్ట్రం పారిశ్రామికంగా దూసుకు వెళుతోందని మంత్రి టీజీ భరత్ అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మన దగ్గర ఉంటే మనకు ఆయన విలువ తెలియడం లేదన్నారు. బయటి దేశాల్లో ఆయన విలువ చాలా ఎక్కువ. నేను ఈ మధ్య ఇండియా టుడే కాన్‌క్లేవ్ కోసం దుబాయ్ వెళ్లాను. శోభ బిల్డర్స్ అధినేత.. చంద్రబాబుకి పరిచయం లేదు, చూసింది కలిసింది లేదు. ఓ సందర్భంలో మాట్లాడుతూ రూ.100 కోట్లు ఏపీకి విరాళంగా ఇవ్వాలనుకుంటున్నాఅన్నారు. చంద్రబాబు లాంటి దార్శనిక నాయకుడు మీకు ఉన్నాడు. ఆ రూ.100 కోట్లు ఏ విధంగా ఉపయోగించుకుంటారో వినియోగించుకోండని తెలిపారు. చంద్రబాబు ఏ విధంగా కష్టపడుతున్నారో మనందరికీ తెలియాలి. కష్టపడే లీడర్ మనకు ఉన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తర్వాత పాదయాత్ర ఉండదు అన్నారు... కానీ పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా లోకేష్ పాదయాత్ర చేశారు. ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. వారి బాధలను చూశారు. వారికన్నీళ్లు చూశారు. అధికారంలోకి వచ్చాక వారికి అండగా ఉన్నారు. నారా లోకేష్ కు ఓ మాట చెప్పమని నా స్నేహితుడు అన్నారు. "నువ్వు మగాడ్రా బుజ్జి" అని చెప్పమన్నారు. ఇక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

### గత పాలనలో పారిశ్రామిక వేత్తలకు ఇబ్బందులు

గత ప్రభుత్వ విధానాలవల్ల పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసు. ఏపీలో పెట్టుబడులు పెట్టకూడదని విదేశీ కంపెనీలు మన రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టాయి. ఆ విధంగా గత వైసీపీ ప్రభుత్వపాలన సాగింది. టీడీపీ ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని కొందరు పారిశ్రామిక వేత్తలు నాతో చెప్పారు. మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు వస్తే మనం ఎయిర్ పోర్ట్‌కు వెళ్లి స్వాగతిస్తాం.. కానీ గత వైసీపీ హయాంలో పెట్టుబడిదారులను దారుణంగా అవమానించారు. గత ప్రభుత్వంలో టెక్స్‌టైల్స్ పాలసీ ఇచ్చి గైడ్ లైన్స్ ఇవ్వలేదు. గైడ్ లైన్స్ మనం అధికారంలోకి వచ్చాక ఇచ్చాం. గత ప్రభుత్వం ఎంతో ఘోరంగా పారిశ్రామిక వేత్తలను అవమానించింది. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును వైసీపీ హయాంలో 10 మందికే పరిమితం చేశారు. టీడీపీ హయాంలో 2014-19 లో 60 మందితో పనిచేశాం. నేడు దాదాపు 50 మంది పనిచేస్తున్నారు. మన విధానాలు ప్రమోట్ చేసేందుకు ఈ బోర్డు పనిచేస్తుంది.ఇప్పుడు కూడా ఒక బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. మన ప్రభుత్వం వచ్చాక అన్ని పాలసీలు, గైడ్ లైన్స్ తీసుకొచ్చాం.సీఎం చంద్రబాబు ఎప్పుడు స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్‌పై చెబుతారు. ఒక కంపెనీ ఏర్పాటు కావడం ఆలస్యం అయితే వడ్డీ ఎక్కువగా పెరిగిపోతుంది. ఉదాహరణకి కర్నూల్‌లో ఉన్న జైరాజ్ స్టీల్స్ ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో కొన్ని కోట్లు వడ్డీ చెల్లింపులకే ఖర్చువుతున్నాయి. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ ఏడాదిలో మనం సాధించాం. రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టే కంపెనీ ఉంటే త్వరగా అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించేసేలా పాలన సాగిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఇప్పటికే 11 ప్రారంభించాం. 39 పార్కులకు ఫౌండేషన్ వేశాం. 20 లక్షల ఉద్యోగాలు సాధించే దిశగా పనిచేస్తున్నాం. కచ్చితంగా ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని మంత్రి భరత్ స్పష్టం చేశారు.



## చంద్రబాబు మాటే
# మనకు సుగ్రీవాజ్ఞ



- రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన వెంటే నడుద్దాం
- మన ప్రత్యర్థి జిత్తులమారి నక్క
- దేగకళ్ల నిఘాతో అప్రమత్తంగా ఉండాలి
- మహానాడు వేదికపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

కడప(చైతన్యరథం): పార్టీ అధినేత చంద్రబాబు మాటే మనందరికీ సుగ్రీవాజ్ఞ కావాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ మహనీయుడు నందమూరి తారకరామారావు జన్మదినం మనందరికి ఒక పర్వదినం అన్నారు. ఆయన జన్మదినం పేరిట ప్రతి సంవత్సరం ఒక జాతరగా మహానాడును జరుపుకుంటున్నాం. ఈనాడు కడప మహానగరంలో ఆ తారక రాముని 102వ జన్మదినం సందర్భంగా మహానాడు జరుపుకుంటున్నాం. ఈ మహానాడుకు దేశ విదేశాల నుండి తరలివచ్చిన తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నా హృదయ పూర్వక వందనం. నందమూరి ఆశయాలను కొనసాగిస్తూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈనాడు పార్టీని విజయ పథంలో నడిపించడం అభినందనీయం. ఆయన అకుంఠిత దీక్ష, రాజకీయ ప్రణాళిక, మొక్కవోని దీక్షతో దుష్టులను అణిచి పార్టీని అధికారంలోకి తీసుకురావడం అభినందనీయం. ప్రశ్నించే గొంతుకలను గత ప్రభుత్వం నొక్కేసింది. భావ స్వేచ్ఛను హరించింది. వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని.. అడుగడుగునా ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసింది. మన రాజకీయ ప్రత్యర్థి ఓ జిత్తులమారి నక్క. అతను అనుసరించే విధానలపై డేగ కన్నుతో నిఘా వేయాలి. కుల మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే అసాంఘిక శక్తుల కదలికలపై అప్రమత్తతో ఉండాలి. నాయకుని మాటే మనకు సుగ్రీవాజ్ఞ.. ప్రజా సంక్షేమానికి ప్రజల శ్రేయస్సుకు అందరం నాయకుని అడుగుజాడల్లో నడవాలని వర్ల పిలుపు ఇచ్చారు.

## పార్టీ నియమావళి వల్లే
# నేటికీ పటిష్టంగా టీడీపీ

- మహానాడు వేదికపై పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు



కడప (చైతన్యరథం): నాలుగు దశాబ్దాలు దాటినా టీడీపీ నేటికీ ఇంత పటిష్టంగా ఉందంటే అందుకు మన పార్టీ నియమావళే కారణమని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, పర్చూరి అశోక్ బాబు అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వివిధ స్థాయిల్లో పార్టీని బలపరచుకుంటూ... పార్టీని నడుపుతూ... విజయాలు, అపజయాలు అన్నింటినీ దాటుకుంటూ 43సంవత్సరాలు పార్టీ నిలబడడానికి కారణం మన పార్టీ నియమావళి అన్నారు. భారతదేశానికి రాజ్యాంగం ఎంత అవసరమో... పార్టీలకు కూడా నియమావళి అంతే అవసరం. కొన్ని పార్టీల్లో నియమావళి రాసిన వారికి తప్ప మిగిలిన వారికి తెలిసే అవకాశం లేని పరిస్థితిని నేను గమనించాను. మన పార్టీలో నియమావళిని 2021లో మార్చుకున్నాం... జిల్లా కమిటీ స్థానంలో పార్లమెంటు కమిటీలు తీసుకురావడం కోసం గతంలో మార్పులు చేశాం. పార్టీకి కోటి సభ్యత్వాలు వచ్చాయి... బూత్ స్థాయి నుండి జాతీయస్థాయి వరకు కమిటీలు ఉన్నా కూడా తిరుపతి ఎన్నికల్లో మనం క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారధి (క్యాబ్స్) అనే విధానాన్ని కొత్తగా తీసుకొచ్చాం. ఈ విధానాన్ని కూడా నియమావళిలో చేర్చి, వారిని కూడా చట్టబద్ధమైన నాయకత్వంలో, చట్టబద్ధమైన పాలనలో భాగస్వామ్యం కల్పించాలని కొత్తగా నిర్ణయించాం. పార్టీ నియమావళిలోని 20 అధికరణంలోని 5వ అధికరణంలో క్యాబ్స్ విధానాన్ని ప్రవేశపెట్టి, వాటికి సంబంధించిన పరిపాలన అంశాలను రాబోయే పొలిట్‌బ్యూరో సమావేశంలో పెట్టి నిర్ణయించాలని ఈ మహానాడు వేదికగా కోరుతున్నాం. పార్టీ నియమావళిలో పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కూడా ఎన్నో అవకాశాలు ఇవ్వాలని, ఈ అంశాలను కూడా నియమావళిలో చేర్చి వాటికి చట్టబద్ధత కల్పించే అవకాశాన్ని రానున్న పొలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించాలని కోరుతున్నాను. క్షేత్రస్థాయిలో ఉన్న క్యాబ్స్ విధానాన్ని పార్టీ నియమావళిలో చేర్చి చట్టబద్ధత కల్పించాలనే తీర్మానాన్ని సభ ముందు ఉంచుతున్నానంటూ ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగాన్ని ముగించారు.

# లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం

- రైతుల మేలు కోసం అనేక పథకాలు
- తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభాలు.. ఇదే ప్రభుత్వ ఆలోచన
- ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నదాతకు అడుగడుగునా అన్యాయమే
- కడప మహానాడు వేదికపై మంత్రి అచ్చెన్నాయుడు

కడప (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ టీడీపీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకొని 44వ ఏట అడుగుపెట్టిందన్నారు. అధికారంలో ఉంటే ప్రజలకు ప్రభుత్వం ద్వారా మేలు చేశాం. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన సమస్యలపై పోరాటం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి దారి చూపిన పార్టీ టీడీపీ. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కష్టాలు వచ్చినా, ఇబ్బంది వచ్చినా, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎప్పుడూ రాని కష్టం వచ్చినా, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయి, ఆస్తులు కోల్పోయి పని చేశారు కాబట్టే ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు, లోకేష్, టీడీపీ పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉండాలి. ఉంటాం కూడా. ఈ రోజు వ్యవసాయం అనేది చాలా ముఖ్యమైన అంశం.

ఈ దేశానికి వెన్నెముక రాజు అని నాయకులందరూ చెబుతారు. ఆచరణలోకి వచ్చేసరికి మారిపోతారు. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల కోసమే పనిచేస్తోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలి, రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, నీటి పారుదల రంగాన్ని అస్తవ్యస్థం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని సంకల్పించాం. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుకు గిట్టుబాటు ధర లేదు. పంట కొనే వాడు లేడు. పంట కొంటే ఆరు మాసాలు అయినా డబ్బులు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల ధాన్యం కొన్నాం. రూ.1,671 కోట్లు అప్పు తీర్చడమే కాకుండా. రైతుల వద్ద ధాన్యం గింజ కూడా లేకుండా ప్రభుత్వమే మొత్తం కొని 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు వేశాం. మన నాయకుడికి రైతుల పట్ల ఉన్న గౌవరం అది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రావాలి. దానికి ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. గత ఐదేళ్ల పాలనలో సాయిల్ టెస్ట్ లేదు, యంత్ర పరికరాలు ఇవ్వలేదు, బిందు, తుంపర



సేద్యం లేదు, ఎరువులు లేవు, విత్తనాలు లేవు, ఇన్స్యూరెన్స్ లేదు, విపత్తుల మయంలో ఆదుకున్నది లేదు. ఈ ఏడాదిలోనే మొత్తం సమూలమైన మార్పులు వ్యవసాయంలో తీసుకొచ్చాం. వ్యవసాయం అంటే వరిపైనే ఆదారపడుతున్నాం. అది రైతుకు మేలు కలిగించడం లేదు. అందుకే చంద్రబాబు నేడు రాయలసీమను హార్టీ కల్చర్ హబ్‌గా చేశారు. ఈ రోజు రాష్ట్రంలో 24 పంటలు, 11 క్లస్టర్లు గా చేశాం. రాయలసీమలో 9 పంటలను ప్రాధాన్యతగా తీసుకున్నాం. రేపు భవిష్యత్ లో వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సంకల్పించాం. యంత్రపరికాలు అందించే కార్యక్రమం మళ్లీ ప్రారంభించాం. రాయలసీమలో సాగునీరు తక్కువ. 2014 –19 మధ్య కాలంలో డ్రిప్ ఇరిగేషన్ ప్రారంభించి అభివృద్ధి చేశాం. జగన్ ఐదేళ్ల పాటు డ్రిప్ ఇరిగేషన్ ను నిర్వీర్యం చేశాడు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే డ్రిప్ ఇరిగేషన్ ను అభివృద్ధి చేశాం. నేడు దేశంలోనే డ్రిప్ లో మనం రాయలసీమ మొదటిస్థానంలో ఉంది. వ్యవసాయం అంటే కష్టపడటం కాదు టెక్నాలజీనిని ఉపయోగించాలి. డ్రోన్ ల ద్వారా సాగు చేస్తున్నాం. రాష్ట్రంలో పంటలు విపరీతంగా పండుతున్నాయి, గిట్టుబాటు ధరలేక రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం ఆదుకోంటోంది. ఈ మధ్య కాలంలో మిర్చి, పొగాకు, కోకో, మామిడికి రైతుకు నష్టం వస్తే... రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సహాయపడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మళ్లీ ప్రతి ఒక్కరూ వ్యవసాయమే మేలు అనేలా మన చంద్రన్న కార్యక్రమాలు రూపొందించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## టీడీపీ హయాంలోనే మహిళా సాధికారత

- మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత
- మహానాడులో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

కడప (చైతన్యరథం): టీడీపీ ప్రభుత్వాలతోనే మహిళా సంక్షేమం సాధ్యమని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లకు ఆస్తి హక్కు ఇచ్చి వారిని కుటుంబంలో గౌరవప్రదంగా బతకడానికి అవకాశం ఇచ్చింది స్వర్గీయ నందమూరి తారాక రామారావు అన్నారు. ఆడపిల్లలకు ఆస్తి హక్కుతో పాటు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. తరువాత చంద్రబాబు మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతాన్ని 33 శాతానికి పెంచారు. ఉద్యోగాల్లో కూడా ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి అక్కచెల్లెమ్మలు అని పిలిచి నుదుటిపై ముద్దు పెట్టి... నెత్తిన ఒక గుద్దు గుద్దాడు. ఆడబిడ్డలు కన్నీళ్లు పెడితే నేనున్నా అటూ యువనేత నారా లోకేష్ ముందుంటారు. వాట్సాప్, సోషల్ మీడియా వేదికగా ద్వారా మేసేజ్ పెట్టినా వెంటనే స్పందించి చర్యలు



తీసుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిలో మహిళలను హింసించారు. సోషల్ మీడియాలో ఆసభ్యకరంగా పోస్టులు పెట్టి వేధించారు. నేడు పార్టీతో సంబంధం లేకుండా ఆడ వారిపై తప్పుడు పోస్టులు పెడితే సీఎం చంద్రబాబు తాటతీసేలా చర్యలు తీసుకుంటున్నారు. నేడు రాష్ట్రంలో మహిళలంతా చంద్రబాబు ప్రభుత్వంలో క్షేమంగా ఉన్నారు. చంద్రబాబు మూడోసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ తీసుకొచ్చారు. ఆ పథకం ద్వారా 15 లక్షల మంది మహిళలకు సేవలు అందించాం. పులివెందుల పిల్లి మనం మాట్లాడితే వేరే రాష్ట్రానికి పారిపోయే అసమర్థుడు. మహిళల సంక్షేమానికి గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలు రద్దు చేశాడు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, సబల పథకం, ఎన్టీఆర్ బేబీ కిట్స్, బాలికలకు రక్ష, అన్న అమృత హస్తం, పెళ్లికానుక, తల్లి సురక్ష పథకం, దీపం పథకం, సామూహిక శీమంతాలు, తల్లీబిడ్డా చల్లగా వంటి పథకాలు అన్ని రద్దు చేశారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ అంటూ నాడు మన నాయకుడు చంద్రబాబు శపథం చేస్తే... ఎన్నికల్లో 50 శాతం ఉన్న మహిళలు నాలుగో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నాం. మహిళలను గౌరవించండి. ఎంత మంది పోలీసులు ఉన్నా మన టీడీపీ కుటుంబ సభ్యులు కూడా పోలీస్‌ల మాదిరి సేవలు అందించాలి. ఒక సామాన్య గిరిజన మహిళను మంత్రిగా చేసిన ఘతన మన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యం. మమ్మల్ని ముందుకు ప్రోత్సహిస్తున్న చంద్రబాబుకి, నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిజేస్తున్నామని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.



## టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారంలో వాటా



- తొలినుంచీ బీసీలకు అండగా పార్టీ
- మహానాడులో మండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ

కడప (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ తొలినుంచీ బీసీ వర్గాలకు అండగా ఉంటోందని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ అన్నారు. కడప మహానాడులో తొలి రోజు మంగళవారం ఆమె మాట్లాడు తూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) స్థాపన వరకు బడుగు బలహీన వర్గాలు బానిస వర్గాలుగానే మిగిలిపోయాయ న్నారు. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత, గ్రామ స్థాయి నుంచి వార్డు సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, లోక్‌సభ స్పీకర్ల వరకు బీసీలకు రాజ్యాధికారం అందించింది. స్వర్గీయ ఎన్టీఆర్ బీసీ వర్గాల కోసం విత్తనం నాటగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దానిని మహా వృక్షంగా మార్చి, 90 శాతం బీసీలను నాయకులుగా తీర్చిదిద్దారు. యువనేత నారా లోకేష్ ఈ వృక్షానికి రక్షణ కవచంగా నిలిచారు. కడప జిల్లాకు చెందిన ఒక వ్యక్తి రాజకీయ ముసుగు లో బీసీలను నాశనం చేశాడు.హత్యలు, అవమానాలతో బీసీలను బంట్రోతులు గా మార్చే ప్రయత్నం చేశాడు. ఈ వ్యక్తిని దేరారెడ్డి, ఉన్మాది కిమ్‌రెడ్డి, మహమ్మద్ ఘోరి, హిట్లర్‌తో పోల్చ వచ్చు. చంద్రబాబు స్థానిక సంస్థలలో బీసీలకు 24% నుంచి 34% రిజర్వేష న్లు తెచ్చారు, కానీ గత ప్రభుత్వం రిజర్వేషన్లు తగ్గించి 1600 మంది బీసీలను నాయకులు కాకుండా అడ్డుకుంది. చంద్రబాబు తీసుకొచ్చిన చేతవృత్తుల ఆదరణ పథకం, బీసీ కార్పొరేషన్ రుణాలు, వందల కోట్ల సబ్ ప్లాన్ నిధులు, బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, విదేశీ విద్య,30 బీసీ పథకాలను రద్దు చేసింది. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడిని వైసీపీ కార్యకర్తలు ట్యూషన్‌కు వెళ్తుండ గా నోట్లో గుడ్డలు కుక్కి, పెట్రోలు పోసి తగలబెట్టారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే బీసీ నాయకుడిని.. ఇసుక మాఫియా గురించి ప్రశ్నించి నందుకు హత్య చేశారు. ధర్మవరంలో చేనేత వ్యాపారులను నగ్నంగా కూర్చో బెట్టి అవమానించారు. 74 మంది బీసీలను హత్య చేసిన చరిత్ర గత ప్రభుత్వానిది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు 200 నుంచి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. జీఎస్టీ రద్దు చేశారు. నాయీబ్రాహ్మణలకు దేవాదాయ కమిటీలో బోర్డు మెంబర్ స్థానం కల్పించారు. మత్స్యకారులకు 217 జీవో రద్దు చేసి సాయం చేసింది. వేట నిషేధ భృతిని రూ. 20 వేలకు పెంచి ఒక్క రోజులో రూ.259 కోట్లు అందించింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు పెద్దపీట వేస్తున్నారని అనురాధ అన్నారు.

# టీడీపీ పాలనలోనే సీమ అభివృద్ధి



- ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోనే మహిళా సాధికారత, సంక్షేమం
- స్త్రీ శక్తి కోసం యువనేత లోకేష్ కృషి
- కడప మహానాడులో మంత్రి సవిత

కడప (చైతన్యరథం): టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ అభివృద్ధికి నోచుకుందని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. అదే విధంగా మహిళా సంక్షేమం, సాధికారత కూడా టీడీపీ ప్రభుత్వాల వల్లే సాధ్యపడిందన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు భాష ఉన్నంత కాలం అన్న ఎన్టీఆర్‌ను స్మరించుకుంటామన్నారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పార్టీ పగ్గాలను భుజాన వేసుకొని మహిళలను అగ్రభాగాన ఉంచుతూ, పరి శ్రమలు తీసుకొస్తూ, రాయలసీమకు తాగు, సాగు నీరు అందిస్తున్న అపర భగీరథుడు సీఎం చంద్రబాబు. కార్యకర్తలను కుటుంబంలా భావించి యువతకు అండగా ఉంటూ 20లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా శ్రమిస్తున్నారు యువగళం అధినేత నారా లోకేష్. బడుగ బలహీన వర్గాలకు టీడీపీ పెద్దపీట వేస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో అవమానాలు, కేసులు ఎదుర్కొని మన నాయకుడు చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకున్నాం. మహిళలకు ఆస్తిహక్కు కల్పించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉండాలని మహిళలకు యూనివర్సిటీ తెచ్చారు, మన విజనరీ లీడర్ చంద్రబాబు మహిళల పక్షపాతి. మహిళలు అన్ని రంగాల్లో వృద్ధి చెందుతున్నారంటే అది చంద్రబాబు విధానాల వల్లే. వెలుగు, దీపం వంటి అనేక పథకాలు తీసుకొచ్చి మహిళలకు అండగా నిలిచారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నా అక్కల్లు,నా చెల్లెల్లు అంటూ ఓటు వేయించుకొని... మహిళలను అసభ్యకరంగా దూషించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి చంద్రబాబు సంకల్పిస్తే...అమరావతిని మూడు ముక్కలు చేసి జగన్‌రెడ్డి, రంగులరెడ్డి మూడు ముక్కలాట ఆడారు. అమరావతి మహిళలను అనేక ఇబ్బందులకు గురిచేశారు. అన్న ఎన్టీఆర్ కుమార్తె, సేవకు మారుపేరయిన నారా భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా అసభ్యంగా మాట్లాడితే రాష్ట్ర ప్రజలంతా బాధపడ్డారు. అనిత, సంధ్యారాణి, నాపై అనేక కేసులు పెట్టి వేధించారు. అలాంటి జగన్ కు ఓటు ద్వారా స్త్రీ శక్తి ఏంటో చూపించాం. మహిళలకు ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ మన యువ నాయకుడు నారా లోకేష్ ఉన్నారు. మహిళా సాధికారత కోసం ఎంఎస్ఎంఈ, సెర్ప్ ద్వారా సబ్సిడీలు ఇచ్చిన ప్రభుత్వం మనది. ప్రతి ఇంటి నుంచి మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేయాలన్నదే మన చంద్రన్న లక్ష్యం. నాకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా అవకాశం ఇచ్చారు. రాయలసీమ పులిబిడ్డ నారా లోకేష్ ఒక్కటే మాట అన్నారు. సవితమ్మా.. నీకు పెద్ద బాధ్యత ఇచ్చారు.. నిలబెట్టుకోవాలని ప్రోత్సహించారు. రాయలసీమకు సాగు, తాగునీరు అందుతున్నాయంటే అపర భగీరథుడు చంద్రబాబు వల్లే. కియా లాంటి పరిశ్రమలు తెచ్చింది టీడీపీ. కొరియాలో ఉన్న సూర్యుడిని ఏపీకి తీసుకొచ్చిన చంద్రుడు మన చంద్రబాబు. రాయలసీమ అభివృద్ధి జరిగింది అంటే అది చంద్రబాబు కృషి వల్లే. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే పులివెందుల బిడ్డ కనీసం పులివెందుల నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేయలేదు. టీడీపీ స్త్రీ శక్తి కోసం నారా లోకేష్ అహర్నిశలు పనిచేస్తున్నారని మంత్రి సవిత అన్నారు.

## కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో చంద్రబాబుకు తెలుసు

- గత పాలనలో దారుణమైన కక్ష సాధింపులు
- మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి వెంకటేశ్వర్లు



కడప(చైతన్యరథం): గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపులకు పాల్పడి అక్రమ కేసులతో వేధింపులకు గురిచేశారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ గత పాలకుల కక్షసాధింపులకు బలైన టీడీపీ కార్యకర్తలకు సంతాపం తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఒక రాక్షసుడు రాజ్యమేలినాడు.. పొరపాటున ఓటువేసి తప్పు చేశామని ప్రజలు చెంప లేసుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని దివాళా తీయించి.. టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ప్రాణాలు తీశారు. కక్ష సాధింపులపై ప్రశ్నిస్తే.. ప్రశ్నించిన వారిపై జగన్‌రెడ్డి కేసులు పెట్టి వేధించాడు. మన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మీద కూడా ఎన్నో కేసులు పెట్టారు. అయినా వారి పప్పులు ఉడకలేదు.. పాచికలు పారలేదు. కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో మన నాయకుడికి తెలుసు. గత పాలకుల కక్షసాధింపుల్లో మరణించిన కార్యకర్తలందరికీ ఈ మహానాడు సభ సంతాపం తెలియజేస్తోంది. అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో 59 మంది, శ్రీకాకుళంలో 30, విజయనగరంలో 23, విశాఖలో 35, అనకాపల్లిలో 16, అమలాపురంలో 58,కాకినాడలో 2, రాజమండ్రిలో 5,నరసాపురంలో 15, మచిలీపట్నంలో 55, ఏలూరులో 6, విజయవాడలో 30, గుంటూరులో 144, నరసరావుపేటలో 37, బాపట్లలో 36, ఒంగోలులో 58, నంద్యాలలో 53, కర్నూలులో 77, అనంతపురంలో 159, హిందూపురంలో 15, కడపలో 4, నెల్లూరులో 26, తిరుపతిలో 43, రాజంపేటలో 16, చిత్తూరులో 34 మంది.. మొత్తం 1030మందిని గత ప్రభుత్వంలో పొట్టన పెట్టుకున్నారు. వీరితోపాటు తెలంగాణలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సిందూర్ ఆపరేషన్‌లో అసువులు బాసిన వీర జవాన్ల మృతికి సంతాపం తెలియజేస్తున్నామని సోమిరెడ్డి పేర్కొన్నారు.



## బే ఏరియాలో ఘనంగా మినీ మహానాడు, ఎన్టీఆర్ 102వ జయంతి



బే ఏరియా: వెండితెర ఇలవేల్పు, నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం బే ఏరియాలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సంబరాలు ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి పర్యవేక్షణలో టీడీపీ నాయకులు వెంకట్ కోగంటి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. మిల్పిటాస్ నగరంలోని స్టార్ లైట్ పార్క్ ఇందుకు వేదిక అయ్యింది. తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారి జరుగుతున్న మహానాడు కార్యక్రమం కావడంతో 150 మందికి పైగా అభిమానులు, మహిళలు, చిన్నారులు ఉప్పొంగిన ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి ఆడియో కాల్ ద్వారా కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం అభిమానులని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలుగు నేల కోసం, తెలుగు వారి కోసం పరితపించిన సముజ్వల దీప్తి నందమూరి తారకరామారావు చిరస్మరణీయుడు అని పేర్కొన్నారు. 40 అమెరికా నగరాల్లో సంవత్సరం పాటు తారక రామారావు శత జయంతి ఉత్సవాలు జరిపామని.. ఇప్పుడు 102వ జయంతి మాత్రమే కాకుండా ఆ మహనీయుని సినీరంగ ప్రవేశం జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భం కూడా కావడం హర్షణీయమని, ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ శుభాభినందనలు తెలిపారు.

ప్రముఖ దర్శకులు, సినీ నటులు కాశీవిశ్వనాథ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సినీ రంగానికి తలమానికమైన తారక రామారావు మనిషి రూపంలో జన్మించిన పుణ్య పురుషులన్నారు. ఆయన 102వ జయంతి వేడుకలలో పాలుపంచుకునే అవకాశం దొరకడం తన అదృష్టం అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు.

కోగంటి వెంకట్ మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా చాటిన రామారావు జయంతి కార్యక్రమాలు జరిపే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలందరికీ మహానాడు సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో, యువనేత నారా లోకేష్ యువ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి తెలుగుదేశం పార్టీ మహానాడు ద్వారా మరింత అంకితమౌతుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్ తాడపనేని, విజయ్ గుమ్మడి, గాంధి పాపినేని, లియోన్ బోయపాటి , విజయ్ సాగర్ రెడ్డి సమన్వయపరిచారు. భరత్ ముప్పిరాల, సీతారాం కొడాలి, హరి బొప్పూడి, రమేష్ మల్లారపు, బ్రహ్మానంద నాయుడు దబ్బర, నరహరి మార్నేని, ధీరజ్ కావూరి, అశోక్ మైనేని, రవికిరణ్ ఆలేటి, కోన నరేంద్రనాథ్ రెడ్డి, తిరుపతిరావు, శ్రీనివాస్ ఆత్మకూరి, హరి సన్నిధి, మోహన్ మల్లంపాటి, వెంకట్ పరిమి, రాఘవయ్య, రాజా కొల్లి, హర్ష యడ్లపాటి, అనిల్ సాపినేని, చంద్రశేఖర్, రాంబాబు మానుకొండ, మోహన్, లోకేష్, యెంవీ రావు, గాంధి ప్రసాద్, సుబ్బారావు, కృష్ణ నరుకుళ్ళ, మునిరెడ్డి, నవీన్ కొడాలి, తదితరులు పాల్గొన్నారు.

చేతన జాగర్లమూడి, సునీత రాయపనేని, శిరీష నెక్కలపూడి, రూప గుర్రం, విలేఖ్య వెనిగళ్ళ, రుద్రాణి తాతినేని, మాధురి వెన్నపూస, శైలజ వెల్లంకి, ప్రభావతి కొప్పుల్లి, మానస పరిమి, శ్రీదేవి దబ్బర, శిరియాలు నెల్లూరి తదితర మహిళామణులు హాజరవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బే ఏరియాలోని ప్రముఖ రెస్టారెంట్లు బిర్యానీ జంక్షన్, నాన్స్ అండ్ కర్రీస్, బిర్యానీస్ (మిల్పిటాస్), విజేత స్వగృహ ఫుడ్స్, ఆర్. ఆర్. ఆర్. బిర్యానీస్ (ఫ్రీమోంట్), ఆర్.ఆర్.ఆర్. బిర్యానీస్ (మౌంటైన్ వ్యూ) హాజరైన వారందరికీ పసందైన భోజనం సమకూర్చారు.

# కార్యకర్తలే నడిపే పార్టీ టీడీపీ



**- ఎల్లవేళలా అండగా అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్**

**- మహానాడు వేదికపై శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**

కడప (చైతన్యరథం): పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటున్నారని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ అనేక మహానాడు కార్యక్రమాలలో వాలంటీర్‌గా పనిచేశానన్నారు. ఈరోజు మహానాడు వేదికపై నిలబడేందుకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్న. వైసీపీని బంగాళాఖాతంలో కలిపిన మీ అందరికి శిరస్సు వచ్చి నమస్కారం తెలుపుతున్నా. దేశంలో అనేక పార్టీలు ఉన్నాయి. కొన్ని పార్టీలను వ్యవస్థలు నడుపుతున్నాయి. కొన్ని పార్టీలను నాయకులు నడుపుతున్నారు. కానీ.. కార్యకర్తలు నడిపే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధినేత చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కార్యకర్తల సంక్షేమం కోసమే పని చేశారు. కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా అండగా నిలబడ్డారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారు. వేధింపులకు గురయ్యారు. ప్రాణాలు కోల్పోయారు. ఊరు వదిలి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

ఆ రోజు .. ఈ రోజు ఎప్పుడూ చంద్రబాబు నాయుడు అండగా నిలబడ్డారు. ఆర్థికంగా, సామాజికంగా విద్య, వైద్యం, అనేక విధాలుగా అండగా ఉంటూ.. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మన బిడ్డలను చదివిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఒక మాట ఉంది. నారా చంద్రబాబు నాయుడు చేతికి ఎముక లేదు..చెతికి ఎముకలేదంటే.. ఎంత వస్తే అంతా కార్యకర్తలకు సాయం చేసి ఆదుకోవడమే.. ఆయనకు తెలుసు. యువనేత నారా లోకేష్ కోటి సభ్యత్వాలు చేయించారు. యువగళం పాదయాత్రలో ఆయన వెంట అడుగులో అడుగు వేశా. ఆరోజు కష్టం చెప్పుకోవడానికి వచ్చిన కార్యకర్త, కుటుంబ సభ్యులకు, ప్రజలకు.. తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. దేశంలో ఏ నాయకుడు తన సొంత ఫోన్ నెంబర్ ను ఇలా ఇవ్వరు. ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి తన నెంబర్ ఇచ్చినే కష్టం వచ్చినా తనకు ఫోన్ చేయమని లోకేష్ చెప్పారు. ఏ మీటింగ్ కి వెళ్లిన ముందుగా కార్యకర్తల సంక్షేమం గురించి తెలుసుకొనేవారు. రాష్ట్రంలోనే కాదు ఢిల్లీ, అండమాన్.. ఎక్కడున్నా సరే ఫలానా కష్టం ఉందని మెసెజ్ వస్తే 5 నిమిషాల్లో తన టీమ్‌ను ఏర్పాటు చేసి సమస్యను లోకేష్ పరిష్కరిస్తున్నారు. 44 సంవత్సరాలుగా కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు అండగా ఉన్నారు. ఎన్ని కష్టాలు, బాధలు వచ్చినా కార్యకర్తలంతా..100 కాదు, 200 ఏళ్లయినా సరే చంద్రబాబు నాయుడు వెంటనే ఉంటారు. గ్రామస్థాయిలో పనిచేసిన కార్యకర్తను పొలిట్‌బ్యూరోలో చూడాలి.. చేస్తానని చెప్పిన నారా లోకేష్.. నాకు అవకాశం కల్పించారు. సామాన్య కార్యకర్తనైన..తనను నేడు శాప్ ఛైర్మన్‌గా చేసిన అధినేత చంద్రబాబు నాయుడికి, నారా లోకేష్‌కి శిరస్సు వచ్చి నమస్కరిస్తున్నానని రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాన్య కార్యకర్త సైతం ఎమ్మెల్యే స్థాయికి

**- అదే టీడీపీ సంస్థాగత నిర్మాణ బలం**

**- మహానాడు వేదికపై గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**



కడప (చైతన్యరథం): సామాన్య కార్యకర్తలు సైతం ఉన్నత స్థానాలకు ఎదిగేలా టీడీపీలో సంస్థాగత నిర్మాణం ఎంతో పటిష్టంగా ఉందని తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. కడప మహానాడు వేదకపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణ బలం, కార్యకర్తల అసమాన సంకల్పాన్ని గురించి మాట్లాడే అవకాశం లభించడం తనకు గర్వకారణం అన్నారు. బలమైన సంస్థాగత నిర్మాణం ఉన్నప్పుడే వ్యవస్థలు బలంగా ఉంటాయనేది మా పార్టీ సిద్ధాంతం. ఈ తీర్మానాన్ని బలపరచడానికి సామాన్య కార్యకర్తల సంకల్పం ముందుకు వచ్చింది. నేను ఒక సామాన్య కార్యకర్త బిడ్డను. నా తండ్రి 1982లో టీడీపీ ఆవిర్భావం నుంచి పసుపు జెండాను మోసి, గుండెల్లో పార్టీ అజెండాను నింపుకుని, తుది శ్వాస వరకు టీడీపీ కోసం పరితపించారు. ఆయన స్ఫూర్తితో నేను ఈ రోజు అసెంబ్లీ స్థాయికి చేరుకున్నాను. ఈ బలమైన సంస్థాగత నిర్మాణానికి నా పాదాభివందనం. ఎక్కడ సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటుందో, అక్కడ వ్యవస్థలు బలంగా నిలుస్తాయి. తెలుగు ప్రజల చరిత్రను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు, ఆవిర్భావం తర్వాతగా విభజించి, స్పష్టమైన రేఖను గీసింది. అట్టడుగు వర్గాలకు, అణగారిన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక ఎదుగుదలలో టీడీపీ బాసటగా నిలిచింది. మా సంస్థాగత నిర్మాణం బలమైన పునాదులతో నిర్మితమైంది. గ్రామ శాఖ సెక్రటరీగా పనిచేసిన సామాన్య కార్యకర్తలు సైతం ఎమ్మెల్యేలుగా ఎదిగారు. మండల, జిల్లా స్థాయిలో పనిచేసినవారు ఉన్నత స్థానాలకు చేరారు. సామాన్య కార్యకర్తను సింహాసనంపై కూర్చోబెట్టిన ఈ నిర్మాణం మా అధినేత నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల ఫలితం. క్లస్టర్లు, యూనిట్లు, బూత్‌లు, కుటుంబ సాధికారత సారథుల ద్వారా 13.8 లక్షల మందిని సంస్థలోకి తీసుకొచ్చాం. కార్యకర్తలను గ్రామాలు దాటి కుటుంబాలకు సారథులుగా నిలిపాము. యువనేత నారా లోకేష్ సారథ్యంలో 'మై టీడీపీ' యాప్ ద్వారా అనేక సంస్కరణలు వచ్చాయి. ఈ యాప్ 30 లక్షలకు పైగా దొంగ ఓట్లను తొలగించి, ఎన్నికల్లో ప్రత్యర్థుల కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టింది. 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాం. కోటి సభ్యత్వాలు దాటడంలో ఈ టెక్నాలజీ కీలక పాత్ర పోషించింది. భవిష్యత్తు గ్యారంటీని ప్రజలకు తీసుకెళ్లడంలో, ప్రతి ఓటరు వద్దకు టీడీపీ సిద్ధాంతాలను చేర్చడంలో కార్యకర్తలు టెక్నాలజీని అనుసంధానం చేశారు. మహానాడు 2025లో మేము మా సంస్థాగత బలాన్ని, కార్యకర్తల సంకల్పాన్ని, రాయలసీమ అభివృద్ధి కోసం మా నిబద్ధతను చాటుతాము. ఈ చారిత్రక ఘట్టంలో మీ అందరి సహకారం కోరుతున్నాం. జై టీడీపీ.. ధన్యవాదాలు అంటూ ఆయన ప్రసంగం ముగించారు.

# చంద్రబాబు పాలనతో చేనేతలకు మంచి రోజులు

***- పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు***



కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు చేనేత రంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహం అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా పసుపు జెండా రెపరెపలాడుతోందన్నారు. గురువారం జరిగే మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు కదం తొక్కబోతున్నారు. కార్యకర్తలకు 43 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అనేక సేవలు చేసింది. పేదవాడికి ఇళ్లు, సంక్షేమం అందించాలన్నా, అన్నం పెట్టాలన్నా టీడీపీతోనే సాధ్యం. పద్మశాలి కులస్థులే కాకుండా యావత్ చేనేతలు టీడీపీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. చేనేత రంగంపై ఆధారపడ్డ వారికి 200 యూనిట్ల వరకు సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ ఇచ్చారు. పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తూ చేనేత రంగాన్ని ఆదుకుంటున్నారు. 20 ఏళ్ల క్రితం కంప్యూటర్ కూడు పెడుతుందా అని విమర్శలు చేశారు. నేడు అదే కంప్యూటర్ లక్షలాది యువతకు ఉపాధి కలిపిస్తోంది. యావత్ ప్రపంచం నేడు మన ఏపీవైపు చూస్తుందంటే అది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే. యువనాయకుడు నారా లోకేష్ మన మిత్ర సేవలు తీసుకొచ్చారు. ఈ మనమిత్ర ద్వారా ఏపీలో ఉన్న ప్రజలంతా ఇంట్లో ఉండే ప్రభుత్వ సేవలను అందుకుంటున్నారు. ఇది నారా లోకేష్ ఘనత అని లక్ష్మీనరసింహం అన్నారు.

# పేదల కోసమే పుట్టిన పార్టీ టీడీపీ

**- సంక్షమానికి ఆద్యుడు అన్న ఎన్టీఆర్**

**- పీ4తో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు సంకల్పం**

**- మహానాడులో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్**



కడప (చైతన్యరథం): 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని గుంగూరు జిల్లా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళ వారం ఆయన మాట్లాడుతూ 42 ఏళ్ల క్రితం సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు.. అంటూ పేదవారికి పట్టెడన్నం పెట్టలేని రాజకీయాలు ఎందుకు... పార్టీలు ఎందుకు.. అని ప్రశ్నించి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ ఏర్పాటైన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు సంక్షేమ పథకాలు, ఉండానికి ఇల్లు, తినటానికి తిండి వంటి పథకాలు వచ్చాయి. మొట్టమొదటి సారిగా భారతదేశంలో పేదల కోసం మాట్లాడిన, ఆచరణలో చేసి చూపిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అన్న ఎన్టీఆర్ తరువాత పార్టీ పగ్గాలు అందుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే జీవిత ఆశయంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. ఇందుకోసం అనేక రకాల పథకాలను రూపొందించారు. గతంలో మహిళల ఆర్థికాభివృద్ధికి సెర్ప్ అనే సంస్థను స్థాపించారు. ఈ సంస్థతో మహిళలను చైతన్యపరుస్తూ వారు సమాజంలో స్థిరపడేలాగా, కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారు. ఈ నేపథ్యంలోనే పేదరిక నిర్మూలనకు కొత్తగా పీ4 పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజల భాగస్వామ్యం ఇందులో కీలకం. సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన వారి ద్వారా... విద్య, ఉపాధి పరంగా సాయం అందించి పేద కుటుంబాలను అభివృద్ధి చేయడమే పీ4 లక్ష్యం. 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలపడమే లక్ష్యంగా ముందుకు సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని శ్రావణ్ కుమార్ అన్నారు.

# పీ 4తో పేదరిక నిర్మూలన

**- సీఎం చంద్రబాబు వినూత్న ఆలోచనకు మంచి స్పందన**

**- ఏపీ ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్**



కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు మానస పుత్రిక పీ 4 విధానంతో పేదరిక నిర్మూలన సాధ్యమేనని ఏపీ ఎన్నార్టీ ఛైర్ పర్సన్, ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్ అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు రవికుమార్ మాట్లాడుతూ నేడు ఎక్కడ చూసినా పేదరికం ఒక దీర్ఘకాలిక వ్యాధిగా కనిపిస్తోందన్నారు. సంపన్న దేశాల్లో కూడా ఇక్కడ ఉన్నంతే పేదరికం ఉంటుంది. శతాబ్దాలుగా రాజులు, చక్రవర్తులు, ప్రభుత్వాలు, ఎన్జీవోలు దీన్ని నిర్మూలించడానికి అనేక రకాలుగా ప్రయత్నించారు.గత 50 ఏళ్లలో ప్రపంచ సంపద 10 రెట్లు పెరిగినప్పటికీ, పేదరికం మాత్రం తగ్గలేదు. ఈ సమస్యకు కారణాలను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ లోతుగా ఆలోచించారు. పేదలకు సంపద పంచాలన్నప్పుడు సంపన్నులు ఎదురు తిరుగుతారని గుర్తించారు. ఎన్జీవోల ద్వారా చేసిన ప్రయత్నాలకు భిన్నంగా, చంద్రబాబు సంపద ఉన్నవారితోనే పేదవారికి సాయం చేయించే వినూత్న విధానాన్ని ప్రతిపాదించారు. పేదరిక నిర్మూలనకు డబ్బు పంచడం సరైన మార్గం కాదని, పేదవారికి అవకాశాలు కల్పించాలని, డబ్బు సంపాదించే మార్గాలను చూపాలని చంద్రబాబు నమ్ముతారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరికీ ఇలాంటి అవకాశాలు అందిస్తే పేదరికం తొలగిపోతుందనేది ఆయన ఆలోచన. డబ్బు పంచడం కాకుండా, పరిజ్ఞానంతో పాటు అవకాశాలను సృష్టించి అందించాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ విధానం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమని, ఇది పెద్ద కష్టమైన పని కాదని ఆయన అభిప్రాయం. చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు మొదట అర్థం కానప్పటికీ, దానికి వస్తున్న సానుకూల స్పందన చూసి ఆశ్చర్యం కలిగింది. సంపద ఉన్నవారు పేదవారికి సంపద సృష్టించడంలో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని రవికుమార్ తెలిపారు.

### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో..

# టెక్నాలజీతో పాలన కొత్తపుంతలు

**- ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు**

**- మహానాడు వేదికపై తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**



కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సారథ్యంలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ రాష్ట్రంలో పాలన కొత్తపుంతలు తొక్కుతూ ప్రజలకు మరింత చేరువవుతోందని పశ్చిమగోదావరి జిల్లా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో సాంకేతిక విజ్ఞానంతో కూడిన వాట్సాప్ గవర్నెన్స్ చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల చేతిలో టెక్నాలజీ పెట్టే శక్తి ఉన్న నాయకుడే భవిష్యత్‌ను నిర్మించగలడు. అలాంటి సాంకేతికతనే పరిపాలనలో తీసుకొచ్చి దేశంలోనే అందరికీ మార్గదర్శకుడిగా ఉన్న టెక్ పయనీర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పాలన విధానంలో మార్పులు తెచ్చి సాంకేతికతకు పెద్దపీట వేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆదర్శంగా నిలిచారు. 1995 లో కంపూటర్ల గురించి ఎవరికి తెలియని రోజుల్లో పరిపాలనలో సాంకేతితను ప్రవేశపెట్టారు. 1999లో సాంకేతికత ఆధారంగా పాలన పటిష్టం చేసి విజన్ 2020 ద్వారా పేపర్ లెస్ విధానాన్ని తీసుకొచ్చి ఈ సేవ, ఏపీ ఆన్ లైన్, మీ సేవా వంటివి ప్రజల చేతిల్లోకి తెచ్చారు. రేషన్ కార్డు, పెన్షన్ అప్లికేషన్ ఇతర సేవలు ఈ సేవ, మీసేవ ద్వారా పొందామంటే అది చంద్రబాబు కృషి వల్లే. ఉమ్మడి ఏపీలో ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, విప్రోను తెచ్చి హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ విప్లవం తెచ్చారు. అమెరికాలో అత్యధిక ఆదాయం తెలుగువారు పొందుతున్నారంటే అది చంద్రబాబు తెచ్చిన టెక్నాలజీ వల్లే. చంద్రబాబు పాలనలో సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఏపీ డిజిటల్ పాలనలో ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా వినియోగించుకునే విధంగా పాలనలో టెక్నాలజీని తీసుకొచ్చారు. చంద్రబాబు సాంకేతిక పాలనలో నూతన శకం తెచ్చిన నాయకుడు నారా లోకేష్. ఐటీ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఆధునిక టెక్నాలజీ ద్వారా పాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. తండ్రి బాటలో తనయుడు నారా లోకేష్ ఆర్టీజీఎస్ ను ప్రారంభించారు. డిజిటల్ పాలనకు నాంది పలికి అన్ని శాఖల డేటాను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో పాలన పరమైన విధానాలు తెలుసుకున్నాం. ప్రభుత్వ విధానాలు, సమస్యల పరిష్కారం, సంక్షేమం అమలు వంటివి ఆర్టీజీఎస్ ద్వారా అమలు చేశాం. టెక్నాలజీలో ఏపీ ఒక గుర్తింపుగా నిలిచింది. నేడు జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగా చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచింది. ప్రపంచ స్థాయి ప్రముఖులు వచ్చి ఆర్టీజీఎస్ ను సందర్శించి ప్రసంసించారు. సింగపూర్ నుంచి ప్రభుత్వ ప్రతినిధులు వచ్చి ఆర్టీజీఎస్ సేవలను కొనియాడారు. చంద్రబాబు, లోకేష్ అందించిన డిజిటల్ విధానాన్ని గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఇంటింటికి ఇంటర్ నెట్ అందించాలని ఫైబర్ నెట్ ద్వారా రూ.149 కే నెట్ అందించాం. ఇంటర్ నెట్ ను ఆదునీకీకరిస్తూ స్కూల్, కాలేజీలు, గ్రామీణ సచివాలయాలు, వైద్య శాలలను టెక్నాలజీకి అనుసంధానం చేశాం. నేడు 1,200 పంచాయతీలకు డిజిటల్ సదుపాయం కల్పించాం. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రపంచంలోనే పేరుగాంచిన గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల ద్వారా క్లౌడ్ కంపూటరింగ్, ఏఐ వంటి నూతన విధానాలపై యువతకు శిక్షణ ఇస్తున్నాం. ఈ ప్రభుత్వం వచ్చాక పాలనలో పారదర్శకత, వేగం పెరిగింది. ప్రభుత్వ సేవలు ఫోన్‌లోనే అందేవిధంగా మన మిత్ర ద్వారా 161 సర్వీసులు అందదిస్తున్నామంటే అది నారా లోకేష్ ఆలోచనే. వాట్సాప్ ద్వారా హాయ్ అని టైప్ చేస్తే చాలు ప్రభుత్వ సేవలు అందే విధంగా మన మిత్ర ను తీసుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ ను తీసుకొచ్చే విధంగా చంద్రబాబు, నారా లోకేష్ పనిచేస్తున్నారు. 2014 - 19 లో విశాఖలో ఫిన్ టెక్ వ్యాలీ, మెడ్ టెక్ జోన్ తెచ్చిన చంద్రబాబు... నేడు అమరావతిలో డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో క్వాంటం వ్యాలీ కూడా అమరావతిలో స్థాపించబోతున్నారు. వచ్చే మూడు తరాల యువతకు భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతో క్వాంటం కంప్యూటరింగ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నారు. ఒక పాలకుడి సాంకేతిక దృక్పథానికి ఈ పాలనే నిదర్శనమని రాధాకృష్ణ అన్నారు.

## గంజాయి రహిత రాష్ట్రం సీఎం చంద్రబాబు ధ్యేయం

**- ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ**



కడప (చైతన్యరథం): గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మారిస్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గంజాయి రహితంగా రాష్ట్రాన్ని మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ అన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు మంగళవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోడిగుడ్ల కంటే ఎక్కువగా డ్రగ్స్ అమ్మారన్నారు. ప్రతి గల్లీలో విద్యార్థులకు మాదకద్రవ్యాలను అందుబాటులో ఉంచి వారిని చెడు వ్యాసనాలకు బానిసలు అయ్యే విధంగా చేశారు. గత ప్రభుత్వం మాదకద్రవ్యాలను అడ్డుగా పెట్టుకుని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంది. దీని దృష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరం చేసిన దగ్గర నుంచి ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాదకద్రవ్యాల నివారణకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్, ఈగల్ టీంలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటే వారికి మనమే, మన ఇంటి నుంచే వాటిపై అవగాహన కల్పించాలి. గత ప్రభుత్వ పాలనలో గంజాయి అనేది రాష్ట్రం అంతా విచ్చలవిడిగా కనిపించేది. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయిని అరికట్టేందుకు మంత్రులు లోకేష్, వంగలపూడి అనిత నిరంతరం కృషి చేస్తున్నారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తన మీద నమ్మకంతో ఎమ్మెల్సీ పదవీని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి గ్రీష్మ కృతజ్ఞతలు తెలిపారు.

## దార్శనికతలో చంద్రబాబుకు సాటిలేరు

**- రాబోయే అభివృద్ధిని మూడు దశాబ్దాలు ముందుగానే అంచనా వేసే విజనరీ**

**- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్**



కడప (చైతన్యరథం): రాబోయే రోజుల్లో అభివృద్ధి గురించి 30 ఏళ్ల ముందుగానే ఆలోచించే దార్శనికత సీఎం చంద్రబాబు సొంతమని బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. కడప మహానాడు తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఇప్పుడు కోరుతుందో.. ఏమి కావాలని అనుకుంటుందో.. ఏమి ఆలోచిస్తుందో.. ఎలా ముందుకు పోతుందో... 30 ఏళ్ల క్రితమే ఆలోచించడం అంటే సాధ్యమా.. అంటే సాధ్యమేనని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరూపించారన్నారు. 25–30 ఏళ్ల క్రితమే ఉమ్మడి రాష్ట్రంలో విజన్ - 2020 గురించి సీఎం చంద్రబాబు ఆలోచించారు. విజన్ –2020 అంటే అప్పట్లో ఎవరికి అర్థం కాలేదు. 25 ఏళ్లకు ముందే.. రాబోయే ఒక తరం ఎలా ఉంటుంది.. ఎలా ముందుకు పోతుంది.. అనే ఆలోచన సామర్థ్యం ఉన్న నాయకుడు చంద్రబాబు. అ విజన్ 2020తోనే నేడు హైదరాబాద్ అభివృద్ధిలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. ఆ విజన్ లో భాగంగానే డ్వాక్రా మహిళా విప్లవం, ఐటీ విప్లవం, విద్యా విప్లవం వచ్చాయి. విద్యా విప్లవం గురించి చెప్పలంటే 38,000 పాఠశాలలు ఏర్పాటు చేశారు. 2,32,000 ఉపాధ్యాయులను తీసుకున్నారు... 354 ఇంజినీరింగ్ కళాశాలు, 38 పాలిటెక్నిక్ కళాశాలలు, 14 బీఫార్మసీ కళాశాలు, 19 ఎంసీఏ కళాశాలలు, 97 ఎంబీసీ కళాశాలలు, 1000కిపై జూనియర్ కళాశాలలు తీసుకువచ్చారు. 1,11,00,000 మందితో పెద్ద డ్వాక్రా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇప్పుడు విజన్ –2047 ను తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యవంతంగా, సంపన్నమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలతో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని విజయ్ కుమార్ అన్నారు.

# మహిళలకు గౌరవం ఇచ్చిన పార్టీ టీడీపీ

**- వారి సాధికారతకు ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ కృషి**

**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న**



కడప (చైతన్యరథం): మహిళలకు గౌరవం, మహిళా సాధికారత టీడీపీ పాలనలోనే సాధ్యమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆమె మాట్లాడుతూ స్త్రీ శక్తి అనేది పదం కాదు.. టీడీపీకి స్త్రీల పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనం అన్నారు. యువనేత లోకేష్ ప్రతిపాదించిన 6 సూత్రాల్లో దీనిని చేర్చడంతో స్త్రీలకు కూడా పార్టీ ఇస్తున్న గౌవరం ఇక్కడే తెలిసిపోతోంది. నేను సాధారణ మధ్య తరగతి నుంచి వచ్చి ఈ రోజు ఈ స్థాయిలో ఉండి మాట్లాడుతున్నా అంటే అది టీడీపీ ఇచ్చి గౌరవం. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పార్టీకి రుణపడి ఉంటాను. గత వైసీపీ పాలనలో నడిరోడ్డుపై ఏ విధంగా సవితమ్మను అవమానించారో నేను చూశాను. అనితమ్మను ఏ విధంగా వేధించారో చూశా... బండారు శ్రావణిని వేధిస్తే నేను వెళ్లి ప్రతి టీవీ డిబెట్ లో తెలుగు మహిళల గురించి మాట్లాడాను. ఈ కడప గడ్డపై నిలబడి కలబడి పోరాడి గెలిచిన మా మాధవి అమ్మ గురించి మాట్లాడాను. అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒక మాట అన్నారు. అప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా నా తెలుగింటి ఆడపడుచులు అనే మాట అనలేదు. కానీ అన్న ఎన్టీఆర్ నా తెలుగింటి ఆడపడుచులు అంటూ ప్రసంగించి మనకు గౌవరం ఇచ్చారు. దుర్గ అనే కార్యకర్త ఎక్కడ ఏ విధమైన పార్టీ కార్యక్రమం జరిగిన స్కూటర్ వేసుకుని చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వస్తుంది. అలాంటి మహిళలకు, కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్న పార్టీ టీడీపీ. మనసా, వాచా, కర్మనా అని మహిళలకు గౌరవం ఇచ్చిన పార్టీ టీడీపీ. అన్న నందమూరి తారక రామారావుస్త్రీ శక్తికి ఒక పునాది వేశారు. నేడు మహిళలను ముందుంచి పార్టీని నడిపించేలా యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్నారు. మహిళా సాధికారతను చేసి చూపించిన పార్టీ టీడీపీ.. చేయబోతున్న పార్టీ కూడా టీడీపీనే. ఉమ్మడి ఏపీలో టీడీపీ ద్వారా అనేక అవకాశాలు మహిళలు పొందారు. టీడీపీ తెలంగాణ విభాగం మహిళలకు అవకాశాలు కల్పించాలని చంద్రబాబుని కోరుతున్నాం. తెలంగాణలో ఉన్న ప్రతి తెలుగు మహిళలు గుండెనిండా టీడీపీని పెట్టుకొని పార్టీ కోసం ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణలో కూడా మహిళా కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని జ్యోత్స్న కోరారు.

# రైతులకు అండగా సీఎం చంద్రబాబు

## - మహానాడులో మాజీ మంత్రి దేవినేని ఉమా

కడప (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో రైతు పోరుబాటలో భాగంగా 3,280 కి.మీ. పాదయాత్ర చేసి రైతులకు గిట్టుబాటు ధర, రైతుల సమస్యలకు పరిష్కారం కోసం చంద్రబాబు పోరాడారన్నారు. విభజిత ఆంధ్రలో 2014 లో మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల పాటు వ్యవసాయం, సాగునీటి రంగం రెండు కళ్లుగా చంద్రబాబు పనిచేశారు. ఇరిగేషన్‌లో రూ.72 వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు సకాలంలో నీరు ఇస్తే పంటలు పండుతాయని నీటి పారుదల ప్రాజెక్టులను పరుగులు తీయించారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో గండికోటలో 15, నుంచి 20 టీఎంసీల నీరు ఉంటే ఒక్కఎకరాకు నీరు ఇవ్వలేదు. నేడు రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి ఉందా? మిర్చి రైతులకు ఇబ్బంది వస్తే కేంద్ర



వ్యవసాయ శాఖ మంత్రితో చంద్రబాబు భేటీ అయి వారికి మేలు జరిగేలా చర్చించి గిట్టుబాటు ధర కల్పించారు. నేడు పొగాకు పంటకు ధర లేకపోతే వెంటనే సమీక్షించి పొగాకు రైతులకు న్యాయం చేశారు. రైతుకు వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగిపోయాయి. ఖర్చులు తగ్గించేందుకు డ్రోన్ టెక్నాలజీ, ఏఐ ద్వారా ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. బిల్ గేట్స్‌తో కలిసి చంద్రబాబు వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తేబోతున్నారు. యువ నాయకుడు నారా లోకేష్ 3,132 కి.మీ. యువగళం పాదయాత్ర చేసి రాయలసీమ డిక్లరేషన్‌ను ఈ గడ్డపైనే ప్రకటించారు. ప్రతి ఎకరాకు నీరు ఇస్తాం, రాయలసీమను హార్టీ కల్చర్ గా అభివృద్ధి చేస్తామని ప్రకటించి చేసి చూపిస్తున్నారు. నేడు హార్టికల్చర్ లో అనంతపురం ముందుదంటే అది చంద్రబాబు, నారా లోకేష్ కృషి వల్లనే. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా చంద్రబాబు మార్కెట్ ఇంటిలిజెన్స్, మార్కెట్ నెట్ వర్క్, వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లు, పరపతి సంఘాలను డిజిటలైజేషన్ చేసి రైతాంగానికి ఎంతో మేలు చేశారన్నారు. పామాయిల్, కోకో, మొక్కజొన్న, మిర్చి, పత్తి రైతులకు ఏ కష్టం వచ్చినా చంద్రబాబు స్పందించారు. రైతు బజార్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు.. రైతు బిడ్డగా రైతు కష్టం ఏంటో చూస్తూ చంద్రబాబు పెరిగారు. పార్టీలో మూడు దశాబ్దాలుగా 30 ఏళ్లు కార్యకర్తగా, 20 ఏళ్లు శాసనసభ్యుడిగా, ఐదేళ్ల మంత్రిగా పనిచేసి చూశాను. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ఆంధ్రభవన్‌లో నిరవధిక దీక్ష చేస్తున్నప్పుడు ఎన్నో అవమానాలు పడ్డాం. లాఠీ దెబ్బలు తిన్నాం. నారా లోకేష్ కూడా ఆ కష్టాలు చూశారు . కాలికి దెబ్బ తగిలిన రక్తం వచ్చినా రైతు కోసం చంద్రబాబు పనిచేశారు. జగన్ రెడ్డి చేసిన విధ్వంసాన్ని సరిదిద్ది రైతుకు కష్టం లేకుండా చంద్రబాబు చర్యలు తీసుకుంటారు. పోలవరం-బనకచర్లను పూర్తి చేసి రాయలసీమకు నీరందిస్తారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను, ముచ్చుమర్రి ద్వారా రాయలసీమను ఎలా బతికించారో, పోలవరం పూర్తి చేసి బనకచర్లకు గోదావరి జలాలను తీసుకువెళ్లి రాష్ట్రమంతా సాగునీరు అందించేలా కృషి చేస్తున్న చంద్రబాబుకి దేవినేని ఉమా ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్యవైశ్యులకు అండగా టీడీపీ

## - ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్



కడప (చైతన్యరథం): ఆర్యవైశ్యులకు అండగా నిలిచింది టీడీపీ మాత్రమేనని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనన్నారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా అణగదొక్కి వ్యాపారస్తుల నుంచి ట్యాక్సుల రూపంలో దోచుకుని హింసించిన ఘనుడు జగన్ రెడ్డి. బయటకు వచ్చి మాట్లాడాలన్నా కొట్టించిన ఘనత వైసీపీది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీ వాసవీ కన్యకపరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. ఆర్యవైశ్యులకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమే. టీడీపీ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం. అమరావతిలో 53 అడుగుల పొట్టిశ్రీ రాములు విగ్రహం ఏర్పాటు చేయనుంది. ఆర్యవైశ్యులకు అండగా నిలిచి వారిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

# సాలూరు క్యాడర్‌కు భరోసా ఇచ్చిన లోకేష్ శంఖారావం

## - మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్

కడప (చైతన్యరథం): సాలూరు నియోజకవర్గ క్యాడర్‌కు యువనేత నారా లోకేష్ నిర్వహించిన శంఖారావం సభ ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చి నియోజకవర్గంలో పార్టీని విజయపథంలో నడిపించిందని మన్యం జిల్లా సాలూరు మండల టీడీపీ అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి మహానాడుకు వచ్చిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలిపారు. తెలుగుదేశం ఎప్పుడు గెలవదని భావించే నియోజకవర్గం సాలూరు. గిరిజనులు, షెడ్యూల్ కులాలు ఉన్న నియోజకవర్గంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జ్‌ల వ్యవస్థను పటిష్టం చేసి గుమ్మడి సంధ్యారాణి సలహాలు సూచనలు మేరకు 2024 ఎన్నికల్లో ఎన్నాడు లేని విధంగా 15వేల మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాం. సాలూరు నియోజకవర్గంలో క్యాడర్ అయోమయంలో ఉన్నప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 15000 మంది కార్యకర్తలతో శంఖారావం మీటింగ్ పెట్టి నేనున్నానని భరోసా ఇచ్చారు. టీడీపీ క్యాడర్ ను ఉత్తేజపరిచి.. భారీ మెజార్టీ తీసుకురావాలంటూ నారా లోకేష్ ముందుండి నడిపించారు. రాష్ట్రాన్ని పట్టి పీడించిన వైసీపీ ప్రభుత్వం హయాంలో సాలూరు నియోజకవర్గం నుంచి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గాన్ని రాజన్న దొర సర్వనాశనం చేశాడు. రాజన్న దొర గిరిజనులకు మాయ మాటలు చెప్పి అభివృద్ధి కార్యక్రమాలను సర్వనాశనం చేశాడు. గిరిజనులకు సంబంధించిన 33 స్కీమ్ లను వైసీపీ నిర్వీర్యం చేసింది. నాలుగు మండలాల్లో జరిగిన వైసీపీ అరాచకాలను సంధ్యారాణి ద్వారా ప్రజలకు వివరించాం. బూత్ ఏజెంట్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలను ఉత్తేజపరిచాం. చంద్రన్న బీమా పేరుతో అనేక కార్యక్రమాలు చేశాం. రాష్ట్రంలో ఉద్యోగాలు రావాలన్నా, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా, రహదారులు బాగుపడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలి. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండాలని వేణుగోపాల్ అన్నారు.

# గంజాయి నిర్మూలనకు యువగళంలోనే లోకేష్ సంకల్పం

## - శ్రీకాళహస్తి సోషల్ మీడియా యాక్టివిస్ట్ శశి

కడప (చైతన్యరథం): యువగళం పాదయాత్రలోనే రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు యువనేత నారా లోకేష్ సంకల్పం తీసుకున్నారని శ్రీకాళహస్తికి చెందిన టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ శశి అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ కడప అంతా పసుపుతో నిండిపోయిందన్నారు. కడపను దేవుడి గడపగా చెప్పుకుంటాం... అలాంటి గడప నేడు పసుపు మయంగా మారింది. 2019కి ముందు డ్రగ్స్ అంటే ఇంటర్నేషనల్ మాఫియా అంటూ సినిమాల్లో చూసేవాళ్లం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మన జిల్లాలు దాటి.. నియోజకవర్గాలు దాటి... మన ఇంటి గడప వరకు వచ్చింది. ఎంతో మంది విద్యార్థులు గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకున్నారు. గంజాయికి అలవాటు పడితే వారు విచక్షణను కోల్పోయి... దొంగతనాలు, దోపిడీలు, మహిళలపై అత్యాచారాలు, అప్పులు చేసి బెట్టింగ్ యాప్‌లకు బానిసలుగా మారి ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరుతున్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మొదలు పెట్టిన తరుణంలో చంద్రగిరి నియోజకవర్గంలోని ఓ మహిళ డైరెక్టుగా చెప్పలేక పక్కకు వచ్చి తన ఇంటి ఆడబిడ్డపై జరిగిన అఘాయిత్యాన్ని వివరిస్తే ఆయన కళ్లల్లో కన్నీరు తిరిగాయి. ఆ రోజే నారా లోకేష్ రాయలసీమలో డ్రగ్స్ వద్దు బ్రో.. గంజాయి వద్దు బ్రో అంటూ పిలుపునిచ్చారు. తరువాత ఎంతో మంది తల్లిదండ్రులు నారా లోకేష్ వద్ద మొరపెట్టుకుంటే.. వారి పిల్లలను రీహాబిలిటేషన్ సెంటర్లలో చేర్చి వారిలో మార్పునకు కృషి చేశారు. ప్రభుత్వం ఏర్పాడిన వారం రోజుల్లోనే ఎక్కడెక్కడ డ్రగ్స్ అందుబాటులో ఉన్నాయో... ఆ ప్రాంతాల్లో ఉక్కుపాదం మోపి డ్రగ్స్ అనే మాట రాకుండా చేశారు. గత ప్రభుత్వ హయాంలో 11 వేల ఎకరాల్లో గంజాయి పండిస్తే... మన ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ గిరిజనులకు అవగా హన కల్పించి అక్కడ అరకు కాఫీని పండించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈగల్ టీంను ఏర్పాటు చేసి ప్రతి పాఠశాల పరిస రాల్లో, ప్రతి విద్యార్థిపై డేగ కళ్లతో కాపలా కాస్తున్నారు. యువగళంలో 20 లక్షల ఉద్యోగు లు కల్పిస్తామని హామీ ఇచ్చిన లోకేష్.. అధికా రంలోకి వచ్చిన దగ్గర నుంచి అనేక పెట్టు బడులు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ కల్ప నకు నిరంతరం కృషి చేస్తున్నారని శశి అన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

## - జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్



కడప (చైతన్యరథం): గిరిజనుల అభివృద్ధికి గతంలో సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేశారని, ఇప్పుడూ చేస్తున్నారని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ అన్నారు. కడప మహానాడు తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు గిరిజనుల అభివృద్ధి దిశగా ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన 16 పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు. గిరిజన ప్రాంతాల ఖనిజ సంపదను జగన్ రెడ్డి ముఠా దోచుకుంది. చంద్రబాబు తిరిగి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.8000 కోట్ల నిధులు కేటాయించారు. రూ.1000 కోట్లతో మారుమూల ప్రాంతాల్లో రోడ్లు వేశారు. భూమి రక్షణ చట్టంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తే... స్వయంగా సీఎం చంద్రబాబే ప్రెస్ మీట్ పెట్టి తిప్పికొట్టారని శ్రావణ్ అన్నారు.

# మైనారిటీలకు అండగా టీడీపీ

## - గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్




కడప (చైతన్యరథం): మైనారిటీ అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ సోషలిజం కాదు.. కమ్యూనిజం కాదు.. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం హ్యూమనిజం అని అన్న ఎన్టీఆర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ముస్లిం, మైనార్టీలను కంటి రెప్పలా కాపాడుకుంటామని చెప్పిన నాయకుడు మంత్రి నారా లోకేష్. మైనార్టీల కోసం నిలబడి, మైనార్టీ జీవితాల్లో వెలుగు నింపేందుకు, మైనార్టీ విద్యార్థులు విద్యకు దూరం కాకుడదు అని అండగా నిలిచిన నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. 23 జిల్లాల్లో ముస్లిం గురుకులాల్లో ఉన్నత విద్య అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ లో 18 అంతస్తుల్లో హజ్ హౌస్ నిర్మించిన ఘనత చంద్రబాబుదే. 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత విజయవాడలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన హజ్ హౌస్ నిర్మాణాన్ని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి చేయకుండా నిర్వీర్యం చేశారని నసీర్ విమర్శించారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్‌తో సీఎం చంద్రబాబు సాయం

**- నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి**

**- మహానాడులో బ్రాహ్మణ సాధికార సమితి ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్**



కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు పాలనలో బ్రాహ్మణుల కోసం పలు పథకాలు అమలు చేస్తే గత వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పాలనలో భక్తులను దేవుళ్లకు దూరం చేశారన్నారు. తిరుమల తలనీలాలను కూడా వైసీపీ ప్రభుత్వం అమ్ముకుంది. తిరుమల ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని ఉపయోగించారు. 2014-19లో సీఎం చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 1,63,000 కుటుంబాలకు సాయం చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసింది లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేద విద్యార్థులకు రూ.3000 నిరుద్యోగ భృతి అందజేశారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన దాడులు, కబ్జాలపై చర్యలు తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బుచ్చి రాంప్రసాద్ స్పష్టం చేశారు.

## చంద్రబాబుపై కాపులకు నమ్మకం

**- డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ**



కడప (చైతన్యరథం): కాపులకు సీఎం చంద్రబాబు తొలినుంచీ అండగా ఉన్నారని తూర్పుగోదావరి డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ కాపులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారు అంటే ఒక నమ్మకం అన్నారు. 2014-19 మధ్య కాలంలో కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు నిధులు కేటాయించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఉపాధి కల్పించడం కోసం కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం చేశారు. కాపుల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం కాపు భవన్ లను తీసుకువస్తే... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నిలిపివేశాడు, కాపులకు అండగా నిలిచిన నాయకుడు మరో నాయకుడు మంత్రి నారా లోకేష్. కూటమి ప్రభుత్వ హయాంలో త్వరలోనే విదేశీ విద్య పథకాన్ని ప్రారంభించనున్నారని బాలాజీ తెలిపారు.

## క్రైస్తవులకు అండగా చంద్రబాబు

**- టీడీపీ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ మద్దిరాల మ్యానీ**



కడప (చైతన్యరథం): క్రైస్తవులకు అండగా సీఎం చంద్రబాబు ఉన్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దిరాల మ్యానీ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. క్రైస్తవ సంక్షేమానికి అండగా నిలిచిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. క్రైస్తవులను ఓటు బ్యాంకు గానే చూసి క్రైస్తవ సమాజానికి జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడు. క్రైస్తవ సమాజానికి నిర్వీర్యం చేయటమే లక్ష్యంగా పెట్టుకుని జగన్ రెడ్డి ఐదేళ్లు పాలన సాగించారు. చర్చి నిర్మాణానికి రూ.3,00,000 నుంచి కోటి రూపాయల వరకు నిధులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుంది. పాస్టర్లలకు గౌరవ వేతనాన్ని విడుదల చేయాలని విన్నవిస్తే అధికారంలోకి రాగానే చంద్రబాబు నిధులు మంజూరు చేశారని మ్యానీ అన్నారు.

## ఉద్యోగాలపై మాట నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్

**- మైనార్టీ సెల్ నేత ఖాదర్ భాషా**

కడప (చైతన్యరథం): యువతకు ఉద్యోగాల కల్పనలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాదర్ బాషా అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేపట్టిన్నప్పుడు నారా లోకేష్ ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. అందులో భాగంగా 6లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారు. జగన్ రెడ్డి హయాంలో యువతకు గంజాయి, డ్రగ్స్ అలవాటు చేశారు. లోకేష్ యువతకు ఉపాధి అవకాలు కల్పిస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. మైనార్టీల కోసం రంజాన్ తోఫా,, విదేశి విద్య వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. మహానాడు కోసం నెల రోజుల ముందు నుంచే పనిచేస్తున్నామని తెలిపారు.

# దళిత బాంధవ పార్టీ టీడీపీ

- **వారి అభివృద్ధికి అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు విశేష కృషి**
- **దళితవాడల్లో సీసీ రోడ్డు లోకేష్ చలవే**
- **మహానాడులో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి**



కడప (చైతన్యరథం): దళితుల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయని అనంతపురం జిల్లా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆమె మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ దళితుల బాంధవుడుగా నిలిచారన్నారు. దళితుల అభివృద్ధికి 27 పథకాలను ప్రవేశపెట్టి దేశంలో ఎక్కడలేని విధంగా చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. ప్రతి దళిత వాడలో సిమెంట్ రోడ్డు వేసి.. మంచి నీటి వసతులు కల్పించిన నాయకుడు యువనేత, మంత్రి నారా లోకేష్. భూమిలేని నిరుపేదలైన దళితులకు భూమి కొనుగోలు చేసి రైతులుగా మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. సామాజిక న్యాయం కల్పించాలని.. అణగారిన వర్గాల పిల్లలు విద్యను అభ్యసించేలా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నాడు అన్న ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అచరణలో పెట్టి చూపించారు. దళిత వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మునుపెన్నడూ లేని విధంగా చంద్రన్న పాలనలో రూ.40,000 కోట్ల సబ్ ప్లాన్ నిధులు వ్యయం చేశారు. ఎస్సీలకు అనేక అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు చేపట్టారు. అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి, 42 సిఫారసులు అమలు చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అన్నింటిని నిర్వీర్యం చేశారు. దళితుల కోసం అమలు చేసిన 27 పథకాలను రద్దు చేశారు.. రూ.28,000 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. వైసీపీ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయినట్లు రాజ్యసభలో కేంద్రం వెల్లడించిందని శ్రావణి అన్నారు.

# కేఎస్ఎస్ వ్యవస్థతో ఎంతో మేలు

**- మహానాడులో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పిచ్చేటి వెంకటనర్సింహ**

కడప (చైతన్యరథం): పార్టీలో పై నుండి కింది స్థాయి వరకు అన్ని నిర్ణయాలు సక్రమంగా అమలయ్యేందుకు కేఎస్ఎస్ వ్యవస్థ ఎంతగానో ఉపకరిస్తోందని పశ్చిమ గోదావరికి క్లస్టర్ ఇన్‌ఛార్జి పిచ్చేటి వెంకటనర్సింహ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ మహానాడు పండుగకు విచ్చేసిన తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నమస్కారాలు తెలియజేశారు. నేను పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో క్లస్టర్ ఇంఛార్జ్‌గా, అలాగే రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఉన్నాను. నా క్లస్టర్ లో ఐదు యూనిట్ లు, 16 వార్డులు, 26 బూత్ లు ఉన్నాయి. పై నుండి కింది స్థాయి వరకు నిర్ణయాలు సక్రమంగా అమలు అయ్యేందుకు మనం తీసుకు వచ్చిన కేఎస్ఎస్ వ్యవస్థ ఎంతగానో ఉపకరిస్తోంది. 2019 - 2024 మధ్య గత పాలనలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఈ కేఎస్ఎస్ లో ఐటీడీపీ ద్వారా ట్రైనింగ్ ఇప్పించి పార్టీ నిర్ణయాలను క్రింది స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వ అరాచకాలను తిప్పికొట్టడంలో, ఈ క్లస్టర్ విధానాన్ని అమలు చేయడంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో మా నియోజకవర్గం విజయవంతం అయ్యింది. ఏదైనా ఒక సమాచారం అతి తక్కువ సమయంలో కింది స్థాయి వరకు చేరాలంటే సంవత్సరాలు పడుతుంది.. కాని కేవలం నాలుగు గంటల్లో అందరికి సమాచారం అందించేలా కేఎస్ఎస్ చాలా ఉపయోగపడుంది. నాడు మన అధినేత చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేస్తే... ఈ కేఎస్ఎస్ విధానం ద్వారా యువతను చైతన్య పరుస్తూ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక కరపత్రాలు పంపిణీ చేశాం. పచ్చని పశ్చిమ గోదావరి జిల్లాలో మన యువనేతపై జరిగిన దాడిని ఖండిస్తూ.. ప్రతిఒక్కరికి తెలియజేసేలా ప్రత్యేక పాంప్లేట్ ను రూపొందించి కిందిస్థాయి వరకు పంపిణీ చేశాం. గత ప్రభుత్వంలో బీసీలను, పేదలను ఏవిధంగా అణగదొక్కారో.. ప్రజలకు అర్థమైయ్యేలా యువనేత నారాలోకేష్ ఆధ్వర్యంలో కేఎస్ఎస్‌ల ద్వారా ప్రజలకు తెలియజేశాం. మళ్లీ భూతం అధికారంలోకి రాకుండా ఉండాలన్నా, మన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలన్నా, మన పిల్లలు విద్యా ఉద్యోగాలతో చక్కగా ఉండాలన్నా, మన రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలన్నా పార్టీ కార్యకర్తలు, నేతలు ఏ మాత్రం అలసత్వం వహించకుండా నిరంతరం ప్రజల్లో ఉండి వారి మేలు కోసం పనిచేయాలన్నారు.

## టీడీపీలోనే కార్యకర్తలకు గుర్తింపు

**- తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి**

కడప (చైతన్యరథం): టీడీపీ లోనే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలంలో 33 యూనిట్లు, 5 క్లస్టర్లు, 191 బూత్‌లు ఉన్నాయన్నారు. నాకు 24 ఏండ్ల నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశం జెండాను వదలిపెట్టలేదు. కార్యకర్తకు సరైన గుర్తింపు తెలుగుదేశం పార్టీలోనే ఉంది. కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ కంచుకోటలో సున్న ఓట్ల నుంచి మా పంచాయతీలో ఈరోజు 500 మెజార్టీ తెప్పించాం. వైసీపీ బలమైన సామాజిక వర్గం ఉన్న ప్రాంతాల్లో కూడా తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తెప్పించా. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ లేని కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారు. నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ కార్యకర్తలు పార్టీకి శాశ్వతం. మహానాడు రావడానికి డబ్బులేకుంటే.. భార్య పుస్తెలు తాకట్టు పెట్టి వస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రెండు వేల మందికి పైగా పిల్లల్ని చదివిస్తున్నాం. కార్యకర్తల సంక్షేమం కోరుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి మాఫియా, దుర్మార్గాలకు అంతేలేదు. నందమూరి తారక రామారావు కార్యకర్తకు గుర్తింపు ఇస్తే.. నారా చంద్రబాబు నాయుడు మా నాయకుడు అనేలా చేస్తే.. నారా లోకేష్ ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసుకునేలా చేశారు. చెవిరెడ్డి సొంత గ్రామంలో కూడా సగనికి సగం ఓట్లు తెచ్చాం. చంద్రగిరి నియోజకవర్గం చెవిరెడ్డి కంచుకోట అంటుంటారు. అలాంటి కంచుకోటలో లోకేష్ యువగళం బహిరంగ సభకు వేలసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు జనం వచ్చారు. పులివర్తి నాని, సుధారెడ్డి ఆధ్వర్యంలో దొంగ ఓట్లను సాధ్యమైనంత వరకు తొలగించాం. లోకేష్‌కి పార్టీ బాధ్యతలు అప్పగించాలని సంపూర్ణంగా కొరుకుంటున్నానని ఈశ్వర్‌రెడ్డి అన్నారు.

## కార్యకర్తలకు అండగా టీడీపీ

**- మచిలీపట్నం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్**

కడప (చైతన్యరథం): కార్యకర్తలకు ఇబ్బంది వస్తే టీడీపీలో నాయకులు ఆదుకుంటారని మచిలీపట్నం నియోజకర్గంలో మండల టీడీపీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. కడప మహానాడులో తొలిరోజు మంగళవారం ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో 1982 నుంచి కార్యకర్తగా అనేక పదవులు చేపడుతూ.. 18 సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా కొనసాగుతున్నానన్నారు. ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉంది. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కార్యకర్తకు గుర్తింపు ఇస్తుంది తెలుగుదేశం పార్టీ. కార్యకర్తలు కష్టాల్లో ఉంటే ఆదుకునేది తెలుగుదేశం పార్టీ. జగన్ మోహన్ రెడ్డి మీద, పేర్ని నాని మీద విమర్శలు చేసినందుకు నాపై కేసుపెట్టి జైలుకు పంపించారు. నన్ను ఆదుకుని బెయిల్ వచ్చేలా కొల్లు రవీంద్ర కృషి చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా కార్యకర్తలను ఆదుకుంటున్నారు. ఎన్టీఆర్ స్కూల్ ద్వారా కార్యకర్తల పిల్లల్ని చదివిస్తున్నారు. కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న మచిలీపట్నం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కొల్లు రవీంద్రకి అండగా ఉండి గెలిపించారని ఆయన అన్నారు.

# విజయనగరంలో యోగా స్ట్రీట్

● యోగాతో ఆరోగ్యం : కమిషనర్



విజయనగరం (చైతన్యరథం): ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యానికి రాచబాట వేయవచ్చునని, శరీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యాన్నీ పెంపొందించుకోవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యోగా స్ట్రీట్ నిర్వహించారు. పైడిమాంబ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అనేక మంది స్వచ్ఛందంగా హాజరయ్యారు. అనంతరం కోట వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ, భారతీయ సాంస్కృతిలో ఓ సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థల్లో యోగా ఒకటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని యోగా ఆవశ్యకతను పరిపూర్ణంగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు జీవనరాణి, ఆయుష్ అధికారి డాక్టరు ఆనందరావు, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వరరావు, సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ఈఈ టి.రాయల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన శ్రేణులు



విశాఖపట్నం (చైతన్యరథం): కడపలో మంగళవారం నుంచి జరుగుతున్న మహానాడులో పాల్గొనేందుకు నగరం నుంచి తెలుగుదేశంపార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం నుంచి 50 వాహనాలలో (బస్సులు, కార్లు, మినీ బస్సులు అన్నీ కలిపి) నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి బయలుదేరిన బస్సులకు ఎంపీ ఎం.శ్రీభరత్ జెండా ఊపారు. పార్లమెంటు నియోజకవర్గం నుంచి రెండు వేల మంది వరకూ వెళుతున్నామని అధ్యక్షుడు గండి బాబ్జీ తెలిపారు. కడపలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వసతి కల్పించారని వివరించారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు కడప, పరిసర పట్టణాలు, తిరుపతిలో వసతి గృహాలు బుక్ చేసుకున్నారని తెలిపారు.

# గోదావరిలో ముగ్గురు యువకులు గల్లంతు



అల్లవరం: జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తూర్పుగోదావరి జిల్లాలోని పి.గన్నవరం మండలం ఆచంట మండలం రావి లంక వద్ద వశిష్ఠ గోదావరిలో నాగుల్లంక గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. మంగళవారం ఐదుగురు యువకులు గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ముగ్గురు గోదావరి నీటిలో మునిగి పోయినట్లు చెబుతున్నారు. వారి బట్టలు సెల్ ఫోన్లు గోదావరి వద్ద గుర్తించారు. వారితో పాటు వెళ్లిన ఇరువురు తిరిగి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. మునిగిపోయిన వారిలో సానబోయిన సూర్యతేజ, నీతి పూడి పవన్ కుమార్, కేతా ప్రవీణ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కడపకు కదిలిన సిక్కోలు పసుపుదండు

శ్రీకాకుళం (చైతన్యరథం): సిక్కోలు పసుపుదండు కదిలింది. కడపలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు జరగనున్న మహానాడు కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల నుంచి టీడీపీ సైన్యం ప్రత్యేక వాహనాల్లో బయల్దేరి వెళ్లింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో కూడా కూటమి విజయం సాధించింది. దీంతో అన్ని నియోజకవర్గాలకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, పార్టీ అనుబంధవర్గ నాయకులు మహానాడులో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో కడపకు తరలివెళ్లారు.

# వైసీపీ పాలనలో సాగునీటి రంగం పూర్తిగా అస్తవ్యస్తం

- గత ఐదేళ్లలో ఎన్నడూ లేని సంక్షోభాన్ని చూశాం
- ఎత్తిన జెండా దించకుండా పోరాటం చేశారే తప్పా వెనుకడుగు వేయలేదు
- గత ఐదేళ్లు రైతులకు గిట్టుబాటు ధరలేక రైతులు ఇబ్బందులుపడ్డారు
- కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధే పార్టీ లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు





టెక్కలి / కడప (చైతన్యరథం): 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా గత ఐదేళ్ల అనేక సంక్షోభాలను ఎదుర్కొన్నామని, కానీ కార్యకర్తలు ఎక్కడ అదరలేదు బెదరలేదు. జెండా మోసిన కార్యకర్తలు త్యాగఫలమే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు. కడపలో జరుగుతున్న మూడు రోజులు పసుపు పండగ అట్టాహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... ప్రజల జీవితాల్లో ఇంత ప్రభావితం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గడిచిన ఐదేళ్లు కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గత ప్రభుత్వం నిర్వీర్యం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం రైతుల కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. ప్రభుత్వం ఐదేళ్లలో సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం వ్యవసాయశాఖను అటకపై పెట్టింది తప్పా రైతు సంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం గత ప్రభుత్వం హయాంలో ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టలేదు, యంత్రాలు కూడా పంపిణీ చేయని అసమర్ధపాలన ఐదేళ్లు రాష్ట్రంలో సాగిందని అన్నారు. వ్యవసాయాన్ని పూర్తిగా పట్టించుకోలేదని, సాగునీటి రంగాన్ని గాలికొదిలేసిందని ఆరోపించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకునే దాఖలాలు లేవని, తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం బకాయి పడ్డ ధాన్యం డబ్బులు కూటమి ప్రభుత్వం రూ.1600 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించిందన్నారు. రైతులను గత ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమర్ధ నాయకత్వంతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు.

**కార్యకర్తల వెన్నంటే పార్టీ**

కార్యకర్తల వెన్నంటే పార్టీ అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, నారా లోకేష్ సారథ్యంలో జెండా మోసిన కార్యకర్తలకు, నాయకుల అభ్యున్నతికి తోడ్పాటునివ్వడం జరుగుతుందన్నారు. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైందని మరో మారు గుర్తుచేశారు.

**గడిచిన ఐదేళ్లు అనేక విధ్వంసాలు చూసాం**

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఆరోపించారు, కార్యకర్తలు బయటకు రావాలంటే భయం, ఎప్పుడు ఏ కేసులు పెడతారేమో అని, కానీ ఏ ఒక్క కార్యకర్త నాయకులు చెక్కుచెదరకుండా అధైర్య పడకుండా ధైర్యంగా ఉండి పోరాటం చేశారు, కూమిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. నారా చంద్రబాబునాయుడు ముందుచూపుతో రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరి పంట ఒక్కటే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు పండించేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రైతు అభ్యున్నతి సంక్షేమ ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలో అనేక నూతన సంస్కరణలు తీసుకు వస్తున్నారని విషయాన్ని గుర్తు చేశారు.

# గోదావరిలో గల్లంతైన 8 మందిలో ఆరుగురి మృతదేహాలు లభ్యం

● మరో ఇద్దరి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు



ముమ్మిడివరం (చైతన్యరథం): గోదావరిలో గల్లంతైన 8 మందిలో ఆరుగురు మృతదేహాలు లభ్యం అయ్యాయి. మిగతా ఇద్దరి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు గాలిస్తున్నారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కామినిలంకలో సోమవారం సాయంత్రం గోదావరిలో 8 మంది గల్లంతు అయ్యారు. స్నేహితుడిని శుభకార్యానికి వచ్చి వారంతా గోదావరిలో ఈతకు దిగారు. తొలుత ప్రమాదవశాత్తూ ఇద్దరు యువకులు కొట్టుకుపోతుంటే మరో ముగ్గురు కాపాడేందుకు ప్రయత్నించారు. వాళ్లూ కొట్టుకుపోతుండగా.. మరో ఇద్దరు.. తర్వాత ఇంకొకరు రక్షించడానికి వెళ్లారు. ఇలా ఎనిమిది మంది నదిలో గల్లంతయ్యారు. గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలను రప్పించి ఏర్పాట్లు చేశారు. చీకటి పడటంతో గాలింపు కష్టతరంగా మారింది.

# 31న ముమ్మిడివరంలో సీఎం పర్యటన... ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



ముమ్మిడివరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 31న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం, పలు శంకుస్థాపనలు చేయనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ బి.కృష్ణారావు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ సమీక్షించారు. ముమ్మిడివరం మండలం సీహెచ్.గున్నేపల్లిలోని ఓఎన్జీసీ స్థలాన్ని ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం హెలిప్యాడ్ ఏర్పాటుకు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాకు వివరాలు వివరించారు. 31న ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలతో పాటు పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నట్లు పరిశీలించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లా స్థాయిలో ప్రారంభించే పీ4 కార్యక్రమ సభ, బహిరంగ వేదిక ఏర్పాట్లను అధికారుల బృందం పరిశీలించింది. చెయ్యేరు సభావేదిక సమీపంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.9లక్షల 80వేలతో చేస్తున్న పూడికతీత, చెరువు అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. చెరువు పూడికతీత, అభివృద్ధి పనులను సీఎం నిశితంగా పరిశీలించనున్నట్లు కలెక్టర్ వివరించారు. చెయ్యేరు గ్రామ అభివృద్ధి, గ్రామంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలుతీరు, భౌగోళిక విస్తీర్ణం, జనాభా తదితర వివరాలను సేకరించి సిద్ధంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిణి శాంతలక్ష్మిని ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.

# కడపకు భారీగా తరలి వెళ్లిన శ్రేణులు

- మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల నుంచి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరిన కార్యకర్తలు



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): కడపలో మంగళ, బుధ, గురువారాల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సారథ్యంలో భారీగా శ్రేణులు తరలివెళ్లాయి. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో టీడీపీ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన మహానాడు కాన్వాయ్‌కు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ జెండా ఊపి సాగనంపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తూ టీడీపీ ఏర్పడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ఎన్టీఆర్ అధికారంలోకి రావటం చారిత్రక విశేషమన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌లు పార్టీని సమర్ధవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు జంపాల సీతారామయ్య, బొమ్మసాని సుబ్బారావు, కె.విజయ్‌బాబు, నేతలు చెన్నుబోయిన చిట్టిబాబు, రామినేని రాజశేఖర్ (రాజ), ఉయ్యూరు వెంకట నరసింహారావు, ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఈమని మురళీ, సుకవాసి శ్రీహరి, మన్నం వెంకటచౌదరి పాల్గొన్నారు.

# మహానాడు పండుగలో పాల్గొన్న ప్రత్తిపాటి

- తొలిరోజు మహానాడు ఆసాంతం అద్భుతంగా జరిగింది



కడప / చిలకలూరిపేట (చైతన్యరథం): “కడపలో మొదలైన తెలుగుదేశం మహానాడు పండుగలో పాల్గొనడం ఎనలేని సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చింది. తొలిరోజు మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నరసరావుపేట పార్లమెంట్ స్టాల్ వద్ద ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించిన అనంతరం పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. వేదికపై నుంచి అధినేత చంద్రబాబునాయుడు చేసిన ప్రసంగం పార్టీ శ్రేణుల్ని ఉర్రూతలూగించింది. 43 ఏళ్ల పార్టీ ప్రస్థానంలోని ముఖ్య ఘట్టాలను, ఎదుర్కొన్న సంక్షోభాలు.. సవాళ్లు, కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు వివరించిన తీరు పార్టీ కార్యకర్తల్ని అమితంగా ఆకట్టుకోవడమే గాక, ఆలోచింపచేసింది. అధినేత ప్రసంగం కొనసాగినంతసేపు పసుపు సైనికులు ఈలలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తంచేస్తూనే ఉన్నారు. కీలక నాయకులు, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధుల్ని కలిసి, వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడటం జరిగింది. పలువురు అభిమానులు, కార్యకర్తల విజ్ఞప్తిమేరకు వారితో సెల్ఫీలు దిగి, వారి ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకున్నాను. మహానాడు వేదికపై యువనేత లోకేశ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఆయన ప్రతి కదలికను నాయకులు, కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా గమనించారు. ముఖ్యంగా నా తెలుగు కుటుంబం పేరుతో ఆయన 6 అంశాల గురించి చెప్పే సందర్భంలో మహానాడు ప్రాంగణం జై లోకేశ్.. జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తింది. పార్టీలో ఏ బాధ్యతలు అప్పగించినా తప్పక శిరసావహిస్తానని, కార్యకర్తలకు న్యాయం చేస్తానన్న లోకేశ్ వ్యాఖ్యలు ఆయన ఇమేజ్‌ను, ప్రతిష్టను మరింత పెంచాయనే చెప్పాలి. క్షేత్రస్థాయి పర్యటనలతోనే ప్రజలకు దగ్గరవుతాం.. వారి సమస్యలు తెలుసుకోగలుగు తామన్న లోకేశ్ వ్యాఖ్యల్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా. మహనాడులో ప్రదర్శితమైన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలిరోజు మహానాడు ఆసాంతం అద్భుతంగా, ఆలోచనాత్మకంగా సాగింది.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే పేదల జీవితాల్లో వెలుగులు

- కడప మహానాడుకి హాజరైన ఎంపి కేశినేని శివనాథ్
- ఎంపీ హెూదాలో మొదటిసారి మహానాడుకి హాజరు
- మహానాడు ప్రాంగణానికి కాలిబాటన చేరుకున్న ఎంపి కేశినేని, ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, వెనిగండ్లరాము
- మంత్రి లోకేష్ సమర్ధత, సామర్థ్యం గల నాయకుడు, పదవికే వన్నె తెచ్చే నాయకుడు



విజయవాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే రాష్ట్రంలో పేద వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయని, ఆనాడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేడు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. కడప శివారు ప్రాంతమైన చెర్లోపల్లి లో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఎంపీ హెూదాలో తొలిసారి హాజరయ్యారు. మహానాడు ప్రాంగణానికి వెళ్లే దారులు ట్రాఫిక్ జామ్ కావటంతో ఎంపి కేశినేని శివనాథ్ తోపాటు ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, వెనిగండ్లరాము కాలిబాటన మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రాంగణంలో ఎంపి కేశినేని శివనాథ్ తన పేరు రిజిస్ట్రర్ చేయించుకొని మహానాడు కిట్ అందుకున్నారు. మహానాడు ప్రాంగణానికి చేరుకున్న ఎంపి కేశినేని శివనాథ్‌కి ఎన్టీఆర్ జిల్లా తెలుగు తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా నాయకులు, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్‌లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.

అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడు ఈ సారి కడపలో నిర్వహించటం చాలా ఆనందంగా వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగుతమ్ముళ్ళు, నాయకులు, కార్యకర్తలతో కడప నగరం బంతిపూల వనంగా మారిందన్నారు. తెలుగుప్రజల ఆత్మగౌరవం నినాదంతో ఆంధ్రప్రదేశ్‌కి దేశవ్యాప్తంగా ఎన్టీఆర్ గుర్తింపు తీసుకువస్తే, తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసంతో ఏపనైనా దిగ్విజయంగా పూర్తి చేస్తారని ప్రపంచ స్థాయిలో తన విజనరీతో రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. మహానాడు ఆర్థిక వనరుల కమిటీలో సభ్యుడిగా వున్న ఎంపి కేశినేని శివనాథ్ మహానాడు ప్రాంగణంలో లక్షలాదిగా తరలివస్తున్న నాయకులు, కార్యకర్తల కోసం చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎన్నుకునే విధంగా ఈ మహానాడు తీర్మానం చేయబోతున్నట్లు తెలిపారు. అదే విధంగా మంత్రి నారా లోకేష్ పార్టీ అత్యున్నత పదవి లభించాలని పార్టీ శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలకు కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌కి ఏ పదవి కేటాయించినా ఆ పదవికే వన్నె తీసుకువస్తాడన్నారు. తెలుగుదేశం పార్టీకి కోటి మంది కార్యకర్తలను సభ్యులుగా చేర్పించి మంత్రి నారా లోకేష్ ఒక రికార్డ్ క్రియేట్ చేశాడన్నారు. మంత్రి నారా లోకేష్ విషయంలో ఈ మహానాడులో టిడిపి శ్రేణుల ఆశ తీరుతుందనే ఆశాభావం ఎంపి కేశినేని శివనాథ్ వ్యక్తం చేశారు.

# తెలుగు రాజకీయాల్లో కొత్త మలుపుగా లోకేష్ 6 శాసనాలు

- తెలుగుదేశం పార్టీ బలం, బలగాన్ని చాటిన కడప మహానాడు
- తొలిరోజు మహానాడులో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




వినుకొండ / కడప (చైతన్యరథం): మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిపాదించిన 6 శాసనాలు తెలుగు రాజకీయాల్లోనే కొత్త మలుపు కాబోతున్నాయని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న స్ఫూర్తిని కొనసాగిస్తునే తెలుగుజాతి, విశ్వఖ్యాతి, పేదల సేవలో – సోషల్ రీఇంజనీరింగ్, స్త్రీ శక్తి, అన్నదాతకు అండగా, యువగళం, కార్యకర్తే అధినేత అన్న 6విధానాల ద్వారా రానున్న 40ఏళ్లకు పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరిలో నమ్మకం పెంచే ప్రయత్నం చేశారని అభినందించారు. వాటిని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ 43వ మహానాడు కార్యక్రమంలో చరిత్రలో ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. కడప వేదికగా అట్టహాసంగా ప్రారంభమైన 3రోజుల మహానాడు సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్నిరోజులుగా అక్కడే ఉండే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం తొలిరోజు మహానాడు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. మహానాడు ప్రాంగణంలోని నరసరావుపేట పార్లమెంట్ ప్రతినిధుల నమోదు కేంద్రంలో పేరును రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నాయకులు, కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను ఆసక్తిగా పరిశీలించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. మృతి చెందిన పార్టీ కార్యకర్తలకు, నేతలకు మహానాడు వేదికగా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి మహానాడులో సంతాపం తెలిపారు.

# మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి : మొహమ్మద్ నసీర్

గుంటూరు / కడప (చైతన్యరథం): గత ప్రభుత్వంలో మైనారిటీలకు జరిగిన అన్యాయాన్ని మహానాడు వేదికగా నిలదీస్తూనే కేవలం 10 నెలల కాలంలో సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల కోసం చేపట్టిన సంక్షేమం అభివృద్ధిని వివరించారు గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నసీర్ మహ్మద్. మంగళవారం కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సభలో మాట్లాడారు. ముస్లింల అభ్యున్నతి కేవలం తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమనే విషయాన్ని సుస్పష్టం చేయడం, మహానాడు వేదికగా ముస్లిం మైనారిటీల గురించి ప్రసంగించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు.



# మహానాడుకు ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు

## వెంట భారీగా తరలిన టీడీపీ శ్రేణులు

వింజమూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, టీడీపీ శ్రేణులు వివిధ వాహనాల్లో కడపకు మంగళవారం ఉదయం తరలి వెళ్లారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పండుగ వాతావరణంలో, ఎంతో కోలాహలంగా, తెలుగుదేశం జెండాను



ఊపి ప్రారంభించారు. నాయకులందరితో కరచాలం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి వింజమూరుకు చేరుకోగా, ఆయనకు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎవరికైనా చిన్న ఇబ్బంది కలిగిన తోటి వారు సహాయం అందించాలన్నారు. క్రిటికల్ అయితే పార్టీ కార్యాలయానికి సమాచారం అందించి సహాయం అందుకోవాలని తెలిపారు. మూడు రోజులు జరిగే పసుపు పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, 8 మండలాల కన్వీనర్లు, ముఖ్య నేతలు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# తండ్రి సంకల్పం.. కూతురు సాకారం!

**పేద విద్యార్థుల కోసం మంత్రి నారాయణ ఆశయాలకు అనుగుణంగా కూతురు షరణి ముందడుగు, పీ4 కింద 20 మంది విద్యార్థుల దత్తత, స్కూల్ నిర్మాణ బాధ్యతల స్వీకరణ, అధునాతన హంగులతో వీఆర్ ఉన్నతపాఠశాలకు కార్పొరేట్ కళ, వచ్చే నెల 12న పాఠశాల ప్రారంభానికి ముమ్మరంగా సన్నాహాలు**

నెల్లూరు, (చైతన్యరథం): పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మహా సంకల్పానికి శ్రీకారం చుట్టారని మంత్రి కుమార్తె పొంగూరు షరణి వెల్లడించారు. నెల్లూరు విఆర్సీ హైస్కూల్లో శరవేగంగా సాగుతున్న ఆధునీకరణ పనులను షరణి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్ ఏర్పాట్లను పరిశీలించిన ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. హైస్కూల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ దగ్గరుండి సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులను తీర్చిదిద్దడంలో షరణి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మీడియాతో మాట్లాడుతూ వచ్చే నెల 12న వీఆర్ హైస్కూల్ పునః ప్రారంభించాలని నాన్న నారాయణ సంకల్పించారని తెలిపారు. ఈ క్రమంలో ఎన్సీసీ పనులను వేగవంతంగా, నాణ్యతగా చేస్తుందని చెప్పారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపయుక్తమైన స్కూల్ నిర్మాణ బాధ్యతను తనకు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో విఆర్సీ స్కూల్‌ను తీర్చిదిద్దేందుకు గడిచిన నాలుగు రోజులుగా నెల్లూరులోనే





ఉంటూ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని తెలియజేశారు. పేదపిల్లల కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టిన మహా సంకల్పంలో భాగస్వామిని కావటం ఆనందంగా ఉందని పొంగూరు షరణి అన్నారు. వీఆర్సీలో నాన్న చదివే రోజుల్లో సౌకర్యాలు పెద్దగా లేవని, అయితే ఇప్పుడు దేశంలోనే రోల్ మోడల్‌గా నిబెట్టేలా వీఆర్సీని సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ స్కూల్ ద్వారా వేలాదిమంది నిరుపేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యని అదించనున్నామని చెప్పారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా రవాణా, భోజన వసతి కూడా ఉచితంగా కల్పిస్తున్నామని తెలియజేశారు. పర్యావరణపై అవగాహన కల్పించేందుకు హైడ్రో ఫోనిక్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కూల్‌లో చదివే వారిలో ఇరవై మంది విద్యార్థులను పీ4 కింద తాను దత్తత తీసుకోనున్నట్లు మంత్రి కుమార్తె షరణి వెల్లడించారు. విద్యార్థులకు అన్నిరకాల ల్యాబ్‌లు, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ రూంలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏమి భాగ్యమో.. మహానాడు పుణ్యమేనేమో!

## దరహాసంతో ఆప్యాయంగా పలకరించిన సీఎం ...

**ఆనందభరితుడైన ఎమ్మెల్యే!**

కడప, (చైతన్యరథం): కడప మహానాడు సమావేశం మంగళవారం రాజకీయంగా ప్రత్యేకంగా నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి సభా వేదిక పైకి వచ్చినపుడు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాను ఆప్యాయంగా పలకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. చంద్రబాబు నాయుడు వైపు నుంచి వచ్చిన స్పందన చూసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మురిసి పోయారు. ఎంతో గౌరవంగా ముఖ్యమంత్రికి నమస్కరించారు. ఇద్దరి మధ్య పలకరింపు అత్యంత హృద్యమంగా సాగింది. రాజకీయాలపై కాకుండా అభివృద్ధి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఇది సూచించినట్టు కనిపించింది. ఈ సందర్భంలో షాజహాన్ బాషా మాట్లాడుతూ, కడప మహానాడు ఒక చారిత్రక సంఘటనగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. తాను కూడా అభివృద్ధి కార్యక్రమాలకు పునరంకితం కావడానికి సిద్ధమని తెలిపారు.మహానాడు వేదికపై చోటుచేసుకున్న ఈ సంఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా, కడప జిల్లా మహానాడులో ఇలా ప్రముఖంగా ఉండటం విశేషమేనని చిత్తూరు టీడీపీ నేతలు చెప్పుకుంటున్నారు. కానీ ప్రస్తుతం మాత్రం, ఆప్యాయతతో జరిగిన ఈ పలకరింపు, నాయకుల మధ్య ఉన్న అనుబంధాలకు అద్దం పడుతోంది.

అధినేతను కలవాలనే ఆతృత ముఖ్యంగా రాజకీయ పార్టీల్లో కార్యకర్తలకు నాయకులకు ఉంటుంది. అది తెలుగుదేశం లాంటి పార్టీల్లో ఒక మోతాదు ఎక్కువగానే ఉంటుంది. ఇక విజనరీ ముఖ్యమంత్రి నాలుగవ సారి పదవి చేపట్టి కీలకమైన మహానాడు సంరంభానికి వచ్చి అంతటి హడావుడిలో ఆప్యాయంగా నవ్వుతూ పలుకరించడమేగాక ముచ్చట్లాడితే... తలవని తలంపుగా అధినేత స్వయంగా ఎదురై దరహాసధారుడై పలకరిస్తే ఎలా ఉంటుందో అనుభవ పూర్వకంగానే అవగతమవుతుంది. అలాంటి అనుభూతి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌కు ఎదురయింది. ఇది సహచర ఎమ్మెల్యేల్లో చర్చనీయాంశమయింది.



# మంత్రి మండిపల్లితో దున్నుదొర భేటీ

**మహానాడుకు బస్సుల ఏర్పాటుపై చర్చ**

కడప, (చైతన్యరథం): రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దున్నుదొర సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ మహానాడు 2025 సందర్భంగా అంశాలపై చర్చించారు. మహానాడులో చివరి రోజు జరగబోయే బహిరంగ సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్న పరిస్థితుల్లో ఉత్తరాంధ్ర ప్రాంతాలలో ఉన్న అన్ని బస్సు డిపోల నుండి కడపకు ప్రత్యేక బస్సు ఏర్పాట్లపై ఇరువురు చర్చించారు.

## మహానాడుకు హాజరైన టీడీపీ కళాకారులు

కడప, (చైతన్యరథం): దేవుని కడప కడపలో జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు చౌదరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూర్ణచంద్రరావుచాణక్య, డైరెక్టర్ ధరూర్ జేమ్స్, సత్రం రామకృష్ణ, మంద అఖిల్, రెడ్డిపోగు బజార్న్న తదితరులు



# పసుపు పండుగ కోసం దేవుని గడప కడప వైపు

## ధర్మవరం వెంట తరలిన నెల్లూరు టీడీపీ కార్యకర్తలు

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించి దేవుని గడప కడప శివారు పబ్బాపురంలో మహానాడు కార్యక్రమానికి నర్తకి సెంటర్ నుంచి ర్యాలీని ప్రారంభమయింది. ఈ సందర్భంగా ధర్మవరం మాట్లాడుతూ కోటి, లక్ష సభ్యత్వాలు గల ప్రపంచంలోనే ఏకైక పార్టీ తెలుగుదేశం అంటేనే కార్యకర్తల పక్షం అన్నారు. ప్రతి కార్యకర్తకి పసుపు పండుగ అని, అన్ని రహదారులు దేవుని గడప కడప వైపు చూస్తున్నాయని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఒక ప్రభంజనంలా తరలి వస్తున్నారన్నారు. ఇది రాక్షస పాలన అందించిన ప్రతిపక్ష నాయకుడి అడ్డాలో మన సత్తా చాటేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమయ్యారన్నారు. ఇది వైసీపీ పాలనకు చరమగీతం పాడిన టీడీపీ



కూటమి సారథి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదట మహానాడు అన్నారు. అనేక సంక్షేమ పథకాల గురించి ప్రతిపాదనలు, తీర్మానాలు చేసే మహా పండుగ అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జరిగే ఈ పసుపు పండుగకు తరలివస్తున్న ప్రతి కార్యకర్త తెలుగుదేశం నాయకులు అందరూ సురక్షితంగా మహానాడు ప్రాంగణానికి చేరాలని మళ్ళీ తిరిగి అందరూ వాళ్ళ ఇళ్ళకి క్షేమంగా చేరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఎన్టీఆర్ విగ్రహం నర్తకి సెంటర్ నుంచి కడప మహానాడుకు బయలుదేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, అరటి పాముల రత్నం, మనికుమార్, కలవకుండా సుధా , నీలకంఠ మునికృష్ణ, కంచి కృష్ణ, సురేంద్ర సింగ్, పసుపులేటి పెంచలయ్య. వీరమల్లు చంద్ర, కంచి రాధాకృష్ణ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# వేంపల్లెలో ఎస్సీ బాలికల కళాశాల, హాస్టల్



### టీడీపీ నేతల వినతిపై మంత్రి డాక్టర్ డోలా సానుకూల స్పందన

వేంపల్లె, (చైతన్యరథం): కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లెలో ఎస్సీ గర్ల్స్ కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వేంపల్లి మండల టీడీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. మంగళవారం వేంపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రిని కలిసి టీడీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సానుకూలంగా స్పందించారు. హాస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రికి వేంపల్లె మండల టీడీపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వేంపల్లె మండల టీడీపీ కన్వీనర్, మండల ముఖ్య నాయకులు ఉన్నారు.



కడప లో జరగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో ఏర్పాటు చేసిన నెల్లూరు పార్లమెంట్ ప్రతినిధుల నమోదు కేంద్రంలో, తన పేరు నమోదు చేసుకొని నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి చేతులమీదుగా మహానాడు కిట్ అందుకుంటున్న ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

# మా లెక్కలో జగన్‌రెడ్డి చచ్చిన పాము

### అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురము, (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. మంగళవారం నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. జై చంద్రబాబు.. జై నారా లోకేష్ అంటూ కాన్వాయ్ ముందుకు కదిలింది. తొలి రోజు కేవలం కొద్ది మంది ఆహ్వానితులతో మాత్రమే మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గం నుంచి 15వేల మందికి తక్కువ కాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. కార్యకర్తలకు, నాయకులు ఏ కష్టం వచ్చినా ముందుండే పార్టీ తెలుగుదేశం అన్నారు. ఇటీవల ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి, బావ ప్రమాదానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి స్పెషల్ ఫ్లైట్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలు చేశామని ఇది ఏ ప్రాంతీయ పార్టీకి లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత సీన్ కూడా లేదని దగ్గుపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నదే మహానాడు ద్వారా మరోసారి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.




# వచ్చే మహానాడుకు వైసీపీ మొత్తం ఖాళీ

### మహానాడు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్

### లోకేష్ నా తెలుగు కుటుంబం కార్యక్రమం ప్రజలు, కార్యకర్తల నుంచే వచ్చింది

### రాప్తాడు, ధర్మవరం నుంచి మహానాడుకు తరలిన టీడీపీ కార్యకర్తలు

రాప్తాడు, (చైతన్యరథం): వచ్చే మహానాడుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొత్తం ఖాళీ అవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. కడప కేంద్రంగా మంగళవారం ప్రారంభమైన మహానాడు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల నుంచి ముఖ్యనాయకులంతా మహానాడుకు బయలుదేరి వెళ్లారు. సహచర ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో సునీత, శ్రీరామ్ మహానాడులో పాల్గొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగాల అనంతరం వారు మీడియాతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడుతో వైసీపీలో వణుకు ప్రారంభమైందన్నారు. టీడీపీ విధి విధానాలు ప్రజల కోసం ఏం చేస్తున్నాం.. గత ఐదేళ్లలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాం వంటి అంశాలను చంద్రబాబు, నారా లోకేష్‌లు స్పష్టంగా తెలియజేశారన్నారు. గత ఐదేళ్లలో తప్పులు చేసిన వారు, తప్పుగా వాగిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇప్పటికే కొందరికి చట్టప్రకారం దండన పడుతోందన్నారు. మరోవైపు నారా లోకేష్ ప్రకటించిన ఇది నా తెలుగు కుటుంబం కార్యక్రమం గురించి స్పందించారు. లోకేష్ ప్రకటించిన ఆరు శాసనాలు ప్రజల నుంచి, పార్టీ కార్యకర్తల ఇచ్చిన స్ఫూర్తి నుంచి వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో వీటిన్నింటినీ చేతల్లో అమలయ్యేలా లోకేష్ చేసి చూపిస్తారని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు.



# మఠం టీడీపీ నాయకుల మహా సందడి

### కడపలో తొలిసారి భారీ కార్యక్రమం కావడంతో హుషారు

కడప, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహానాడులో బ్రహ్మంగారిమఠం టీడీపీ నాయకులు సందడి చేశారు.కడప జిల్లాలో ఇంతవరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించలేదు. ఈసారి కడపలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ అతిరథ మహా నాయకుల నడుమ 500 ఎకరాల్లో మహానాడు సభ మూడు రోజులపాటు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభకు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి తెలుగుదేశం పార్టీ వీరాభిమానులు హాజరవుతున్నారు. అందులో భాగంగా మొదటిరోజు బి.మఠం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, ముడుమాల పోలిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరై సందడి చేశారు. వీరి వెంట రవీంద్రారెడ్డి, మలినేనిరామయ్య,రమణయ్యానాయుడు, సాంబ, తోట్లపల్లి చిన్న ఖాదర్, నరసింహారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.




# మహానాడు విజయవంతం కావాలని...

### దర్గాను దర్శించుకున్న టీడీపీ యువ నేత, మంత్రి మండిపల్లి తనయుడు రాహుల్ కుమార్‌రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): దేవుని తొలి గడప కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం మహానాడు పండుగను విజయవంతం చేయాలని, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు విజయోత్సవంతో తిరిగి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాయచోటి ప్రజల శ్రేయస్సు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ టీడీపీ యువ నాయకులు మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి కడప నగరంలోని సూఫీ మందిరం అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. రాయచోటి నియోజకవర్గంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ, అభివృద్ధి బాటలు వేస్తూ, రానున్న రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని సమస్యల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడకు వచ్చే ప్రతి ఒక్కరికీ వారి కోరికలు నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.







# లోకేష్ ఆలోచనలకు దర్పణం ఆరు శాసనాలు

### నా తెలుగు కుటుంబంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన

అనంతపురము, (చైతన్యరథం): రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహానాడు వేదికగా నారా లోకేష్ ప్రకటించిన ఇది నా తెలుగు కుటుంబంపై ఆయన స్పందించారు. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీడీపీ నాయకులతో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా అనంతపురం స్టాల్‌లో తన సభ్యత్వ కార్డును నమోదు చేసుకుని కిట్ అందుకొని మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందని ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి సీఎం చంద్రబాబు, ఇప్పుడు నారా లోకేష్ కూడా అదే సిద్ధాంతంతో పని చేస్తున్నారన్నారు. అయితే మారుతున్న కాలానికి అణుగుణంగా పార్టీ ప్రాథమిక సిద్ధాంతాలకు ఏమాత్రం ఆటంకం కల్గించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే నారా లోకేష్ నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రటించారన్నారు. ఇది మార్పు దిశగా వేసిన తొలి అడుగు అన్నారు. తెలుగు జాతి విశ్వ ఖ్యాతి, పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, స్త్రీ శక్తి, అన్నదాతకు అండగా, యువగళం, కార్యకర్తే అధినేత ఈ ఆరు శాసనాలు రాష్ట్ర భవిష్యత్తును మార్చనున్నాయన్నారు. యువగళం పాదయాత్రలో ఎన్నో రోజుల పాటు ప్రజల మధ్య ఉండి తెలుసుకున్న అంశాల ఆధారంగా వారికి ఏం చేస్తే బాగుంటుందన్నది ఆలోచించి వీటిని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం 5లక్షల ఇన్సూరెన్స్ వంటి తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదన్న ఉద్దేశ్యంతోనే వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ..కార్యకర్తలే అధినేత అన్న స్థాయికి తీసుకొచ్చారన్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రజల అభ్యున్నతితో పాటు కార్యకర్తల గురించి కూడా అంతే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఉగ్రవాదమే పాకిస్థాన్ యుద్ధవ్యూహం

- ఇక ఎంత మాత్రం సహించేది లేదు
- నాడు పటేల్ మాట వినిఉంటే నేడు పరిస్థితి వేరేగా ఉండేది
- గుజరాత్ పర్యటనలో ప్రధాని మోదీ



గాంధీనగర్: ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే ఎంతో నొప్పి కలుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదం ఆ ముల్లులాంటిదేనన్నారు. దానిని తొలగించాల్సిన సమయం ఆసన్నమయిందని స్పష్టం చేశారు. దేశ తొలి కేంద్ర హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మాటలు విని ఉంటే. భారత్‌కు నేడు ఉగ్రదాడుల బెడద ఉండేది కాదన్నారు. గుజరాత్‌లో రెండోరోజు పర్యటనలో భాగంగా మంగళవారం గాంధీనగర్‌లో రూ. వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు.

**సహించేది లేదు**

సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్.. ఉగ్రదాడులతో భారత్‌లో లజడి సృష్టించాలని చూస్తే మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని పాక్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోంది. దీన్ని భారత్ సమర్ధవంతంగా ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదుల అంత్యక్రియలకు ప్రభుత్వ అధికారులు హాజరయ్యి, ప్రభుత్వ లాంఛనాలతో జరిపించారు. ఆ దేశ ఆర్మీ కూడా వారికి సెల్యూట్ చేసింది. ఉగ్రవాదం అనేది పరోక్ష యుద్ధం కాదని.. పాకిస్థాన్ యుద్ధ వ్యూహమని దీన్నిబట్టి రుజువవుతోంది. దానికి తగినట్లే స్పందిస్తాం. భారత్ ఎవరితోనూ యుద్ధం కోరుకోవట్లేదు. మేము శాంతంగా ఉండటంతో పాటు ఇతరులు అలాగే ఉండాలనుకుంటాం. కానీ, పరోక్ష యుద్ధంతో మా బలాన్ని పరీక్షిస్తే.. సహించేది లేదని ప్రధాని స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదన్నారు.

**అభివృద్ధికి అంకితభావం**

2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ది ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

**నాడు పటేల్ మాట విని ఉంటే..**

1947 నాటి భారత విభజన గురించి మోదీ సభలో ప్రస్తావించారు. 1947లో భారత్ రెండు ముక్కలైంది. అదేరోజు రాత్రి కశ్మీర్లో తొలిసారి ఉగ్రదాడి జరిగింది. సాయుధ మూకల సాయంతో కశ్మీర్లోని కొంత భాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. ఆ రోజున ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహా విని ఉంటే. భారత్‌లో ఉగ్రదాడుల పరంపర కనిపించేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ మాట వినలేదు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, పౌరుల లక్ష్యంగా ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవలి పహల్గాం ఉగ్రదాడి కూడా ఆ కోవలోనిదేనని మోదీ వివరించారు.

## పహల్గాంలో జమ్ముకశ్మీర్ క్యాబినెట్ సమావేశం



శ్రీనగర్: జమ్మూకశ్మీర్లో పహల్గాం ఉగ్రదాడితో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఘటనాస్థలంలోజా రాష్ట్ర ప్రత్యేక క్యాబినెట్ సమావేశం జరిగింది. పిరికిపంద చర్యలకు తాము ఏమాత్రం భయపడబోమనే సందేశాన్ని పంపుతూ జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ సమావేశాన్ని నిర్వహించింది. వేసవి రాజధాని శ్రీనగర్, శీతాకాల రాజధాని జమ్ము వెలుపల ఇలా మంత్రులు భేటీ కావడం ఈ ప్రభుత్వ హయాంలో ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు.

ప్రకృతి అందాలకు నెలవైన పహల్గాంలోని బైసరన్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు బలయ్యారు. దాంతో అప్పటినుంచి పర్యాటకుల రాక తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో పర్యాటకంపైనే ఆధారపడిన, ఉగ్రదాడితో భీతావహులైన స్థానిక ప్రజలకు సంఘీబావంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు సీఎం అబ్దుల్లా మీడియాకు వెల్లడించారు. మేం ప్రజల ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నాం. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పహల్గాంకు వచ్చాం. ఆ దిశగా చర్యలు కొనసాగుతాయఅన్నారు. పహల్గాం క్లబ్‌లో జరిగిన క్యాబినెట్ మీటింగ్ దృశ్యాలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఉగ్రవాదుల పిరికిపంద చర్యలకు ఏ మాత్రం భయపడేది లేదనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చేందుకే ఇక్కడకు వచ్చాం జమ్మూకశ్మీర్ దృఢంగా నిలుస్తుంది.. అని ఆ పోస్టులో పేర్కొన్నారు.

2009 నుంచి 2014 వరకు అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ఉత్తర కాశ్మీర్లోని గురెజ్, మచిల్, తాంగ్ ధర్, జమ్మూప్రాంతంలోని రాజౌరీ, పూంచ్లోనూ ఇలా క్యాబినెట్ సమావేశాలు నిర్వహించారు. ప్రధాని మోదీ అధ్యక్షత వహించే నీతిఆయోగ్ సమావేశాన్ని ఇక్కడ నిర్వహించాలని అభ్యర్థించారు. ఈ తరహా చర్యలు స్థానిక ప్రజల్లో భయాలను తొలగిస్తాయని ఆయన విశ్వసిస్తున్నారు.

## క్లాసులు ఎగ్గొట్టినా వీసా రద్దు

- విదేశీ విద్యార్థులకు అమెరికా హెచ్చరిక



న్యూఢిల్లీ: పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న అగ్రరాజ్యం అమెరికా తాజాగా మరో హెచ్చరిక చేసింది. తమ విద్యా సంస్థల్లో చదివే భారత్ సహా విదేశీ విద్యార్థుల గైర్హాజరు ఆధారంగా కూడా వీసాలను రద్దు చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా ఎంబసీ దీనిపై మంగళవారం ఓ ప్రకటన జారీ చేసింది.

"విద్యాసంస్థ నుంచి డ్రాపౌట్ అయినా.. క్లాసులు ఎగ్గొట్టినా.. విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా మీ స్టూడెంట్ వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హత కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది.

విదేశీ విద్యార్థులపై ట్రంప్ సర్కారు కన్నెర్ర చేసిన సంగతి తెలిసిందే. పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న వారి దగ్గరుంచి.. చిన్న చిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారి వీసాలను కూడా రద్దు చేస్తూ స్వదేశాలకు పంపించేస్తున్నారు. వీరిలో కొందరు భారతీయులు కూడా ఉన్నారు. దీనిపై ఆయా విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.

ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) వీసాలపై ఉన్న విదేశీ విద్యార్థులకు కూడా ఇటీవల యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హెచ్చరికలు జారీ చేసింది. ఓపీటీ ట్రైనింగును ప్రారంభించిన 90 రోజుల్లోగా ఉపాధిపై స్టేటస్ తెలియజేయాలని, లేదంటే చట్టబద్ధ హెూదాను కోల్పోతారని హెచ్చరించింది. ఈ క్రమంలోనే తాజా ప్రకటన వెలువడటంతో విదేశీ విద్యార్థుల్లో గందరగోళం నెలకొంది.

**విదేశాల్లో 18 లక్షల మంది భారతీయ విద్యార్థులు**

ఇదిలా ఉండగా విదేశాల్లో భారత విద్యార్థుల సంఖ్య 2025లో 18 లక్షలకు చేరుకుందని భారత విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడించాయి. 2023లో 13లక్షల మంది విద్యార్థులు ఉండగా... ఈ ఏడాది ఆ సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటివరకు అమెరికాలోనే ఎక్కువ మంది భారతీయులు చదువుతుండగా.. గత కొంతకాలంగా వీరి సంఖ్య తగ్గుతోంది. ఇప్పుడు కెనడా, యూకేలో చదువుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు విదేశాంగ శాఖ గణాంకాలు పేర్కొన్నాయి. గతేడాది అమెరికాలో రికార్డు స్థాయిలో 3,31,602 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. కెనడాలో 1,37,608 మంది, యూకేలో 98,890 మంది చదువుకుంటున్నారు.

## ఐదో తరం యుద్ధవిమానం అమ్కా తయారీ దిశగా..



బెంగళూరు: రక్షణరంగంలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే దిశగా రక్షణ శాఖ కీలక ప్రకటన చేసింది. అడ్వాన్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ఎగ్జిక్యూషన్ మోడల్‌ను సిద్ధం చేయడానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. ఇతర సంస్థల భాగస్వా మ్యంతో బెంగళూరులోని డీఆర్‌డీవో–ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) దీనిని అమలు చేయనుంది. అమ్కా (ఏఎంసీఏ)ను రూపొందించడంలో ఈ ప్రక్రియ కీలక మైలురాయిగా నిలువనుంది.

భారత్ దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఐదో తరం యుద్ధ విమానం అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (అమ్కా) నమూనాను తొలిసారి ఏరో ఇండియా– 2025 లో ప్రపంచానికి చూపించారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఎలక్ట్రానిక్ పైలట్, నెట్ ఆధారిత ఆయుధ వ్యవస్థల వంటి ప్రత్యేకతలు ఈ విమానం సొంతం. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సమర్థంగా సత్తా చాటుతుంది. 25 టన్నుల బరువు ఉండే ఈ లోహ విహంగాన్ని మానవ సహితంగా, మానవ రహితంగా పనిచేసేలా రూపొందించనున్నారు. ఏడీఏ దీని డిజైన్‌ను రూపొందించింది. హైదరాబాద్‌కు చెందిన వేమ్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ ఫ్యాబ్రికేషన్ పనులు చేసింది.

ఐఎస్ఐ అధికారులని తెలిసీ..

## సమాచారం చేరవేసిన జ్యోతి మల్హోత్రా



న్యూఢిల్లీ: పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తోందన్న ఆరోపణలపై అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనతో టచ్‌లో ఉన్న పాక్ అధికారులు.. ఆ దేశ గూఢచారి సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)తో కలిసి పనిచేస్తున్నారని తెలిసి కూడా ఆమె సంబంధాలు కొనసాగించారని దర్యాప్తులో భాగం పంచుకుంటున్న అధికారులు తెలిపారు. ఆమె ల్యాప్టాప్, ఫోన్లోని సమాచారం ఆధారంగా ఈ విషయం నిర్ధారణ అయిందన్నారు. గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన జ్యోతి ల్యాప్టాప్, ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. వాటిల్లో అప్పటికే తొలగించిన సమాచారాన్ని అధికారులు రికవరీ చేశారని, ఆ సమాచారం 12టెరా బైట్ల మేర ఉందని సమాచారం. ఈ కేసులో మరిన్ని ఆధారాల కోసం ఆ డేటాను స్కాన్ చేస్తున్నారు. తాను ఐఎస్ఐకు సంబంధించిన వ్యక్తులతో మాట్లాడుతున్నానని తెలిసే, కాంటాక్ట్ కొనసాగించారని ఆ సమాచారం ఆధారంగా ప్రాథమికంగా గుర్తించారు. జ్యోతి నలుగురు పాక్ ఐఎస్ఐ ఏజెంట్లతో నేరుగా మాట్లాడిందని, వారిలో డానిష్, అహ్సన్, షాహిద్ ఉన్నారని ఆ వర్గాలు వెల్లడించాయి. ఐఎస్ఐలో ఆ ఏజెంట్ల హెూదాలు, ఉద్యోగాలు ఏంటో ధ్రువీకరించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక.. జ్యోతి మల్హోత్రాకు పాక్‌లో రుగురు వ్యక్తులు ఏకే 47లతో భద్రత కల్పించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. వారు ధరించిన జాకెట్లపై "నో ఫియర్" అని రాసి ఉన్నట్లు కనిపించింది. ఇక, 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో తొలిసారి డానిష్ పరిచయం అయ్యాడని వెల్లడించింది. పాక్ హైకమిషన్ కార్యాలయానికి వీసా కోసం వచ్చే వారిని డానిష్ ట్రాప్ చేసి వారిని గూఢచర్యానికి వాడుకొనేవాడని.. యూట్యూబర్ జ్యోతి కూడా వీసా కోసం వెళ్లగా ఆమెను ట్రాప్ చేశాడని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకాలం పోలీస్ రిమాండ్‌లో ఉన్న జ్యోతిని కోర్టు సోమవారం 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపింది.

# రష్యా.. మరింత దూకుడు!

## ఉక్రెయిన్ సరిహద్దు గ్రామాలను సీజ్ చేస్తున్న వైనం



కొద్ది రోజులుగా ఉక్రెయిన్‌పై భారీగా విరుచుకుపడుతున్న రష్యా, తాజాగా ఆ దేశంపై మరిన్ని చర్యలకు ఉపక్రమించింది. ఉక్రెయిన్ ఈశాన్య సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసినట్టు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. రష్యా సరిహద్దు వెంబడి బఫర్ జోన్ ఏర్పాటుకు ఇటీవల పుతిన్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ చర్యలు తీసుకున్నట్టు సమాచారం. సుమీలో గ్రామాలను ఆక్రమించుకుంటూ రష్యన్ దళాలు మరింత ముందుకు సాగడానికి ప్రయత్నిస్తున్నాయని.. ఆ ప్రాంత సైనిక పరిపాలన అధిపతి ఒలేహ్ హ్రిహెూరోవ్ వెల్లడించారు. వారిని ఎదుర్కోవడానికి తమ దళాలు తీవ్రంగా పోరాడుతున్నాయన్నారు. ప్రస్తుతం మాస్కో స్వాధీనం చేసుకున్న గ్రామాల ప్రజలను ఇప్పటికే అక్కడినుంచి ఖాళీ చేయించామని తెలిపారు.

ఉక్రెయిన్ బలగాల నుంచి కర్స్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొన్నాక తొలిసారి రష్యా అధ్యక్షుడు పుతిన్ గత నెలలో ఆ ప్రాంతంలో పర్యటించారు. అక్కడి కుర్చాటోవ్ నగరంలోని మున్సిపల్ అధికారులతో చర్చలు జరిపారు. కర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ దళాలు పాతిన మందుపాతరలను తొలగించేందుకు అదనపు దళాలను మోహరించాలని పుతిన్ ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దుల్లో ఉక్రెయిన్ చొరబాట్లకు అవకాశం ఉండడంతో సరిహద్దుల వెంబడి 'భద్రతా బఫర్ జోన్'ను ఏర్పాటు చేయాలని తమ సైన్యాన్ని ఆదేశించారు. కానీ ఆ జోన్ ఎక్కడి వరకు ఉంటుందనే విషయంపై అధికారులకు స్పష్టతినివ్వలేదు. ఇందులో భాగంగానే ప్రస్తుతం రష్యా సైన్యం ఉక్రెయిన్ సరిహద్దులను సీజ్ చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఇరుదేశాల మధ్య శాంతి ఒప్పంద చర్చలు జరుగుతున్నప్పటికీ కీవ్‌పై.. మాస్కో దాడులు ఆగడంలేదు. కేవలం మూడు రోజుల్లోనే రష్యా.. ఉక్రెయిన్‌పై 900లకు పైగా డ్రోన్లను ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. యుద్ధాన్ని నివారించాలంటే ప్రపంచ దేశాలు పుతిన్‌పై ఒత్తిడి తీసుకురావడమే మార్గమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం ఈ ఘర్షణలు ఆపడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

# ఉక్రెయిన్‌పై ఆయుధ ఆంక్షలు ఎత్తివేత


## రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించొచ్చు..



రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించకుండా ఉక్రెయిన్‌పై ఉన్న ఆంక్షలను పశ్చిమ దేశాలు తొలగించాయి. ఈ విషయాన్ని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ వెల్లడించారు. ఇటీవల కీవ్ సహా పలు నగరాలపై రష్యా భీకర దాడి చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. తాజాగా జర్మనీ సహా పలు మిత్రదేశాల నిర్ణయంతో రష్యా భూభాగంలోని దూర ప్రాంతాలను కూడా ఇప్పుడు ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకొనే అవకాశం లభించినట్లైంది. దీనికితోడు కీవ్ దీర్ఘశ్రేణి ఆయుధాలను పొందేందుకు అవకాశం లభించవచ్చు. "ఉక్రెయిన్ వాడే ఆయుధాల్లో రేంజిపై ఇకనుంచి ఎటువంటి ఆంక్షలు లేవు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, మానుంచి ఎటువంటి అభ్యంతరాలు ఉండవు. ఆత్మరక్షణ కోసం రష్యాలోని మిలిటరీ స్థావరాలను కూడా ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకోవచ్చని దాని అర్థం" అని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ వెల్లడించారు. కాకపోతే తమవద్ద ఉన్న శక్తిమంతమైన టారస్ క్షిపణులను జర్మనీ సరఫరా చేస్తుందా.. లేదా అనే విషయం మాత్రం వెల్లడించలేదు. కాకపోతే.. ఉక్రెయిన్‌కు వీటి సరఫరాను గతంలో ఆయన సమర్థించారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ బుధవారం బెర్లిన్‌ను సందర్శించనున్నారు. అమెరికాలోని గత బైడెన్ ప్రభుత్వం ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి ఆయుధాలపై ఉన్న వినియోగాన్ని గత నవంబర్లోనే తొలగించింది. వాస్తవానికి యుద్ధం మొదలైన తొలి రెండేళ్లలో అటువంటి ఆయుధాలు ఇచ్చేందుకు మాత్రం అమెరికా తిరస్కరించింది. 2024 ఏప్రిల్లో తొలిసారి వాటిని అందించింది. మరోవైపు జర్మనీ నిర్ణయంపై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మండిపడ్డారు. అది అత్యంత ప్రమాదకరమైన చర్యగా అభివర్ణించారు. "వారు ఇలాంటి నిర్ణయం తీసుకొన్నట్లైతే.. సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనాలనే ప్రయత్నాలకు ఇబ్బంది తలెత్తినట్లే. ఉక్రెయిన్‌పై రష్యా ఆదివారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు.

# చైనా కెమికల్ ఫ్యాక్టరీ పేలుడు

## కమ్ముకున్న దట్టమైన పొగలు.. రంగంలోకి రెస్క్యూ టీం




చైనాలోని ఓ రసాయన పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. తూర్పు ప్రావిన్సు షానాంగ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు అధికారిక మీడియా వెల్లడించింది. వెంటనే రంగంలోని దిగిన రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపింది. ప్రాణనష్టం వివరాలు మాత్రం తెలియరాలేదు. ఆ ప్రాంతంలో వందల అడుగుల ఎత్తులో దట్టమైన పొగ వ్యాపించినట్టు సమాచారం. ఈ పేలుడు దాటికి కిలోమీటర్ల దూరంలోవున్న ఇళ్ల కిటికీ అద్దాలు పగిలినట్టు తెలుస్తోంది. ప్రమాద ఘటన నేపథ్యంలో 232మంది అగ్నిమాపక సిబ్బందితోపాటు రక్షణ చర్యల్లో భాగంగా వైద్య నిపుణులు, పలు ప్రత్యేక బృందాలను అక్కడికి పంపించినట్టు ఎమర్జెన్సీ మేనేజిమెంట్ మంత్రిత్వశాఖ వెల్లడించింది. వీఫాంగ్ నగరంలోని ఇండస్ట్రియల్ పార్కులో ఉన్న షాన్రాంగ్ యుడావో రసాయన పరిశ్రమలో ఈ ప్రమాదం చోటుచేసుకున్న తెలుస్తోంది. ఈ కంపెనీలో దాదాపు 500మంది కార్మికులు పనిచేస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# ఖమేనీతో పాక్ కాళ్లబేరం

## శత్రువులిద్దరూ దోస్తులయ్యారు - భారత్‌పై ప్రభావముంటుందా!?



భారత్‌ను దౌత్యపరంగా నిలువరించేందుకు దాయాది పాకిస్థాన్ ప్రయాస పడుతోంది. పలు దేశాల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే శత్రుదేశమైన ఇరాన్‌తో కాళ్ల బేరానికి వచ్చింది. సరిగ్గా ఏడాది క్రితం పరస్పరం బాంబుల వర్షం కురిపించుకున్న ఇరాన్, పాకిస్థాన్లు మళ్లీ చేతులు కలుపుతున్నాయి. అయితే, పరస్పర అనుమానంతో ఉన్న ఈ రెండు దేశాల మైత్రికి కారణాలేంటి? భారత్‌పై దాని ప్రభావం ఉంటుందా?

**శత్రుత్వానికి గుడ్ బై చెప్పి..**

ఇరాన్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బృందం.. ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో సమావేశమయ్యారు. ఈ రెండు దేశాలు దాదాపు ఒకే రకమైన సమస్యతో సతమతమవుతున్నాయి. ఓవైపు ఇరాన్ మద్దతుతో ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్న హమాస్‌కు పెట్టని కోటగావున్న గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి అనంతరం తీవ్ర ఆవేదనతో రగిలిపోయిన భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు అరగంటలోనే వాటిని నేలమట్టం చేసింది. దౌత్యపరంగా శత్రువును ఇరకాటంలో పెట్టాలంటే ముస్లిం దేశాలైన ఈ రెండూ.. ఒకే తాటి మీదకు రావడం తప్పనిసరిగా కన్పిస్తోంది. ఈ క్రమంలోనే శత్రుత్వానికి గుడ్బై చెప్పి.. మళ్లీ చేతులు కలిపిపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**అదీ ఒక కారణమే!**

పహల్గాం ఉగ్రదాడి సమయంలో స్పందించని ఇరాన్ మాత్రం.. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ ప్రతిదాడి చేసిన తర్వాత పెదవి విప్పింది. పరోక్షంగా పాక్‌కు మద్దతు తెలుపుతూనే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. ఆ రెండు దేశాల మధ్య మైత్రి మళ్లీ చిగురించడానికి అది కూడా ఓ కారణం కావొచ్చు. తాజాగా షరీఫ్, ఖమేనీ మధ్య జరిగిన సమావేశంలోనూ ప్రధానంగా ఆపరేషన్ సిందూర్, పీఓకే అంశం చర్చకు వచ్చింది. అనంతరం షెహబాజ్ షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను శాంతి, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు పాకిస్థాన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. అయితే, అందుకు భారత్ కూడా అంగీకరించాలన్నారు. అనంతరం ఖమేనీ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని తెలిపారు. భారత్–పాకిస్థాన్ విభేదాలు వీలైనంత త్వరగా సమసిపోవాలని ఆకాంక్షించారు. ఇరుదేశాలకు మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గతంలో ఇరాన్ ప్రకటించింది. అయితే, కశ్మీర్ ద్వైపాక్షిక అంశమని, అందులో మూడో వ్యక్తి ప్రమేయం ఉండకూడదని భారత్ తేల్చి చెప్పడంతో తప్పుకొంది.

**'గాజా' వారిద్దర్నీ కలిపింది**

టెహ్రాన్ మీడియా వెలువరించిన కథనాల ప్రకారం.. పాశ్చాత్య దేశాల నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ.. ఇజ్రాయెల్‌తో పాకిస్థాన్ ఎప్పుడూ సంబంధాలు నెరపలేదు. మరోవైపు కొన్ని ఇస్లామిక్ దేశాలు కూడా టెల్‌అవీవ్‌తో కలిసి నడిచేందుకు ముందుకొచ్చినా.. పాకిస్థాన్ మాత్రం పాలస్తీనీయులకే మద్దతు తెలిపింది. ఆ రెండు దేశాల మైత్రికి ఇది కూడా ఓ కారణమే. అందుకు డాన్ పత్రిక వెలురించిన కథనమే ఉదాహరణ. "గాజాలో ఇజ్రాయెల్ చర్యలు తీవ్ర దుఃఖాన్ని కలిగించాయి. అంతర్జాతీయ సమాజమంతా ఏకమై పాలస్తీనాలో శాశ్వత కాల్పుల విరమణ తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది' అని డాన్ పత్రిక అప్పట్లో ఓ కథనాన్ని ప్రచురించింది. ఇరు దేశాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ.. కేవలం కొన్ని కారణాల వల్లే సహకరించుకునేందుకు ఈ రెండు దేశాలు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది.

**ఇరాన్- పాకిస్థాన్ ఓ క్షిపణి దాడి**

ఇరు దేశాల మధ్య సంబంధాలు ఒక్క క్షిపణిదాడితో తెగిపోయాయి. గతేడాది పాకిస్థాన్లోని బలూచిస్థాన్ ప్రాంతంలో జైష్ అల్ అదిల్ మిలిటెంట్ స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. ఈ ఉగ్ర సంస్థ ఇరాన్‌లోని సిస్థాన్, బలూచిస్థాన్ ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని పోరాటం చేస్తోంది. ఇరాన్ జరిపిన దాడుల్లో పాకిస్థాన్‌కు చెందిన సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన పాకిస్థాన్.. ఆ దేశంలోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు నిర్వహించింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఏడాది తర్వాత పాకిస్థాన్ ప్రధాని టెహ్రాన్‌లో పర్యటించడం.. ఆ దేశంతో సత్సంబంధాలు బలోపేతం చేసుకోవడం చర్చనీయాంశమైంది. ఇరాన్, పాకిస్థాన్ సంబంధాలపై ఖమేనీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఈ రెండూ సోదర దేశాలు. చిన్నపాటి గొడవలు సహజమేనని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధోన్మాదులు పేట్రేగిపోతున్న తరుణంలో ముస్లిం దేశాల ఐక్యత ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

**ఆచితూచి వ్యవహరిస్తున్న భారత్**

పాకిస్థాన్, ఇరాన్ కత్తులు దూసుకున్నా, చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినా.. భారత్ మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇరాన్‌తో సత్సంబంధాలనే కొనసాగిస్తోంది. మే 9 తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన తర్వాత.. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రితో భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ 20వ భారత్–ఇరాన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని, అందుకు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించారు. తాజా పరిస్థితులను వివరిస్తూ పాకిస్థాన్‌పై దౌత్యపరంగా ఒత్తిడి తీసుకొచ్చేందుకు భారత్ యత్నిస్తోంది. మరోవైపు పాకిస్థాన్, ఇరాన్ మైత్రికి కారణమైన 'గాజా' విషయంలో భారత్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అటు ఇరానుగానీ, ఇటు ఇజ్రాయెల్‌కు గానీ మద్దతుగా నిలవడం లేదు. హింసకు తావివ్వకుండా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఇరు వర్గాలకూ సూచిస్తోంది. కచ్చితమైన సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనాను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతోంది. ఈ తరుణంలో ఇరాన్, పాకిస్థాన్ చెలిమి చేసినా.. భారత్‌పై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## ఐపీఎల్ 2025 ఫైనల్‌కు ఆపరేషన్ సిందూర్ హీరోస్!

ఐపీఎల్ 2025 సీజన్ ముగింపు వేడుకల విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వేడుకుల ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన సాయుధ దళాలకు ఆహ్వానాలు పంపింది. ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌కు హాజరై ముగింపు వేడుకల్లో పాల్గొనాలని, బీసీసీఐ సత్కారాన్ని స్వీకరించాలని కోరింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు.

'ఆపరేషన్ సిందూర్ సమయంలో మన త్రివిధ దళాలు ప్రదర్శించిన పరాక్రమాలు, ధైర్య సాహసాలు ఎంతో మందికి స్పూర్తిదాయకం. వారి నిస్వార్థ సేవకు గుర్తింపుగా ఐపీఎల్ ముగింపు వేడులను అంకితమి వ్వాలని నిర్ణయించాం. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, ఆర్మీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ఈ ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే చాలా మందికి ఇష్టమే. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు.'అని దేజిత్ సైకియా పేర్కొన్నారు.

అహ్మదాబాద్ వేదికగా జూన్ 3న ఫైనల్ జరగనుండగా.. ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయకుల ప్రదర్శనలతో పాటు ఆర్మీ బ్యాండ్స్‌తో పరేడ్ కూడా ఉండే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను హతమార్చింది. ఈ ఆపరేషన్‌తో 100 మంది ఉగ్రవాదులు మరణించినట్లు వార్తలు వచ్చాయి.

ఆపరేషన్ సిందూర్ ప్రతీకారంగా పాకిస్థాన్ మిసైల్ దాడులకు పాల్పడగా భారత బలగాలు తిప్పికొట్టాయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్ వారంపాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. దాంతో మే 25న ముగియాల్సిన ఐపీఎల్ 2025 సీజన్ జూన్ 3 వరకు జరుగుతుంది. అహ్మదాబాద్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# దంచికొట్టిన జితేష్ శర్మ

## లక్నోపై ఆర్సీబీ 6 వికెట్లతో విజయం - పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో మంగళవారం ఉత్కంఠగా సాగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. పరుగుల వరద పారిన ఈ హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో జితేష్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆర్సీబీ విజయాన్నందుకుంది. దాంతో రిషభ్ పంత్ శతకం వృథా అయ్యింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 227 పరుగుల భారీ స్కోర్ చేసింది. రిషభ్ పంత్(61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లతో 118 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగగా.. మిచెల్ మార్ష్(37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 155 పరుగులు జోడించారు. ఆర్సీబీ బౌలర్లలో నువాన్ తుషార, భువనేశ్వర్ కుమార్, రొమారియో షెపర్డ్ చెరో వికెట్ తీసారు.

అనంతరం ఆర్సీబీ 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 230 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లీ(30 బంతుల్లో 10 ఫోర్లతో 54), జితేశ్ శర్మ(33 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 85 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించగా.. ఫిల్ సాల్ట్(19 బంతుల్లో 6 ఫోర్లతో 30), మయాంక్ అగర్వాల్(23 బంతుల్లో 5 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. లక్నో బౌలర్లలో విల్ ఓరూర్కీ రెండు వికెట్లు తీయగా.. ఆకాశ్ సింగ్, ఆవేశ్ ఖాన్ చెరో వికెట్ తీసారు. ఐపీఎల్ చరిత్రలోనే ఆర్సీబీకి ఇది అతిపెద్ద ఛేజింగ్.

**అదిరిపోయే ఆరంభం..**

228 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఆర్సీబీకి అదిరిపోయే ఆరంభం దక్కింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ దూకుడుగా ఆడారు. తొలి ఓవర్ నుంచే బౌండరీల మోత మోగించారు. దాంతో ఆర్సీబీ 4 ఓవర్లలోనే 50 పరుగులు చేసింది. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ఆకాశ్ సింగ్ విడదీసాడు. ఫిల్‌సాల్ట్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన రజత్ పటీదార్ ఓ భారీ సిక్సర్‌తో పాటు బౌండరీ బాది దూకుడు కనబర్చాడు. కానీ విలియమ్ ఓ రూర్కీ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ మరుసటి బంతికే లియామ్ లివింగ్ స్టోన్ ఎల్బీగా గోల్డెన్ డకౌటవ్వడంతో ఆర్సీబీపై ఒత్తిడి పెరిగింది.

**విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ..**

క్రీజులోకి వచ్చిన మయాంక్ అగర్వాల్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. మయాంక్ అగర్వాల్ వరుస బౌండరీలు బాదడంతో ఆర్సీబీ స్కోర్ బోర్డు పరుగెత్తింది. 9.1 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసుకుంది. 27 బంతుల్లో కోహ్లీ హాఫ్ సెంచరీ కూడా పూర్తయింది. నిలకడగా ఆడుతున్న ఈ జోడీని ఆవేశ్ ఖాన్ విడదీసాడు. సెట్ అయిన కోహ్లీని క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

**జితేష్, మయాంక్ మెరుపులు..**

క్రీజులోకి వచ్చిన జితేష్ శర్మ తొలి బంతికే బౌండరీకి తరలించి తన ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఓరూర్కీ బౌలింగ్‌లో సిక్స్ బాదిన జితేష్.. షెహబాజ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, సిక్స్ సాయంతో 21 పరుగులు పిండుకున్నాడు. అనంతరం మరింత దూకుడుగా ఆడిన జితేష్ శర్మ.. దిగ్వేష్ రతి వేసిన 17వ ఓవర్‌లో రెండు సార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అతను వేసిన తొలి బంతికి క్యాచ్ ఔటవ్వగా.. అది నోబాల్ అయ్యింది. ఆఖరి బంతి వేసే ముందు జితేష్ క్రీజు దాటడంతో వినూ మన్కడ్ తరహాలో జితేష్ రనౌట్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ బౌలింగ్ యాక్షన్ పూర్తవ్వలేదని థర్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చాడు.

ఈ అవకాశాలతో చెలరేగిన జితేశ్ శర్మ.. విలియమ్ ఓ రూర్కీ వేసిన 18వ ఓవర్‌లో రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లు బాది 21 పరుగులు పిండుకున్నాడు. ఆయుష్ బదోని బౌలింగ్‌లో జితేష్ సిక్సర్ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.





# టీమిండియా కెప్టెన్‌గా అయ్యరే సరైనోడు!



శ్రేయస్ అయ్యర్.. గత 6 ఐపీఎల్ సీజన్లలో నాలుగు సార్లు కెప్టెన్సీ చేస్తే అందులో మూడు సార్లు మూడు వేర్వేరు జట్లను టాప్-2లో నిలబెట్టాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన టీమ్ మ్యాచ్ గెలవాలనే కోరిక కన్నా చరిత్ర సృష్టించాలనే బాధ్యత తీసుకున్నాడు. 11 ఏళ్లుగా ప్లే ఆఫ్స్ అంటే తెలియని పంజాబ్ కింగ్స్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాడు.

ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్).. ఇండియన్ ప్లేయర్లు ఫైన్ అయితేనే లీగ్‌లో అసలైన విజయం దక్కుతుందని అనుకున్నాడు. ప్రతీ జట్టులో ఒకరో ఇద్దరో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు ఉంటారు. కానీ పంజాబ్ కింగ్స్.. ఆరుగురు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లతో ఆడుతూ టాప్ పొజిషన్‌కు వచ్చింది. ఇంతమంది యంగ్‌స్టార్స్‌ను స్టార్స్‌గా మార్చిన శ్రేయస్ అయ్యర్, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు హ్యాట్సాఫ్.

దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో నిలకడగా పరుగులు చేస్తున్నా.. సూపర్ ఫామ్‌లో ఉన్నా.. శ్రేయస్ అయ్యర్‌కు భారత జట్టులో చోటు ఉండు. ఎన్ని మ్యాచ్‌లు గెలిచినా.. ఎంత కెప్టెన్సీ చేసినా.. భారత జట్టుకు సారథ్యం వహించే అన్నీ అర్హతలు ఉన్నా.. కెప్టెన్సీ కోసం కనీసం అతని పేరును కూడా సెలెక్టర్లు పరిశీలించరు. అతని ఆటకు ఎలివేషన్స్ ఇస్తూ డబ్బా కొట్టే పీఆర్‌లు లేకపోవచ్చు.. తన గురించి ఎవరూ పెద్దగా మాట్లాడకపోవచ్చు. కానీ అతను టీమ్‌ను నడిపించే విధానం.. సాధించిన విజయాలే గట్టిగా మాట్లాడుతాయి. మాట్లాడుతున్నాయి కూడా..!

ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 14 మ్యాచ్‌ల్లో 51.40 సగటుతో 514 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండగా.. స్ట్రైకరేట్ 171.91 కావడం విశేషం. కెప్టెన్‌గా 14 మ్యాచ్‌ల్లో 9 విజయాలు అందించిన అయ్యర్.. ఓ మ్యాచ్ రద్దుతో 19 పాయింట్స్‌తో పంజాబ్‌ను టేబుల్ టాపర్‌గా నిలబెట్టాడు. ఈ క్రమంలోనే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీని నెటిజన్లు కొనియాడుతున్నారు.

గతంలో రోహిత్ శర్మ ఐపీఎల్ సక్సెస్‌ను పరిగణలోకి తీసుకున్న బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందని ప్రశ్నిస్తున్నారు. కెప్టెన్సీ దేవుడెరుగు.. సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు భారత టెస్ట్ జట్టులో చోటు లేకపోవడం ఏంటో? తమకు అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ కంటే మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరని ప్రశ్నిస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ గనుక పంజాబ్ కింగ్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందిస్తే.. అతన్ని టీమిండియా తదుపరి కెప్టెన్ చేయాలనే డిమాండ్ మరింత గట్టిగా వినిపించనుంది.

## పుష్ప.. అలా మిస్సయ్యాను

తెలుగు సినిమాకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చిన చిత్రాల్లో 'పుష్ప' ఒకటి. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సినిమాలో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర కోసం మొదట నారా రోహిత్‌ను సంప్రదించారట. ఆ పాత్రలో తన లుక్‌ను కూడా సిద్ధం చేశారని ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. మరి ఆ అవకాశం ఎలా మిస్ అయిందంటే.. 'పుష్ప' సినిమాను పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రలో మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ తన నటనతో ఆకట్టుకున్నారు.

కొన్ని సన్నివేశాల్లో హీరోకు దీటుగా నటించి మెప్పించారు. అయితే ఈ పాత్ర కోసం మొదట చిత్రబృందం నారా రోహిత్‌ను సంప్రదించిందట. ఈ విషయం గురించి ఆయన మాట్లాడుతూ.. "కొవిడ్ సమయంలో మీసాలతో ఒక ఫొటోను సిద్ధం చేసి నాకు పంపారు. నిర్మాత ఆ పాత్ర గురించి మాట్లాడారు. ఆ తర్వాత సుకుమార్ కూడా దీనిపై నాతో చర్చించారు.

అయితే, ఇది పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలి కాబట్టి.. అన్ని భాషల్లో నటులుండాలని ఆ పాత్రలో ఫహాద్ ఫాజిల్‌ను తీసుకున్నారు" అని తెలిపారు. దీంతో మంచి పాత్ర మిస్ అయిందని అభిమానులు పేర్కొంటున్నారు.



## బ్లో అప్





## సూర్య.. డ్యూయల్ రోల్

తమిళ హీరో సూర్య నటిస్తున్న చిత్రాలు వరసగా బాక్స్ ఆఫీస్ దగ్గర ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఎలాగైనా సూర్య ఒక్క హిట్ కోసం తీవ్రంగా కష్ట పడుతున్నాడు. ఈ క్రమంలోనే తన తదుపరి మూవీలో సూర్య డబుల్ బ్లాస్ట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడట. తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య ఇటీవల తన కొత్త చిత్రాన్ని ప్రారంభించాడు. ఈ సినిమాలో సూర్య రెండు వైవిధ్యమైన పాత్రల్లో కనిపిస్తాడట. ఇందులో ఒకటి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర అని తెలుస్తోంది. గతంలో '24' మూవీలో ఆత్రేయ పాత్రలో సూర్య మెప్పించాడు. ఇప్పుడు కూడా అలాంటి తరహా పాత్రలో ఆయన కనిపిస్తాడనే టాక్ వినిపిస్తోంది. మరి నిజంగానే సూర్య చేయబోయే డబుల్ రోల్స్ ఈ సినిమాని హిట్ చేస్తాయా? అనేది చూడాలి. ఇక ఈ సినిమాలో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది.



## భావోద్వేగాలే ముఖ్యం

కళకంటే భావోద్వేగాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ అన్నారు. 'థగ్ లైఫ్' ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. పహల్గాం ఘటన చాలా బాధాకరమన్నారు. "అలాంటి బాధాకర పరిస్థితుల్లో మేం సినిమా ప్రచారాలను, సెలబ్రేషన్స్‌ను కూడా వాయిదా వేసుకున్నాం. ఇప్పటి వరకూ థగ్ లైఫ్‌కు సంబంధించి అనుకున్న స్థాయిలో భారీ ఈవెంట్‌ను నిర్వహించలేదు. ఆపరేషన్ సిందూర్ పూర్తి అయింది అని ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. అందుకే మేం ఇప్పటికీ ఆ ఈవెంట్‌ను నిర్వహించలేదు. ఒకవైపు అలాంటి బాధాకర పరిస్థితులు ఉంటే వేడుకలు చేసుకోలేం కదా. కళ కంటే భావోద్వేగాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. కశ్మీర్ టూరిజాన్ని పెంచడానికి.. పహల్గాం ఘటన తర్వాత పర్యాటకుల్లో భయాన్ని పోగొట్టడానికి కచ్చితంగా నేను అక్కడికి వెళ్తాను. ఎందుకంటే అది కూడా నా ప్రదేశమే. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ నాకు హోమ్ టౌన్తో సమానం" అని చెప్పారు.

'థగ్ లైఫ్' రిలీజ్ నేపథ్యంలో ప్రచారాల్లో భాగంగా ఆడియో విడుదల కార్యక్రమాన్ని మే 16న భారీస్థాయిలో నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, ఆ సమయంలో దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల కారణంగా దాన్ని వాయిదా వేసిన విషయం తెలిసిందే. 'నాయకన్' (1987) వంటి హిట్ తర్వాత కమల్ –మణిరత్నం కాంబినేషన్లో నిర్మించిన చిత్రం కావడంతో 'థగ్ లైఫ్'పై అందరిలో ఆసక్తి నెలకొంది. గ్యాంగర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది రానుంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# థియేటర్లను దారిలో పెడదాం

### - ధరల నియంత్రణకు చర్యలు - బంద్ వెనుక శక్తులెవరో విచారించాలి - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్‌లో సినిమాహాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ స్పష్టం చేశారు. తాజాగా సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.. సినిమాలు హాళ్ల బంద్ ప్రకటన, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.

#### 'హరిహర వీరమల్లు'కు అలాగే చేయండి

కొత్త చిత్రాల విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు, వారికి సంబంధించిన వారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. టికెట్ ధరల పెంపు, సినిమా హాళ్ల నిర్వహణ సహా ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే 'హరిహర వీరమల్లు' సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని ఇందులో ఎలాంటి బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు.

#### తినుబండారాల ధరలపై విచారణ చేపట్టండి

టికెట్ ధరకంటే సినిమా హాల్లో పాప్ కార్న్ సహా ఇతర తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాటి వాస్తవ ధరలు.. ప్రస్తుతం ఎంతకు విక్రయిస్తున్నారు.. అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోనూ గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ మంత్రికి సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరిగి, పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం మెరుగవుతుందన్నారు. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు.

#### జనసేన వాళ్లు ఉన్నా వదలొద్దు

తెలుగు చిత్రరంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటన వెలువడటానికి నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం.. తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని, ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని, సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలోనూ విచారణ చేయించాలని మంత్రి దుర్గేష్‌కు పవన్ కల్యాణ్ సూచించారు.

#### బెదిరింపు ధోరణి పనికిరాదు

సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు.

ఇందుకు కారకుల్లో జనసేన వాళ్లు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలు, నటులు, దర్శకులు బెదిరింపుల ద్వారా వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వొద్దన్నారు.

సినిమా వ్యాపారం సజావుగా సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకు వస్తుందన్న విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియజేయాలన్నారు. అలాగే ప్రభుత్వం తీసుకురానున్న సినీ పరిశ్రమ సమగ్రాభివృద్ధి పాలసీ కోసం తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.